Standard - 9 పాఠము - 1

## ఇశ్రాయేలీయుల ప్రయాణము [భాగము I]

I. **కంఠత వాక్యము**:

1. **మత్తయి 11:28**:- ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నే ను మీకు విశ్రాంతి కలుగజేతును.
2. **I యోహాను 1:9**:- మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులునుగా చేయును.

II. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. ఇశ్రాయేలీయుల ప్రయాణము దేనికి మాదిరిగా యున్నది?

   మన ఆత్మీయ జీవితమునకు మాదిరిగా యున్నది. [సిలబస్]
2. ఐగుప్తు దేనికి సాదృశ్యముగా యున్నది?

   లోకమునకు సాదృశ్యముగా యున్నది. [సిలబస్]
3. ఈ లోకాధికారి ఎవరు?

   సాతాను [యోహాను 14:30]
4. ఫరో ఎవరికి సాదృశ్యముగా యున్నాడు?

   ఈ లోకాధికారియైన సాతానుకు సాదృశ్యముగా యున్నాడు. [సిలబస్]
5. పాపము వలన వచ్చు జీతము ఏమి?

   మరణము [రోమా 6:23]
6. మరణము యొక్క బలము ఎవరు?

   సాతాను [హెబ్రీ 2:14]
7. నానా భాదలతో మనలను పొడుచున్నది ఏది?

   ధనాపేక్ష. [ I తిమోతి 6:10]
8. సమస్త కీడులకు మూలముగా యుండునది ఏది?

ధనాపేక్ష. [I తిమోతి 6:10]

9. మన శరీరములను సజీవయాగముగా ఎందుకు సమర్పించుకొనవలెను?

దేవుని చిత్తము చేయుటకు మన శరీరములను సజీవయాగముగా సమర్పించుకొనవలెను. [రోమా 12:1]

10. మన పస్కా ఎవరు?

ప్రభువైన యేసుక్రీస్తు. [I కొరింధీ 5:7]

11. మనము దేనివలన పాపక్షమాపనయైన విమోచనను పొందుచున్నాము?

యేసుక్రీస్తు రక్తమువలన పాపక్షమానయైన విమోచనమును పొందుచున్నాము.

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. ఇశ్రాయేలీయుల ప్రయాణములో వారికి సంభవించినవన్నియు లేఖనములో వ్రాయబడుటకు గల కారణమేమి?

ఇశ్రాయేలీయుల ప్రయాణము మన ఆత్మీయ జీవితమునకు ఒక మాదిరిగా యున్నది. వారి ప్రయాణములో వారికి సంభవించినవన్నియు దృష్టాంతరములుగా యున్నవి. అవి మనకు హెచ్చరికగా లేక బుద్ధికలుగుటకై వ్రాయబడెను. [I కొరింధీ 10:1,11]

2. సాతాను మన ప్రాణములను విసికించుటకు మనపై నియమించిన కార్యనియామకులు లేక అధికారులు ఎవరు?

సాతాను మన ప్రాణములను విసికించుటకు రోగములు, కష్టనష్టములు, శాపములవంటి కార్యనియామకులను లేక అధికారులను నియమించెను. [సిలబస్]

3. మన జీవితములో మనము వేటికి దాసులుగా యుంటిమి?

మన జీవితములో మనము పాపమునకును [యోహాను 8:34], అపవాధికిని [హెబ్రీ 2:14,15], లోకమునకును [గలతీ 1:4] దాసులుగా యుంటిమి.

4. దేవుడు ఎప్పుడెప్పుడు ఫరోను ఐగుప్తును బాధించెను?

ఫరో తన హృదయముణు కఠినపరచుకొని జనులను పోనివ్వకున్న ఒక్కొక్క పర్యాయమును దేవుడు ఫరోను ఐగుప్తు దేశమును బాధించెను. [నిర్గ 6:1]

5. క్రీస్తు మనకొరకు పస్కాగొర్రెపిల్లగా ఎందుకు వధించబడెను?

మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను. మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాదానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థతకలుగుచున్నది. [యెషయా 53:5]

6. దేవుడు ఎందుకు మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్ధానములను అనుగ్రహించియున్నాడు?

మనము దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును మనము తప్పించుకొని, దేవునిస్వభావమునందు పాలివారమగునట్లు ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్ధానములను అనుగ్రహించి యున్నాడు.[ II పేతురు 1:4]

7. దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి తన బలమైన హస్తముచేతను, చాపిన బాహువుచేతను విడిపించినది దేనిని బయలుపరచుచున్నది?

దేవుడు ఐగుప్తులో చేసిన చూచకక్రియలను మహత్కార్యములను బయలుపరచుచున్నది. ఇది క్రొత్తనిబంధన కాలములో అన్యజనులు దేవిని వాక్యమునకు [సువార్తకు] విధేయులగునట్లు దేవుడు జరిగించు సూచకక్రియ లకును, మహత్కార్యములకును చాయగాయున్నది. [హెబ్రీ 2:4]

IV. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దాసత్వము వలన బాధపడి మొర్రపెట్టుచున్నప్పుడు, దేవుడు మోషే ద్వారా వారికిచ్చిన వాగ్దానమేమి?

ఇశ్రాయేలీయులు ఐగుప్తు దాసత్వమువలన బాధపడి మొర్రపెట్టుచుండిరి. అప్పుడుయెహోవా, ఐగుప్తులోనున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని.

పనులలో తమ్ముఁను కష్టపెట్టువారినిబట్టి వారు పెట్టిన మొరను వింటిని. వారి దు:ఖములు నాకు తెలిసే యున్నవి. కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకును, ఆ దేశములోనుండి విశాలమైన మంచిదేశమునకు, అనగా కనానీయులకు, హిత్తీయులకు, అమోరీయులకు, పెరిజ్జీయులకు, హివ్వీయులకు, యెబూసీయులకు నివాసస్థానమైన, పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించుదును అని వాగ్ధానమిచ్చెను. [నిర్గ 3:8]

2. దేవుని పిల్లలు ధనాపేక్షను విసర్జించి ఎందుకు పారిపోవలెను? వేటిని పొందుటకు ప్రయాసపడవలెను?

దేవుని పిల్లలు దనాపేక్షను విడిచి పారిపోవలెననుటకు కారణములు:-

i. దనాపేక్ష సమస్త కీడులకు మూలముగాయున్నది.

ii. అది విశ్వాసమునుండి మనలను తొలగిపోజేయును.

iii. నానా బాధలలో మనలను పొడుచుచున్నది.

మనము పొందునట్లు ప్రయాసపడవలసినవి:- మనము నీతిని, భక్తిని, విశ్వాసమును, ప్రేమను, ఓర్పును, సాత్వీకమును పొందుటకు ప్రయాసపడవలెను. [ I తిమో6:10,11]

3. దేవుడు ఫరోను, ఐగుప్తు దేశమును ఎందుకు బాధించెను?

i. దేవుడైన యెహోవా తప్ప వేరే దేవుళ్లులేరని ఐగుప్తీయులు తెలుసుకొను నట్లుగా. [నిర్గ 7:5]

ii. దేవుడైన యెహోవావంటి వేరొక దేవుడు లేడని ఫరో తెలుసుకొనునట్లుగా, [నిర్గ8:10]

iii. ఇశ్రాయేలీయులకును ఐగుప్తీయులకును మధ్య ఒక తేడాను కలుగజేయు నట్లుగా. [నిర్గ 8:22,23]

iV. 'యెహోవా' అయిన తమ దేవుడైన ప్రభువు ఒక్కరే తమ్ముఁను విడుదల చేయు దేవుడని ఇశ్రాయేలీయులు తెలుసుకొనునట్లుగా.

v. దేవునికి మహిమ కలుగునట్లు, తమయొక్క విమోచన క్రియను బయలుపరచి చూపించిటకు దేవుడు ఫరోను ఐగుప్తును బాధించెను.

4. 'పస్కాను' వివరించుము.

దాసత్వములోయున్న ఇశ్రాయేలీయులు, ఐగుప్తునుండి విడుదల పొందుటకు ఒక్కొక్క కుటుంబమును ఒక గొర్రెపిల్లను వధించుటద్వారా పస్కాను ఆచ రించిరి. అదేవిధముగా క్రొత్తనిబంధన కాలములో పాపముయొక్క దాస త్వములో జీవించుచున్నవారు విడుదల పొందుటకై క్రీస్తు అను పస్కాపశువు బలిగా వధింపబడెను [I కొరింధీ 5:7],[హెబ్రీ 2:9]. దీనిసే యెషయా ప్రవక్తకూడా 'మన యతిక్రమములనుబట్టి ఆయన గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్ధమైన శిక్ష ఆయనమీద పడెను.

అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థతకలుగుచున్నది. ' అని చెప్పు చున్నాడు [యెషయా 53:5]. కాబట్టి మనము మన పాపముల కొరకు నిజముగా పశ్చాత్తాపపడి, వాటిని ఒప్పుకొని విడిచిపెట్టి, యేసుని మన సొంత రక్షకునిగా అంగీకరించునప్పుడు, ఆయన రక్తము మనలను పవిత్రులునిగా చేయుచున్నద [I యోహాను 1:7,9]. మనము ఆయన రక్తమువలన విమో చనము అనగా మన అపరాధములకు క్షమాపణను పొందుచున్నాము [ఎఫేసీ 1:7]

V. **వివరించి వ్రాయుము**:

1. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిపెట్టుటకు గల కారణములను వివరించుచు, దాని ఆత్మీయ అర్ధములను వ్రాయుము.

**ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిపెట్టుటకు కారణములు**:-

i. కఠినమైన పనులవలన వారి ప్రాణములు విసికింపబడెను. [నిర్గ 1:14]

మనము రక్షింపబడుటకు ముందు, పాపమునకు దాసులుగా యుంటిమి. పాపము  వలన వచ్చు జీతము మరణము అని చెప్పబడియున్నది [రోమా 6:23]. అప్పుడు మరణము యొక్క బలముగలవాడు అనగా సాతాను మన ప్రాణములను విసికించుటకు, రోగములు, కష్టనష్టములు మరియు శాపమువంటి కార్యనియామకులను లేక అధికారులను మనపై నియమించెను. నానా బాధలతో మనలను పొడిచిన ధనాపేక్ష నిమిత్తముగా మనము లోకమునుకూడ సేవించుచుంటిమి. మనము ధనాపేక్షను విసర్జించి పారిపోవ లెనని చెప్పబడీయున్నది.[I తిమోతి 6:11]. యేసు, 'ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును' అని చెప్పెను. [మత్తయి 11:28]

ii. ఇశ్రాయేలీయులు తమ దాసత్వములోనుండి విడుదల పొందుటకు:- [నిర్గ 2:23;3:8]  మన జీవితములో మనము పాపమునకును [యోహాను 8:34] అపవాదికిని [హెబ్రీ 2:14,15] లోకమునకును [గలతీ 1:4] దాసుల ముగా యుంటిమి.

iii. అరణ్యములో యెహోవాకు బలిని అర్పించుటకు:- [నిర్గ 3:18] మన ఆత్మీయ జీవితములో దేవుని చిత్తము చేయుటకు మన శరీరములను సజీవయాగముగా దేవునికి సమర్పించుకొనవలెనని చెప్పబడియున్నది. ఇందుకొరకు, మనము ఈ లోక మర్యాదన అనుసరింపకయుండవలెను. [రోమా12:1,2;హెబ్రీ10:5-7]

iv. పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని విడిపించెదనని దేవుడు ఇచ్చిన వాగ్ధానము మూలముగా [నిర్గ 3:8]:-

మన ఆత్మీయ జీవితములో, దిరాశను అనుసరించుటవల లోకమందున్న భ్రష్టత్వమును మనము తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారమగు

నట్లు ఆయన మనకు అమూల్యములును అత్యధికములైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు [II పేతురు 1:4].

2. ఐగుప్తులోనుండి ఇశ్రాయేలీయులు విడుదల చేయబడిన విధమును ఆత్మీయ అనుభవములతో వివరించుము.

i. యెహోవాయొక్క బలమైన హస్తముచేతను, చాపిన బాహువుచేతను గొప్ప తీర్పుల చేతను [నిర్గ 6:1,6]:-

ఫరో తన హృదయమును కఠినపరచుకొని, జనులను పోనివ్వకున్న ఒక్కొక్క పర్యాయమును దేవుడు ఫరోను మరియు ఐగుప్తు దేశమును బాధించి ఇశ్రాయేలీయులను విడుదల చేసెను. ఇది రోమా 15:18,1 లో వివరించబడిన  వాటికి ఛాయగా కనబడుచున్నది. అన్యజనులను దేవుని వాక్యముచేతను క్రియచేతను మహత్కార్యములచేతను మనము ప్రసంగించు సువార్తకు సాక్షమిచ్చుచున్నాడు [హెబ్రీ 2:3,4]

ii. పస్కాను ఆచరించుట ద్వారా విడిదలచేసెను [హెబ్రీ 11:28].

ఒక్కొక్క కుటుంబమును ఒక గొర్రె పిల్లను వధించుటద్వారా పస్కాను ఆచరించిరి. క్రొత్తనిబంధనలో మనకొరకు క్రీస్తుఅను పశువు బలిగా వధించబడెను [I కొరింధీ 5:7, హెబ్రీ 2:9]. మన యతిక్రమములనుబట్టి అతడు గాయపరచబడెను. మన దోషము లనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్తతకలుగుచున్నది [యెషయా 53:5]. కాబట్టి, మనము మన పాపములకొరకు నిజముగా పశ్చాత్తాపపడి, వాటిని ఒప్పుకొని విడిచిపెట్టి, యేసుని మన స్వంత రక్షకునిగా అంగీకరించునప్పుడు, ఆయన రక్తము మనలను పవిత్రులునుగా చేయుచున్నది[I యోహాను 1:7,9]. మనము ఆయన రక్తమువలన విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణను పొందుచున్నాము [ఎఫెసీ 1:7].

VI. **నీతిబోధ**:- ఇశ్రాయేలీయుల మొరనాలకించి, వారి శ్రమలలోనుండియు, దాసత్వములో నుండియు, వారు పస్కాను ఆచరించుటద్వారా దేవుడు వారిని విడుదల చేసిరి. అదేవిధముగా, మనము మన పాపములకొరకు పశ్చాత్తాపపడి క్రీస్తును మన
స్వంత రక్షకునిగా అంగీకరించి, దేవునికి మొరపెట్టినప్పుడు, మనలను సమస్తమైన దాసత్వములోనుండియు విడుదలచేయుటకు శక్తిమంతుడైయున్నాడు.

- - - - --

Standard - 9 పాఠము - 2

## ఇశ్రాయేలీయుల ప్రయాణము [భాగము - II]

[అరణ్యములోనికి తప్పించుకొనుటయు ఎర్ర సముద్రము దాటుటయు]

I. **కంఠత వాక్యము**:

1. **రోమా 6:11-13**:- అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్మును మీరే ఎంచుకొనుడి.

కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనీయకుడి.

మరియు మీ అవయములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి. మీ అవయములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుకొనుడి.

2. **గలతీయులకు** 2:20:- నేను క్రీస్తుతోకూడ సిలువవేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేనుకాను, క్రీస్తేనాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నాకొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఏ స్థలమునుండి కాలినడకన తమ ప్రయాణ మును ప్రారంభించిరి ?

   రామసేసు [నిర్గ 12:37]

2. ఇశ్రాయేలీయుల ప్రయాణమందు, ఐగుప్తునుండి బయలుదేరినవారు ఎంతమంది?

   పిల్లలుకాక ఆరు లక్షల వీరులు ఐగుప్తునుండి బయలుదేరిరి. [నిర్గ 12:37]

3. ఇశ్రాయేలీయులు రామసేసు విడచి కానాను చేరువరకు కాల్బలముతో తమ ప్రయాణమును ప్రారంభించిరి. ఇది మన ఆత్మీయ జీవితములో దేనిని చూపించుచున్నది?

   ఇది మన ఆత్మీయ జీవితారంభములోనుండి అంతమువరకు మనలో కనబడవలసిన వినయమును చూపించుచున్నది. [సిలబస్]

4. ఏతాము అనగా ఏమి?

   కోట [కీర్తనలు 18:1,2].

5. సుక్కోతులో ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన ఆజ్ఞఏమి?

   ఇచ్చట ప్రతి తొలిచూలు పిల్లలను యెహోవాకు ప్రతిష్టించవలెనను ఆజ్ఞ ఇవ్వబడెను. [నిర్గ 13:2]

6. ఇశ్రాయేలీయుల ప్రయాణములో విస్తారమైన రెల్లులుగల లోయఏది?

   పీహహీరోతు [నిర్గ 14:2; సంఖ్యా 33:7,8].

7. 'ఎర్ర సముద్రమును దాటుట' - దేనికి సాదృశ్యముగాయున్నది?

   నీటి బాప్తీస్మము పొందుటకు సాదృశ్యముగాయున్నది. [సిలబస్]

8. దేవుడు మనలను దేనికొరకు సత్యవాక్యమువలన కనెను?

   దేవుడు తాను సృష్టించినవాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్పప్రకారము కనెను. [యాకోబు 1:18]

III. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:</u>**

1. ‘ఇశ్రాయేలీయులు వివిద స్థలములలో దిగిరి’ ఇది మన ఆత్మీయజీవితములో దేనిని చూపుచున్నది?

ఇది మనలను లోతైన పరిశుద్ధపరచబడు జీవితమునకు నడిపించు పలు విధములైన ఆత్మీయ అనుభవములను పరీక్షలను శోధనలను చూపుచున్నది. [సిలబస్]

2. ఇశ్రాయేలీయులు ఐగుప్తులోని రామసేసునుండి ఎర్ర సముద్రమునకు వచ్చునంతవరకు వారు పాలెము దిగిన స్థలములను వరుసగా వ్రాయుము?

i. సుక్కోతు [నిర్గ 12:37] ii. ఏతాము [నిర్గ 13:20] iii. పీహహీరోతు [నిర్గ14:2]

3. దేవుడు ఇశ్రాయేలీయుల ప్రయాణమునకు అరణ్యమార్గమును ఎందుకు ఏర్పరచెను?

ప్రజలు యుద్ధము చూచునప్పుడు వారు పశ్చాత్తాపపడి ఐగుప్తుకు తిరుగుదురేమో అనుకొని, ఫిలిష్తీయుల దేశము సమీపమైనను ఆ మార్గమున వారిని నడిపింపలేదు. అయితే దేవుడు ప్రజలను చుట్టుదారియగు ఎర్ర సముద్రపు అరణ్యమార్గమున నడిపించెను [నిర్గమ 13:17,18]

4. ఇశ్రాయేలీయుల ప్రయాణమందు సుక్కోతులో జరిగినదేమి? దాని ఆత్మీయ అర్థమును వ్రాయుము?

సుక్కోతు అను స్థలములో ప్రతి తొలుచూలు పిల్లను యెహోవాకు ప్రతిష్టించవలెనను ఆజ్ఞ వారికియ్యబడెను [నిర్గమ13:2] ఇందుకు కారణము పస్కాను ఆచరించుట ద్వారా కాపాడబడినవారు ప్రధమ సంతానమే. అదే విధముగా దేవుడు తాను సృష్టించినవాటిలో మనము ప్రధమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్పప్రకారము కనెను. [యాకోబు 1:18]

5. ఏతాము అనగా అర్థమేమి? అది మన ఆత్మీయ జీవితములో ఎటువంటి అనుభవమును చూపుచున్నది?

ఏతాము అనగా 'కోట' అని అర్థము. ఇది మన ఆత్మీయ జీవితములో ప్రారంభములో దొరకు రక్షణయుక్క సంతోషకరమైన అనుభవమునకు తరువాత మనము మన దేవునియందుంచు విశ్వాసమును చూపించు చున్నది. అప్పుడు దేవుడు మనకు బలము, శైలము, కోట మొదలైనవియగు చున్నాడు. [కీర్తన 18:1,2,]

6. ఇశ్రాయేలీయుల ప్రయాణమందు దేవుడు పగటివేళ మేఘస్తంభములోను, రాత్రివేళ అగ్నిస్తంభములోను ఉండి వారికి ముందుగా వెళ్లెననునది దేనిని చూపుచున్నది?

దేవుడు పగటివేళ మేఘస్తంభములోను, రాత్రివేళ అగ్నిస్తంభములోను ఇశ్రాయేలీయులకు ముందుగా నడచెను అనునది, మనము దేవునియందు మన నమ్మకమును యుంచునప్పుడు పగలైనను రాత్రియైనను దేవుడు మనలను ఏవిధముగా నడిపించుచున్నాడనుటను ఇది చూపుచున్నది.

7. పీహహీరోతు అను స్థలమునందు ఏమి సంభవించెను? దీని ఆత్మీయ అర్థమును వివరించుము?

పీహహీరోతు  విస్తారమైన రెల్లుగల ఒక లోయ. ఈ స్థలములో, తమకు ముందుగా ఎర్ర సముద్రమును, వెనుకగా తమ్మును తరుముచున్న ఐగుప్తు సైన్యమును ఇశ్రాయేలీయులు చూచిరి. వారు దీనిని ఒక రోధనగా గ్రహించి, రెల్లులవలె కదలుచు ఐగుప్తును విడిచిపెట్టినందులకు విచారించుటకు ప్రారంభించిరి. [నిర్గమ 14:12,13]

దీనిని ఆత్మీయ అర్థముతో చూచినప్పుడు, ఒకడు రక్షించబడిన తరువాతకూడ తన అవయములలో పోరాడుచున్న పాప స్వభావములవలన స్థిరములేనివాడై కదలింపబడి లోకమునకు తొరిగి వెళ్లుటకు హేతువున్నది. [రోమా 7:18-23]

8. మనము ఎప్పుడు స్థిరములేనివారుగా కదిలింపబడి లోకమునకు తిరిగి వెళ్లుటకు హేతువుగాయున్నది?

ఒకడు రక్షింపబడిన తరువాత కూడ, తన అవయవములలో పోరాడు చున్న నియమమైన తనయందు నివసించుచున్న పాపస్వభావమువలన స్థిరములేనివాడై కదిలింపబడి, లోకమునకు తిరిగి వెళ్లుటకు హేతువున్నది. [రోమా 7:18-23]

9. ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రమునొద్ద దిగినప్పుడు, దేవుడు వారికిచ్చిన రెండు ఆజ్ఞలు ఏవి?

i. యెహోవా మీకు నేడు కలుగజేయు రక్షణను మీరు ఊరక నిలుచుండి చూడుడి. మీరు నేడు చూచిన ఐగుప్తీయులను ఇక మీదట మరి ఎన్నడును చూడరు' [నిర్గమ 14:13].

ii. 'సాగిపోవుడి' [నిర్గమ 14:15]. అను ఈ రెండు ఆజ్ఞలను ఇచ్చెను.

10. మనము ఎప్పుడు జయజీవితము చేయుటకు ప్రారంభించుచున్నాము?

నీటి బాప్తీస్మములో ప్రాచీన పురుషుడు తన పాప శరీరముతో క్రీస్తు మరణములోనికి పాతిపెట్టబడుచున్నాడు. మనము జయజీవితమును చేయుటకు ప్రారంభించుచున్నాము [రోమా 6:4-9].

IV. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u>:

1. పీహహీరోతు అను స్థలమునందు ఇశ్రాయేలీయులకు ఒక గొప్ప శోధన సంభవించినప్పుడు, యెహోవా తమ్మును విడిపించునట్లుగా వారు చేసినదేమి? దానిని క్రొత్త నిబంధన అనుభవములతో పోల్చుము ?

i. యెహోవాకు మొర్రపెట్టిరి. [నిర్గమ 14:10]:- ఇశ్రాయేలీయులు యెహోవాకు మొర్రపెట్టిరి, అదేవిధముగా, మన పాపస్వభావములవలన మనము విసిగుచెంది - అయ్యో నేనెంత ధౌర్భాగ్యుడను, ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును ? అని మొర్రపెట్టు స్థలమునకు వచ్చుచున్నాము [రోమా 7:2].

ii. యెహోవామీద విశ్వాసముంచిరి:- ఇశ్రాయేలీయులు తమ విశ్వాసమును ప్రభువునందుంచి, మోషేకు ఇవ్వబడిన దేవుని ఆలోచనకు విధేయత చూపవలసివచ్చెను [నిర్గ14:30,31]. అదేవిధముగా, ప్రభుయందు నమ్మికయుంచి, అపోస్తలులకియ్యబడిన దేవుని సంకల్పమైన నీటి బాప్తీస్మమునకు మనము విధేయులమగుటకు సిద్ధముగా యుండవలెను.

## V. <u>వివరించి వ్రాయుము</u> :

1. 'ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రమును దాటుట' దీని ఆత్మీయ అర్థమును వాక్యాధారముతో వ్రాయుము.

i. ఎర్రసముద్రమును దాటుట నీటి బాప్తీస్మము పొందుటకు సాదృశ్యముగా యున్నది. నీటి బాప్తీస్మములో మనము పాపస్వభావమునకు మరణించి క్రీస్తు మరణములోకి పాతిపెట్టబడుచున్నాము [రోమా 6:2-4]. అటు తరువాత మన జీవిత కాలమంతయు మనలను మనము పాపము విషయమై మృతులమని మానక యెంచుకొను చున్నాము [రోమా 6:11]. అప్పుడు మన శరీరమందు పాపస్వభావమునకు శిక్ష విధింపబడుచున్నది. [రోమా 8:3,4]

ii. 'సాగిపోవుడి' [నిర్గమ 14:15]. ఇశ్రాయేలీయులకు సాగిపోవుడి అని చెప్పినప్పుడు, వారు విధేయులైరి. మనముకూడ సాగిపోవలెనని చెప్పబడియున్నది. నీటి బాప్తీస్మము పొందుటద్వారా దేవుని యొక్క సంకల్పమునకు విధేయులమగునప్పుడు, మరణము వరకు విధేయుడైన క్రీస్తుయొక్క చిత్తమునకు పాలివారమగుచున్నాము. ఈవిధముగా నీతిని జరిగించుటకు మనము దేవుని విషయమై సజీవులమగుచున్నాము. [రోమా 6:11-13]

iii. ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రమును దాటిన తరువాత 'ఆయన [యెహోవా] మిగుల అతిశయించి జయించెను. గుర్రమును దాని రౌతును ఆయన సముద్రములో పడద్రోసెను' అని వారు జయగీతము పాడిరి [నిర్గమ 15:1]. అదే

విధముగా నీటి బాప్తీస్మములో ప్రాచీన పురుషుడు తన పాపశరీరముతో క్రీస్తు మరణములోనికి పాతిపెట్టబడుచున్నాడు. మనము జయజీవితము చేయుటకు ప్రారంభించుచున్నాము.[రోమా 6:4-9]

**VI. నీతిబోధ**:- మనకు ప్రారంభములో దొరకు రక్షనయొక్క సంతోషములో మాత్రము మనము తృప్తిపోందక, నీటి బాప్తీస్మములో దేవుని సంకల్పమునకు విధేయుల మగుటకు సిద్ధముగాయుండి, జయజీవితము చేయుటకు వాంచించవలెను.

Standard - 9 పాఠము - 3

## ఇశ్రాయేలీయుల ప్రయాణము [భాగము III]

### [షూరు నుండి ఆలూషు వరకు]

I. **కంఠత వాక్యము** :

1. **నిర్గమకాండము** 15:26:- మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడల న్నిటిని అనుసరించి నడచి యెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను. నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే అనెను.

**2. II పేతురు 1:4]:-** ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను.

II. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. షూరు అరణ్యము ఎచ్చట యున్నది?

   ఇది ఏతాము అరణ్యములో ఒక భాగము. [సంఖ్యా 33:8]

2. ఇశ్రాయేలీయులు షూరు అరణ్యములో ఎన్ని దినములు ప్రయాణము చేసిరి?

మూడు దినములు [సంఖ్యా 33:8].

3. అరణ్యము మన ఆత్మీయ జీవితమందు దేనిని చూపుచున్నది?

ప్రత్యేక జీవితమును చూపుచున్నది. [సిలబస్]

4. చేది నీళ్లు ఎచ్చట మధురమాయెను?

మారా [నిర్గమ 15:23-26].

5. మనయొక్క మారాలను మధురముగా చేయువాడు ఎవరు?

యేసుప్రభువు

6. ఏలీము ఎటువంటి స్థలముగాయొండెను?

ఏలీము పండ్రెండు నీటి బుగ్గలు మరియు డెబ్బది ఈత చెట్లు ఉన్న సారము గల రమ్యమైన ప్రదేశము. [నిర్గమ 15:27, సంఖ్యా 33:9]

7. సీను అరణ్యమందు దేవుడు ఇశ్రాయేలీయులను దేనిచేత పోషించెను?

మన్నా

8. అరణ్యమునుండి వచ్చిన నిజమైన ఆహారము ఎవరు?

యేసు [యోహాను 6:32,33].

9. 'దోపకా' అనగా ఏమి?

'దోపకా' అనగా తట్టుట అని అర్ధము.

10. 'ఆలూషు' అనగా ఏమి?

'ఆలూషు' అనగా నీటి యొద్ద అని అర్ధము.

11. దేవుని వాక్యమునుండి క్రొత్త ప్రకటనలను పొందుటకొరకు మనము వేటిని అలవరుచుకొనవలెను?

ప్రార్ధనా జీవితమును, ద్యానించు జీవితమును అలవరుచుకొనవలెను. [నీతిబోధ]

III. **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము:**

1. ఈ లోకము ప్రకృతి సంబందియైన మనుష్యుని వశీకరింపదగిన కార్యములు ఏవి?

ఈ లోకము ప్రకృతి సంబందియైన మనుష్యునికి ధనము, ఐశ్వర్యము, ఇండ్లు, సుఖబోగము, స్థానము, అధికారము, కీర్తి, అల్లరితో కూడిన ఆటపాటలు, నాగరికము వంటి అనేక ఆకర్షనలు వశీకరింపదగిన కార్యములన ఇచ్చు చున్నది.

2. ఆత్మ సంబంధమైన మనుష్యునికి ఈ లోక సంబంధమైన కార్యములు ఏ విధముగా కనబడును?

ఆత్మ సంబంధమైన మనుష్యునికి ఈ లోక సంబంధమైన కార్యము లన్నియు వ్యర్ధముగాను, నీళ్లులేక యెండియున్న అరణ్యముగాను కనబడును.

3. మారా నీళ్లు ఏవిధముగా మధురమాయెను?

మారా నీళ్లు చేదుగా యుండెను. మోషేకు గుర్తింపబడిన ఒక చెట్టు చూపబడెను. అతడు దానిని ఆ నీళ్లలో వేసినప్పుడు ఆ నీళ్లు మధురము లాయెను. [నిర్గమ 15:25]

4. దేవుడు ఎప్పుడు మనకు స్వస్థపరచువాడైయున్నాడు?

మనము యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమై నదిచేసి, ఆయన ఆజ్ఞకు విధేయులై ఆయన కట్టడలన్నిటి అనుసరించి నడచినయెడల దేవుడు మనకు స్వస్థపరచు యెహోవాగా యున్నాడు. [నిర్గమ 15:26]

5. దేవుడు ఇశ్రాయేలీయులకు మారాలో ఇచ్చిన వాగ్దానమేమి?

మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని, ఆయన దృష్టికి న్యాయమైనదిచేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో

ఏదియు మీకు రానీయ్యను. నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే అని వాగ్ధానము ఇచ్చెను. [నిర్గమ 15:26]

6. మారా మన ఆత్మీయ జీవితములో దేనిని గ్రహింపజేయుచున్నది?

దైవిక స్వస్థత అనునది దైవజనులకు ఇవ్వబడిన దేవుని ఆజ్ఞలు లేక క్రమశిక్షణను గ్రహింపజేయుచున్నది.

7. దైవిక స్వస్థత ఎవరి జీవితములో అనుభవించదగినది?

దైవీక స్వస్థత అనునది, దేవిని వాక్యప్రకారము క్రమశిక్షనలోనికి తేబడిన జీవితములో మాత్రమే అనుభవించ గలిగినదై యున్నది.

8. యేసు మన మారాలను ఏవిధముగా మధురముగా చేయువాడైయున్నాడు?

మారాలో, నరకబడి నీళ్లలో వేయబడిన ఆ చెట్టువలే, ప్రభువైన యేసుక్రీస్తు కల్వరీలో మనకొరకు పొందిన శ్రమలవలనను మనయొక్క 'మారా' లను మనకొరకు మధురముగా చేయువాడైయున్నాడు.

9. 'ఏలీమును' వివరించుము.

ఇది పండ్రెండు నీటి బుగ్గలు మరియు డెబ్బది యీతచెట్లు ఉన్న సారముగల రమ్యమైన ప్రదేశము. ఇది అపోస్థలుల ఉపదేశములలో యెడతెగక యున్న దేవుని సేవకులును విశ్వాసులునుగల పరిశుద్ధులయొక్క సహవాసమును చూపుచున్నది.[నిర్గ 15:27]

10. దేవుడు సీను అరణ్యమందు ఇశ్రాయేలీయులను ఏవిధముగా, ఎందుకు పరీక్షించెను?

సీను అరణ్యమందు ఇశ్రాయేలీయులను దేవుడు అణచి, ఆకలి కలుగ జేసి, మన్నాతో వారిని పోషించి, అందువలన వారు ఆయన ధర్మశాస్త్రమునను సరించి నడుతురో లేదో అని వారి పరీక్షించెను.[ద్వితి 8:2,3; నిర్గమ 16:4]

11. 'దోపకా' అనునది ఆత్మీయ జీవితమందు దేనిని చూపుచున్నది?

‘దోపకా’ అనగా ‘తట్టుట’ అను అర్థము. ఇది తలుపు తెరుచువరకు విడువక ఒకరు మానక తట్టుచూయుండు విధముగా, మనము ప్రత్యుత్తరము దొరకు వరకు విసుకక యెడతెగక ప్రార్థించుచుండు ప్రార్థనా జీవితమును చూపించు చున్నది.

12. ‘ఆలూషూ’ అనునది మన ఆత్మీయ జీవితమందు దేనికి సూచనగాయున్నది?
‘ఆలూషూ’ అనగా ‘నీటియుద్ద’ అని అర్థము. ఇది నరుని హృదయములోని ఆలోచన ‘లోతునీళ్లవంటిది’ అని చూపుచున్నది [సామెతలు 20:5]

13. ప్రార్థనా జీవితమును, ద్యానించు జీవితమును నిర్లక్ష్యముచేసి విడిచిపెట్టిన యెడల, మనకు ఏమి సంభవించును?
ప్రార్థనా జీవితమును, ద్యానించు జీవితమును నిర్లక్ష్యముచేసి విడిచి పెట్టినయెడల శోధన సమయములలో ఇశ్రాయేలీయులవలె మనము కూడ సణుగుటకు హేతువగును.

14. మనుష్యుడు దేనివలన బ్రతుకును? దేవునియొక్క పిల్లలు దేనివలన బ్రతుకుదురు?
మనుష్యుడు ఆహారమువలన బ్రతుకును. దేవుని పిల్లలు యెహోవా సెలవిచ్చిన మాటవలన బ్రతుకుదురు. [ద్వితి 8:3]

15. ఎర్ర సముద్రమును దాటిన తరువాత ఇశ్రాయేలీయులు పాళెము దిగిన మొదటి ఆరు స్థలముల పేర్లను వరుస క్రమముగా వ్రాయుము.
1. షూరు అరణ్యము [నిర్గమ 15:22]    2. మారా [నిర్గమ 15:23]
3. ఏలీము [నిర్గమ 15:27]    4. సీను అరణ్యము [నిర్గమ 16:1]
5. దోపకా [సంఖ్యా 33:12]    6. ఆలూషూ [సంఖ్యా 33:13]

**IV. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:**

1. షూరు అరణ్యములో ఇశ్రాయేలీయులకు ఏమి సంభవించెను? ఆత్మీయ జీవితమందు అది మనకు నేర్పునటువంటి పాఠము ఏమి?

ఎర్ర సముద్రమును దాటిన తరువాత ఇశ్రాయేలీయులు ఏతాము అరణ్యముయొక్క ఒక భాగమైన షూరు అరణ్యమునకు నడిపింపబడిరి. నీళ్లు లేని అరణ్యములో వారు మూడు దినములు ప్రయాణము చేసిరి. అయితే నీళ్లు దొరకలేదు. అరణ్యము ప్రత్యేక జీవితమును చూపుచున్నది. ఈ లోకము చీకటియైన పాడైపోయిన అరణ్యమువలే మనకు మారుచున్నది. ఈ లోకము ప్రకృతి సంబంధమైన మనుష్యునికి, ధనమి ఐశ్వర్యము, ఇండ్లు, సుఖబోగము, స్థానము, అధికారము, కీర్తి, అల్లరితో కూడిన ఆటపాటలు, నాగరికత వంటి అనేక ఆకర్షనలను, వశీకరింపదగిన కార్యములను ఇచ్చుచున్నది. అయితే ఆత్మ సంబంధమైన మనుష్యునికి, లోక సంబందమైన ఈ కార్యమలన్నియు వ్యర్థముగాను, నీళ్లులేక యెండియున్న అరణ్యముగాను కనబడుచున్నది. [నిర్గమ 15:22; సంఖ్యా 33:8]

2. సీను అరణ్యమందు ఇశ్రాయేలీయులు సందించిన శోధనలను వాటి ఆత్మీయ అర్థమును వ్రాయుము ?

సీను అరణ్యమందు దేవుడు వారిని అణచి, ఆకలి కలుగజేసి, మన్నాతో వారిని పోషించి, అందువలన వారు ఆయన ధర్మశాస్త్రముననుసరించి నడుతురో లేదో అని వారిని పరీక్షించెను [ద్వితి 8:2,3; నిర్గమ 16:4]. మన జీవితమునకు ప్రభుపైన యేసు మన్నాగా యున్నారు. [మన్నా]
'పరలోకము నుండి వచ్చు నిజమైన ఆహారము' నేనే అనియు 'జీవాహారము నేనే',
నాయొద్దకు వచ్చువాదు ఏమాత్రము ఆకలిగొనడు [యోహాను 6:32,35] అనియు చెప్పెను.

యేసు ప్రభువునందు నిత్య జీవపుగల మాటలుగలవు. మనము దేవునియొక్క ప్రతి మాటవలనను జీవించుటకు నేర్చుకొనవలెను. అనుదిన

జీవితములో ప్రతి దినము జీవించుటకు అవసరమైన క్రొత్త ప్రకటనలు దేవుని వాక్యమునుండి మనము పొందవలెను.

V. **వివరించి వ్రాయుము**:

1. ఇశ్రాయేలీయులకు మారాలో ఏమి సంభవించెను? అచ్చట దేవుడు వారికి నిర్ణయించిన ఆజ్ఞలు విధులు ఏవి? దైవీక స్వస్థను ఎవరు అనుభవించగలరో వివరించుము?

[i] ఇశ్రాయేలీయులు మారాకు వచ్చునప్పుడు, వారికి నీళ్లు దొరికెను. అయితే ఆ నీళ్లు చేదైనవి. మోషేకు గుర్తింపబడిన ఒక చెట్టు చూపబడెను. అతడు దానిని ఆ నీళ్లలో వేసినప్పుడు ఆ నీళ్లు మధురములాయెను. దేవుడు వారుకి ఒక కట్టడను విధిని నిర్ణయించి, అక్కడ వారిని పరీక్షించి 'మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని, ఆయన దృష్టికి న్యాయమైనది చేసి ఆయన ఆజ్ఞలకు విధేయులై, ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రాని య్యను. నిన్ను స్వస్థపరచు యెహోవాను 'నేనే' అనెను. [నిర్గమ 15:26]

[ii] అదే విధముగా, దైవీకస్వస్థత అనునది, దేవుని వాక్యప్రకారము క్రమశిక్షణలోనికి తేబడిన జీవితములో మాత్రమే అనుభవించగలిగినదై యున్నది. ఒక వేళ ఈ క్రమశిక్షణ చేదుగా కనబడవచ్చును. అయితే నరకబడి నీళ్లలో వేయబడిన ఆ చెట్టువలె తాను పొందిన శ్రమలవన విధేయతను నేర్చుకొని, ఇప్పుడు మనకు సమయోచితమైన సహాయముచేయు కృపను అనుగ్రహించి, మన యొక్క మారాలనుమనకొరకు మధురముగా చేయువాడై యున్న యేసు ప్రభువు మనకున్నాడు.

VI. **నీతిబోధ**:- మనము దేవుని వాక్యమునుండి క్రొత్త ప్రకటనలు పొందుటకొరకు ప్రార్ధనా జీవితమును, ధ్యానించు జీవితమును అలవరుచుకొనవలెను. వీటిని నిర్లక్ష్యముచేసి

విడిచిపెట్టినయెడల, శోధన సమయములలో ఇశ్రాయేలీయులవలె మనముకూడ సణుగుటకు హేతువగును.

- - - - - -

Standard - 9 పాఠము - 4

## ఇశ్రాయేలీయుల ప్రయాణము [భాగము - IV]

### [రెఫీదీము నుండి సీనాయి వరకు]

**I. కంఠత వాక్యము**:

**యాకోబు 1:2,3 :-** నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి.

**II. ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. ఇశ్రాయేలీయులు ఆలూషూకు తరువాత పాళెము దిగిన రెండు స్థలములు ఏవి?

   [i]. రేఫీదీము [నిర్గ 17:1] [ii]. సీనాయి అరణ్యము [నిర్గ 19:2]

2. రేఫీదీమునకు పెట్టబడిన రెండు పేర్లు ఏవి?

   'మస్సా' అనియు 'మెరీబా' అనియు పేర్లు పెట్టబడెను.

3. 'బండ' ఎవరిని సూచించుచున్నది?

'బండ' అనునది మనకొరకు మొత్తబడిన క్రీస్తును సూచించుచున్నది. [I కొరింధీ 10:4]

4. ‘కర్ర’ దేనిని సూచించుచున్నది?

‘కర్ర’ అనునది దేవునియొక్క న్యాయపు తీర్పును సూచించుచున్నది. [నిర్గమ 7:20]

5. ‘బండను కర్రతో కొట్టుట’ అనునది దేనిని సూచించుచున్నది?

‘బండను కర్రతో కొట్టుట’ అనునది మనము జీవమును పొందుటకొరకు, క్రీస్తు మన మీదికి రావైయున్న న్యాయపు తీర్పును తనమీద వహించుకొనుటను సూచించుచున్నది.

6. ఇశ్రాయేలీయులమీద దాడిచేసి, వారు అలసియున్నప్పుడు వారిలో వెనుకబడి యున్న బలహీనులందరిని హతమార్చినవారు ఎవరు? అమాలేకీయులు [ద్వితి 25:17,18]

7. రేఫీదీములో అమాలేకీయులతో యుద్ధము జరిగినప్పుడు, కొండ శిఖరమున పైకెత్తబడిన మోషే చేతులను ఆదుకొనినదెవరు ?

మోషే చేతులను అహరోను, హూరులు ఆదుకొనిరి. [నిర్గమ 17:12]

8. రేఫీదీములో అమాలేకీయులకు విరోధముగా యుద్ధము జరిగినప్పుడు, మోషే ఏ కొండ శిఖరమునుండి తన చేతులు పైకెత్తెను?

మోషే ‘హోరేబు’ అను కొండ శిఖరమునుండి తన చేతులు పైకెత్తెను.]నిర్గమ 17:6]

9. రేఫీదీములో మోషే కట్టిన బలిపీఠము పేరేమి? దాని అర్థమేమి?

బలిపీఠము పేరు ‘యెహోవానిస్సీ’. దాని అర్థము యెహోవా [జయధ్వజము] మనకు తోడైయుండును. [నిర్గమ 7:15]

10. మనము ఎప్పుడు దేవుని నివాసస్థలముగా మారుచున్నాము?

మనము పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మమువలన దేవుని నివాసస్థలముగా మారుచున్నాము.[I కొరింథీ 3:16]

11. పరిశుద్ధాత్మద్వారా మన హృదయములో కుంమ్మరింపబడునది ఏది?

పరిశుద్ధాత్మద్వారా మన హృదయములో దేవును ప్రేమ కుమ్మరింపబడు చున్నది. [రోమా 5:5]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. మోషే చేతులను కొండశికరమున ఆదుకొనిన అహరోను, హోరులు, క్రొత్తనిబంధనలో ఎవరికి ఛాయగా యున్నారు?

నాయకుల పక్షముగా నిలువబడి, వారిని ప్రార్ధనలో ఆదుకొనగలిగిన సంఘములో ఒక గుంపు పరిశుద్ధులకు ఛాయగాయున్నారు.

2. అమాలేకీయుల ఆత్మ ఎప్పుడు మనమీద దాడిచేయును?

శోధనలలో ఇశ్రాయేలీయులు సణిగిన విధముగా మనముకూడా సణిగిన యెడల మన ఆత్మీయ జీవితములో మనము బలహీనులమై వెనుకబడిన వారముగా కనబడుదము. మనము సొమ్మసిల్లి అలసియున్నప్పుడు అమాలేకీయుల ఆత్మ మనమీద దాడిచేయును. [ద్వితి 25:18]

3. యేసు పది ఆజ్ఞలను ఎన్ని భాగములుగా విభజించెను? అవి ఏవి?

i. దేవునియందుంచవలసిన ప్రేమ.

ii. మన పొరుగువానియందుంచవలసిన ప్రేమ అను రెండు భాగములుగా విభజించెను. [మత్తయి 2:35-40]

4. సీనాయి అరణ్యమందు దేవుడు మోషేను కొండ శిఖరముమీదికి పిలిచి అతనికి ఏమి ఇచ్చెను?

i. పది ఆజ్ఞలు.

ii. ప్రత్యక్షపు గుడారము యొక్క మాదిరి.

iii. యాజకత్వమును గూర్చిన వివరములు.

5. యెహోవా సీనాయి పర్వతముమీదికి అగ్నితో దిగివచ్చి, వారితో తిన్నగా సంభాషించుట దేనికి ఛాయగాయున్నది?

పరిశుద్ధాత్మతోను, అగ్నితోను బాప్తీస్మము పొందుటకు ఛాయగాయున్నది. [మత్త 3:11]

6. మనము ఎప్పుడు పరిశుద్ధయాజకులమగుచున్నాము? ఎందుకు?

మనము మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంభంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము వలన పరిశుద్ధయాజకుల మగుచున్నాము.[I పేతురు 2:5; ప్రకటన 1:6]

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. రేఫీదీముకు పెట్టబడిన రెండు పేర్లు ఏవి? ఎందుకు ఆ విధముగా పెట్టబడెను? ఇచ్చట దేవుని శక్తి ఎప్పుడు బయల్పరచబడెను?

   i. రేఫీదీముకు 'మస్సా' అనియు 'మెరీబా' అనియు పేర్లు పెట్టబడెను.

   ii. ఈ స్థలమందు వారికి త్రాగుటకు నీళ్లులేనందున ఇశ్రాయేలీయులు మోషేతో వాధించుటను బట్టియు ఈ చోటికి 'మిస్సా' అనియు 'మెరీబా' అనియు పేర్లు పెట్టబడెను. [నిర్గమ 17:7]

   iii. ఇచ్చట మోషే యెహోవా మాటనుబట్టితన కర్రతో బండనుకొట్టెను, బండలోనుండి నీళ్లు ప్రవహించెను. దేవుని శక్తి బయల్పరచబడెను.

2. 'బండ', 'కర్ర', 'బండను కర్రతో కొట్టుట' ఇవి ఆత్మీయ రీతిగా వేటిని సూచించుచున్నది?

   i. 'బండ'అనునది మనకొరకు మొత్తబడిన క్రీస్తును సూచించుచున్నది. [I కొరింధీ 10:4]

   ii. 'కర్ర' దేవునియొక్క న్యాయపు తీర్పును సూచించుచున్నది. ఏటిలోని నీళ్లను రక్తముగా

   మార్చి ఐగుప్తీయుల మీదికి దేవుని యొక్క న్యాయపు తీర్పు రప్పించు టకొరకు మోషే నదిని కొట్టుటకు ఈ కర్రనే ఉపయోగించెను. [నిర్గమ 7:20]

   iii. 'బండను కర్రతో కొట్టుట' అనునది మనము జీవమును పొందుటకొరకు, క్రీస్తు మనమీదికి రానైయున్న న్యాయపు తీర్పును తనమీద వహించు కొనుటను సూచించుచున్నది.

3. రేఫీదీములో  ఇశ్రాయేలీయులమీద దాడీచేసి, వారు ప్రయాసపడి అలసినప్పుడు, వారిలో వెనుకబడియున్న బలహీనులనందరిని హతమార్చిన దెవరు? వారిని బట్టి దేవుని యొక్క న్యాయతీర్పు ఏమి?

i. అమాలేకీయులు ఇశ్రాయేలీయులమీద దాడిచేసి, వారు ప్రయాసపడి అలసియున్నప్పుడు వారిలో వెనుకబడియున్న బలహీనులందరిని హతమార్చిరి. [నిర్గమ 17:16]

ii. అమాలేకీయులను గురించి, యెహోవాకు అమాలేకీయులతో తరతరముల వరకు యుద్ధము జరుగునని దేవుడు సెలవిచ్చెను. [నిర్గమ 17:16]

4. అమాలేకీయులను  జయించుటకు మోషేయు ఇశ్రాయేలీయులు ఏ మూడు కార్యములు చేయవలసి యుండెను? వాటిని సంఘముయొక్క అనుభవముతో పోల్చివ్రాయుము?

i. మొదటిగా మోషే తన చేతులను పైకెత్తినవాడుగా కొండ శిఖరముమీద కనబడవలసియుండెను [నిర్గమ 17:9-11]. ఇది సంఘముయొక్క అక్రమమును భరించుచు దేవును సన్నిధిలో నిలిచియుండనాయకులు సంఘములో కనబడవలెననుటను చూపుచున్నది.

ii. రెండవదిగా, అహరోను, హూరులు మోషే చేతులు ఆదుకొనవలసి యుండెను.[నిర్గ 17:12] ఇది నాయకుల పక్షముగా నిలువబడి, వారిని ప్రార్ధనలో ఆదుకొనకలిగిన ఒక గుంపు పరిశుద్ధులు సంఘములో కనబడవలె ననుటను చూపుచున్నది.

iii. మూడవదిగా, యెహోషువా కత్తిచేత శత్రువులతో యుద్ధము చేయవలసియుండెను.[నిర్గమ 17:13] ఇది నాయకులతో కలసి నిలువబడి, పరిశుద్ధులకు ఒకక్కసారే అప్పగింపబడిన సత్యము నిమిత్తము పోరాడవలసిన దేవుని పిల్లలను చూపుచున్నది.

V. **<u>వివరించి వ్రాయుము</u>**:

1. సీనాయి పర్వతమునందు సంభవించినవాటిని, వాటి ఆత్మీయ అర్ధములను వ్రాయుము.

ఇశ్రాయేలీయులు సీనాయి అరణ్యమునకు వచ్చి, అక్కడ ఆ పర్వతము యెదుట దిగిరి. వారు తమ్ముకను పరిశుద్ధపరచుకొని మూడవనాటికి సిద్ధముగా నుండవలసియుండెను. మూడవనాడు యెహోవా సీనాయి పర్వతముమీదికి అగ్నితో దిగివచ్చి, వారితో తిన్నగా సంభాషించెను [నిర్గమ 9:18-20]. ఇది పరిశుద్ధాత్మతోను, అగ్నితోను బాప్తిస్మము పొందుటకు ఛాయగాయున్నది [మత్తయి 3:11].

తదుపరి మోషేను కొండమీదికి పిలిచి :-

i. పది ఆజ్ఞలు ఇచ్చెను. క్రొత్తనిబంధనలో ప్రభువైన యేసు ఈ పదిఆజ్ఞలను దేవుని యందుంచవలసిన ప్రేమ మరియు మన పొరుగు వానియందుం చవలసిన ప్రేమ అను రెండు విభాగములుగా విభజించెను [మత్తయి 22:35-40]. ఈ ప్రేమ పరిశుద్ధాత్మద్వారా మన హృదయములలో కుమ్మరింపబడియున్నది [రోమా 5:5].

ii. దేవుడు తన జనుల మధ్య నివసించుటకు ప్రత్యక్షపు గుడారము చేయ వలెనని మోషేతో చెప్పెను. దానియొక్క మాదిరిని అతనికిచ్చెను. ఇది క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ అభిషేకముద్వారా మనమే దేవుని ఆలయముగా లేక దేవుని నివాసస్థలముగా అగుచున్నాము [I కొరింధీ 3:16; 6:16-18]. దేవుడు మనయందు నివాసము చేయుచున్నాడు.

iii. దేవుడు మోషేయొద్ద యాజకత్వము గూర్చిన వివరములు ఇచ్చెను. క్రొత్తనిబంధనలో మనము మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి అను కూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మమువలన పరిశుద్ధయాజకులమగుచున్నాము. [ I పేతురు 2:5; ప్రకటన 1:6]

VI. **నీతిబోధ**:- మనము పరీక్షల మధ్యలో సణుగక, నానావిధములైన శోధనలను ఎదుర్కొను నప్పుడు వాటినన్నిటిని మహానందమని యెంచుకొనవలెను. మనము వెనుకబడిపోయిన యెడల, అపవాది మన ఆత్మీయ జీవితమును నాశనము చేయును. గనుక పరిశుద్ధాత్మయొక్క అభిషేకమును పొందినవారమై మనము ముందుకు సాగిపోవలెను.

- - - - -

Standard - 9 పాఠము - 5

## ఇశ్రాయేలీయుల ప్రయాణము [భాగము - V]

[కిబ్రోతుహత్తావా నుండి కాదేషు వరకు]

I. **కంఠత వాక్యము**:

**హెబ్రీయులకు 5:4**:- మరియు ఎవడును ఈ ఘనత తనకుతానే వహించుకొనడు గాని, అహరోను పిలువబడినట్లుగా దేవుని చేత పిలువబడినవాడై ఈ ఘనత పొందును.

**I కొరింఢీయులకు 10:11,12**:- ఈ సంగతులు దృష్టాంతరములుగా వారికి సంభవించి, యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను. తాను నిలుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము:**

1. సీనాయి అరణ్యమునుండి బయలుదేరిన ఇశ్రాయేలీయులు మొదటిగా ఎచ్చట పాలెము దిగిరి?

   కిబ్రోతుహత్తావా [సంఖ్యా 3:16].

2. సీనాయి పర్వతమునుండి కానాను దేశమును చేరుటకు ఎన్నిసంవత్సరములు ఇశ్రాయేలీయులు ప్రయాణము చేసిరి?

39 సంవత్సరములు. [సిలబస్]

3. 'కిబ్రోతుహత్తావా' అనగా ఏమి?

' దురాశ సమాదులు' అని అర్థము. [సిలబస్]

4. కిబ్రోతుహత్తావాకు మరొక పేరేమి?

'మంట' అను అర్థమిచ్చు 'తబేరా' [సంఖ్యా 11:1-3]

5. మనము దేవుని కృతజ్ఞతగల వారముగా లేనియెడల ఏమి సంభవించును?

మనము దేవునికి కృతజ్ఞతగలవారముగా లేనియెడల, మనముకూడ పలువిధములైన దురాశలలో పడిపోయెదము [రోమా 1:21,24,26]

6. కిబ్రోతుహత్తావాలో ఆశించిన ఇశ్రాయేలీయులకు దేవుడు ఇచ్చిన ఆహారమేమి?

పూరేళ్లు [సంఖ్యా 11:31],

7. హజేరోతులో దేవుడు ఎవరిని కుష్టరోగిగా మార్చెను?

మిర్యామును [సంఖ్యా 12:10]

8. మిర్యాము ఎన్ని దినములు పాళెము వెలుపట ఉండవలసివచ్చెను?

ఏడు దినములు [సంఖ్యా 12:14].

9. కానాను దేశమును వేగుచూచుటకు ఎంతమంది పంపబడిరి?

పండ్రెండుమంది [సంఖ్యా 13:2].

10. కానాను దేశమును వేగుచూచి వచ్చినవారిలో మంచి సమాచారమును తెచ్చినదెవరు?

యెహోషువయు కాలేబు [సంఖ్యా 14:6-8]

11. కానాను దేశమును వేగుచూచి వచ్చినవారిలో చెడ్డసమాచారము తెచ్చినవారికి ఏమి సంభవించెను ?

చెడ్డసమాచారము తెచ్చినవారు యెహోవా సన్నిధిని తెగులుచేత చనిపోయిరి. [సంఖ్యా 14:37}

12. చిగిరించిన అహరోను కర్ర ఎచ్చట ఉంచబడెను?

నిబంధన మందసములో ఉంచబడెను. [సంఖ్యా 17:10]

13. మిర్యాము ఎచ్చట మరణించెను?

కాదేషులో మరణించెను. [సంఖ్యా 20:1]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. 'కిబ్రోతుహత్తావా', 'తబేరా' అని పిలువబడుటకు కారణమేమి?

కిబ్రోతుహత్తావాలో జనులు సణిగిరి. కాబట్టి యెహోవా కోపము రగులుకొనెను. యెహోవా అగ్ని వారిలో రగులుకొని ఆ పాళెములో ఒక కొనను దహింపసాగెను. అందువలన ఆ స్థలము 'మంట' అను అర్థమిచ్చు 'తబేరా' అని పిలువబడెను. సణుగటయు పిర్యాదు చేయుటయు యెహోవాకు హేయమైనది. మనము దేవుని నమ్ముకొని, ఎల్లప్పుడు ఆయనను సన్నుతించవలెను.

2. ఇశ్రాయేలీయుల ప్రయాణమందు హజేరోతులో సంభవించినవాటిని క్లుప్తముగా వ్రాయుము. ఆ సంభవముద్వారా మనము నేర్చుకొను సత్యమేమి?

హజేరోతులో మిర్యాము అహరోనులు మోషేకు విరోధముగా మాటలాడిరి. యెహోవా కోపము వారిమీద రగులుకొనెను. మిర్యాము కుష్ఠరోగియాయెను. మోషే ఆమె పక్షమున విజ్ఞాపన చేసెను. అయినప్పటికిని ఆమె పాళెమువెలుపట ఏడు దినములు ప్రత్యేకముగా ఉండవలసివచ్చెను. [సంఖ్యా 12:1-15]

ఈ సంభవములను బట్టి మనలను నడిపించుటకు దేవునిచేత నియమింపబడిన నాయకులమీద నేరము మోపుట దేవుని దృష్టిలో ఘోరమైన అపరాధమగును.

3. మన ప్రాణములకు క్షీణత కలుగజేయునది ఏది?

మనము దేవుని చిత్తమునకు విరోధముగా దేనినైనను మొండిపట్టుతో ఆశించినయెడల, ఒకవేళ దేవుడు మనకు దానిని అనుగ్రహించును. అయితే అది మన ప్రాణములకు క్షీణత కలుగజేయును. [కీర్తనలు 106:14,15]

4. పారాను అరణ్యములో మోషే అహరోనులకు విరోధముగా లేచినదెవరు?

కోరహు, దాతాను, అబీరాము అనువారును, పేరుపొందిన సభికులను, సమాజ ప్రధానులునైన రెండువందల యేబది మందిని సమకూర్చుకొని మోషే అహరోనులకు విరోధముగా లేచిరి. [సంఖ్యా 16:1]

5. ప్రభువుయొక్క రహస్య రాకడలో కొనిపోబడి తెరలోపల ప్రవేశించువారు ఎవరు?

పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందిన దేవుని జనులందరి మధ్యలోను, ఏర్పరచబడిన ఒక గుంపువారు మాత్రమే ప్రభువుయొక్క రహస్య రాకడలో కొనిపోబడి, తెరలోపల ప్రవేశించుదురు.

6. కాదేషులో జరిగిన సంభవములను తెలుపుము.

మిర్యాము కాదేషులో మరణించెను. ఇచ్చట బండతో మాటలాడుమని మోషేతో చెప్పబడినప్పుడు, అతడు బండను కొట్టెను. అతడు దేవుని విశ్వ సించక, జనుల యెదుట ఆయన పరశుద్ధతను సన్మానించకపోయెను [సంఖ్యా 20:2; 7:12]. ఈ అవిదేయత అతనికి అధిక నష్టము కలుగజేసెను. అతడు కానానులోనికి ప్రవేశించలేక పోయెను.

IV. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. కిబ్రోతుహత్తావాలో ఇశ్రాయేలీయులు దేనిని ఆశించిరి? దీనినిబట్టి వారికి ఏమి సంభవించెను?

కొబ్రోతుహత్తావాలో ఇశ్రాయేలీయులు మాంసమును ఆశించిరి. దేవుడు తమ కిచ్చిన మన్నాను తృణీకరించి, ఐగుప్తులో తమకు దొరికిన ఆహారమందు అపేక్షగలిగి దానిని ఆశించిరి [సంఖ్యా 11:4-6]. ఇశ్రాయేలీయులు ఆశించిన

రీతిగా పూరేళ్లు [మాంసము] వారికియ్యబడెను. అయితే, ప్రజలు ఆ మాంసమును తినుచున్నప్పుడే, గొప్ప తెగులుచేత నాశనము చేయబడిరి. కాబట్టి ఆ స్థలము 'దురాశ సమాదులు' అను అర్ధమిచ్చు కిబ్రోతు హత్తావా అని పిలువబడెను.

**ఈసంభవము వలన మనము పొందు హెచ్చరికలు**:-

i. మనము దేవునికి కృతజ్ఞతగలవారముగా లేనియెడల, మనముకూడా పలు విధములైన దురాశలలో పడిపోయెదము [రోమా 1:21, 24, 26]. దేవునికి కృతజ్ఞతగల హృదయముతో స్తుతించుటనునది , అసంతృప్తి, సణుగుడు మొదలైన వాటికి ఎరగాకుండునట్లుగాను, పలు విధములైన దురాశలచేత ఈడ్వబడకుండునట్లుగాను మనలను అడ్డగించి కాపాడుచున్నది.

ii. మనము దేవుని చిత్తమునకు విరోధముగా దేనినైనను మొండిపట్టుతో ఆశించినయెడల, ఒకవేళ దేవుడు మనకు అనుగ్రహించును. అయితే, అది మన ప్రాణములకు క్షీణత కలుగజేయును [కీర్తనలు 106:14,15].

2. పారాను అరణ్యమునందు మోషే అహరోనులకు విరోధముగా లేచిన దెవరు? వారికేమి సంభవించెను? యెహోవా సన్నిధిలో ఉంచబడిన పండ్రెండు కర్రలలో అహరోను కర్ర చిగిరింపజేయుట మూలముగా మనము గ్రహించు రెండు ఆత్మీయ అర్థములు ఏవి?

కోరహు, దాతాను, అబీరాము అనువారు, పేరుపొందిన సభికులును, సమాజ ప్రధానులునైన రెండు వందల యేబది మందిని సమకూర్చుకొని మోషే అహరోనులకు విరోధముగా లేచిరి. అది వారి సొంత నాశనమునకే దారి తీసెను [సంఖ్యా. అధ్యా.16]

అహరోను చేతికర్రను చిగిరింపజేయుట మూలముగా, దేవుడు లేవీగోత్రము యొక్క సేవను అహరోనుగోత్రముయొక్క సేవను స్థిరపరచెను. ఆ కర్ర తిరుగ

బడినవారినిగురించిన ఆనవాలుగా నిబంధన మందసములో ఉంచబడెను [సంఖ్యా అధ్యా. 17]

i. దీనినుండి మనము గ్రహించు ఆత్మీయ అర్ధమేమనగా, దేవుని సేవకులను నడిపించు నాయకులును దేవునిచేత నియమింపబడినవారు. వారు ఈ ఘనత తనకుతానే వహించుకొనరు. కాబట్టి మనము ఎల్లప్పుడును వారికి లోబడి అణిగిమణిగి యుండవలెననుటయు గ్రహించుచున్నాము [హెబ్రీ 5:4; 13:17].

ii. ఈ సంభవమునకు మరియొక ఆత్మీయ అర్ధముకూడా యున్నది. ఇశ్రాయేలీయుల ఒక్కొక్క గోత్రమును సూచించుటకు ఒక్కొక్క కర్ర చొప్పున, అన్ని కర్రలను యెహోవా సన్నిధిని ఉంచబడెను. అయితే, లేవీ గోత్రమునకు చెందిన అహరోను కర్ర మాత్రము చిగిరించి, అతిపరిశుద్ధస్థలములో ఉంచబడెను. అదేవిధముగా, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన దేవుని జనులందరి మధ్యలోను, ఏర్పరచబడిన ఒక గుంపువారు మాత్రమే ప్రభువుయొక్క రహస్య రాకడలో కొనిపోబడి, తెరలోపల ప్రవేశించెదరు.

V. **వివరించి వ్రాయుము**:

1. పారాను అరణ్యమునుండి కానాను దేశమును వేగు చూచుటకు ఎంత మంది పంపబడిరి? వారు తెచ్చిన సమాచారమేమి? తదుపరి ఏమి సంభవించెను? ఈ సంభవముల వలన మనము నేర్చుకొనిన కార్యములు ఏవి?

   i. పారాను అరణ్యమునుండి కానాను దేశమును వేగుచూచుటకు పండ్రెండుమంది వేగులవారు పంపబడిరి. వారు వచ్చి, కానాను దేశము మంచి దేశము. పాలు తేనెలు ప్రవహించు దేశమే. అయితే ఆ దేశములో నివసించు జనులు బలవంతులు. ఆజనులు మనకంటే బలవంతులు. మనమువారిమీదికి పోజాలమని చెడ్డ సమాచారము చెప్పిరి [సంఖ్యా 13:28-31]. అప్పుడు సర్వ సమాజము రాత్రియంతయు ఎలుగెత్తి యేడ్చి, మోషే అహరోనులపై సణుగు కొనిరి. అదే విధముగా, దేవుడు మనకు

స్థిరపరచియుంచిన స్వాస్థ్యమునకు సమీపముగా మనము వచ్చిన తరువాత 'రాబోవు యుగసంబధమైన శక్తుల ప్రభావమును' రుచి చూచిన తరువాత మనలను ధైర్యపరచి, మనలను వెనుకకు తిరుగునట్లు చేయు కొన్ని సందర్భములు వచ్చును.

ii. దేశమును పేగుచూచుటకు వెళ్లిన పండ్రెండు మందిలో, యెహోషువా కాలేబు, యెహోవా మనకు తోడైయున్నాడు, వారికి భయపడకుడి అని చెప్పి, ప్రజలను ధైర్యపరచుటకు ప్రయత్నించిరి. అప్పుడు ప్రత్యక్ష గుడారములో యెహోవా మహిమ ఇశ్రాయేలీయులందరికి కనబడెను [సంఖ్యా 14:6-10]. మనము దేవునియందు నమ్మికయుంచి, క్రొత్త తీర్మానములను ప్రతిష్టలను చేయునప్పుడు మనకు ఎదిరింపులు కలుగవచ్చును. మనకు విరోధముగా కఠినమైన మాటలు ఉపయోగింపబడవచ్చును. అయితే దేవుడు మనకు సహాయము చేయుటకువచ్చును. [ఉదా: షద్రకు, మేషాకు, అబేద్నెగో]

iii దేవునిపై నమ్మికలేక ఆయనను కోపపరచిన ప్రజలకొరకు మోషే విజ్ఞాపన చేసినప్పుడు, దేవుడు వారి దోషమును క్షమించెను [సంఖ్యా 14:19,20]. దేవుని సన్నిధిలో నిలువబడి దోషమును భరించి, మన కొరకు విజ్ఞాపన చేయు నాయకుల నిమిత్తమే మనముకూడ, దేవుని న్యాయపు తీర్పునుండి తప్పింపబడుచున్నాము.

iv. దేశమును పేగుచూచిన పేగులవారు, చెడ్డ సమాచారము తెచ్చిన పదిమంది, యెహోవా సన్నిధిని తెగులుచేత చనుపోయిరి [సంఖ్యా 14:36,37]. మరియు ఇతరులను అధైర్యపరచగల మాటలను పలుకకుండు నట్లు జాగ్రత్తగా యుండవలెనని గ్రహించుచున్నాము.

VI. **నీతిబోధ**:- మన ఆత్మీయ జీవితములో, ఇశ్రాయేలీయులవలె మనము పలు విధము లైన అనుభవముల ద్వారా దాటిపెళ్లవలసియున్నది. మనము అన్ని కార్యము లను అలవాటు ప్రకారముగా చేయక, ఒక్కొక్క పర్యాయమును సంపూర్ణమైన

దేవుని చిత్తమేదో పరీక్షించి, తెలిసికొని, నిశ్చయము చేసికొనునట్లు మన మనస్సు మారి నూతనమగుచు యుండుటకు ఎల్లప్పుడును జాగ్రత్తగా యుండవలెను.

\- - - - - -

Standard - 9 పాఠము - 6

## ఇశ్రాయేలీయుల ప్రయాణము [భాగము - VI]

### [హోరు కొండనుండి మోయాబు వరకు]

I. **కంఠత వాక్యము**:

**హెబ్రీయులకు** 6:11,12:- మీరు మందులు కాక,విశ్వాసము చేతను ఓర్పు చేతను వాగ్దానములను స్వతంత్రించుకొనువారిని పోలి నడుచుకొనట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ సంపూర్ణమగు నిమిత్తము మీరిదివరకు కనుపరచిన ఆసక్తిని తుదమట్టుకు కనుపరచవలెనని అపేక్షించుచున్నాము.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. కాదేషుకు తరువాత ఇశ్రాయేలీయులు ఎచ్చట పాళెము దిగిరి?

   హోరు కొండయందు. [సంఖ్యా 22:20]

2. మోషే సహోదరుడైన అహరోను ఎచ్చట మరణించెను?

   హోరు కొండ [సంఖ్యా 22:27,28]

3. అహరోను చనిపోవుటకు ముందు అతని వస్త్రములను ఎవరికి తొడిగించిరి?

   అహరోను కుమారుడైన ఎలియాజరుకు [సంఖ్యా 20:28]

4. అహరోనుకు ఇశ్రాయేలీయులు ఎన్ని దినములు దు:ఖము సలిపిరి?

   30 దినములు [సంఖ్యా 20:29]

5. మోషే ఏ పర్వతమునుండి కానానును చూచెను?

   మోషే అబారీము పర్వతమందున్న 'నెబో' కొండమిదికి ఎక్కి కానానును చూచెను. [ద్వితి 32:49]

6. ఇశ్రాయేలీయులు మోయాబు మైదానమునకు వచ్చుటకు ముందు ఏఏ రాజులను జయించిరి ?

ఇశ్రాయేలీయులు బాషాను రాజైన ఓగును, అమోరీయుల రాజైన సీహోనును జయించిరి. [సంఖ్యా 21:33-35]

7. ఇశ్రాయేలీయులు హోరుకొండనుండి ప్రయాణమైనప్పుడు తన దేశములోనుండి దాటిపోవుటకు అనుమతించని రాజు ఎవరు?

ఎదోము రాజు [సఖ్యా 20:18]

8. ఇశ్రాయేలీయులను శపించుటకు రాజైన బాలాకుచేత కూలికి ఒడబడి పిలిపించబడినవాడు ఎవడు?

బిలాము [సంఖ్యా 24:5,6]

III. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. దేవుడు ఇశ్రాయేలీయుల మధ్యలో తాపకరమైన సర్పములను ఎందుకు పంపెను?

ఎదోము దేశమును చుట్టిపోవలసివచ్చెను. మార్గాయసముచేత జనులు ప్రాణము సొమ్మసిల్లి సణిగిరి. అందుచేత దేవుడు తాపకరములైన సర్పములను వారి మధ్యలో పంపెను. [సంఖ్యా 21:4,5]

2, హోరుకొండ దేనిని సూచించుచున్నది? ఎందుకు?

హోరుకొండ ప్రార్ధనా జీవితమును సూచించుచున్నది. ఏలయనగా మోషే ఈ కొండమీద దేవుని సన్నిధిలో యుండెను.

3. ఇత్తడి సర్పము క్రొత్త నిబంధనలో ఏవరిని సూచించుచున్నది?

ఇత్తడి సర్పము క్రొత్త నిబంధనలో సిలువమీద ఎత్తబడిన ప్రభువైన యేసును సూచించుచున్నది. [యోహాను 3:14,15]

4. ఇశ్రాయేలీయులు ఎటువంటి జనముగా కనబడునంతవరకు దేవుడు వారితో యుండెను?

ఇశ్రాయేలీయులు ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడుకొని, జనులలో లెక్కింపబడక, ఒంటరిగా నివసించు జనముగా కనబడునంతవరకు దేవుడు వారితో యుండెను. [సఖ్యా 23:9]

5. బిలాము , ఇశ్రాయేలీయులకు ఎటువంటి ఉరి యొడ్డుమని బాలాకునకు నేర్పించెను?

   విగ్రహములకు బలియిచ్చినవాటిని తినునట్లును, జారత్వము చేయునట్లును, ఇశ్రాయేలీయులకు ఉరియొడ్డుమని బాలాకునకు నేర్పించెను. [సంఖ్యా 25:1,2]

6. దేవుని ఆలయమైన మనము ఎటువంటి వారముగా ఉండవలెనని హెచ్చరింపబడుచున్నాము?

   దేవుడు మన దేవుడుగాను, మనము ఆయన ప్రజలముగాను కనబడునట్లుగా, మనము ప్రత్యేకింపబడి, అపవిత్రమైనదానిని ముట్టకుండ యుండవలెనని హెచ్చరింపబడుచున్నాము. [ II కొరింది 6:16-18]

7. కానాను దేశమును మోషే ఎచ్చటనుండి చూచెను? అందులో ప్రవేశించుటకు అతనికి ఎందుకు అనుమతి ఇవ్వబడలేదు?

   మోషే అబారీము పర్వతమందున్న 'సెబా కొండ' ఎక్కి కానానును చూచెను. అతడు మెరీబా నీళ్లయొద్ద దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసినందున కానాను దేశములో ప్రవేశించుటకు అనుమతి ఇవ్వబడలేదు. [ద్వితి 32:49,50,52]

8. నిత్యమైన రాజ్యములో ప్రవేశించుటకు మనము ఏమి చేయవలెను?

   దేవునియొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మనకు సమృద్ధిగా అనుగ్రహింపబడునట్లుగా మన పిలుపును ఏర్పాటును మనము నిశ్చయము చేసికొనవలెను. II పేతు 1:10,11]

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. దేవుడు ఇశ్రాయేలీయుల మధ్య తాపకరములైన సర్పములను ఎందుకు పంపెను? తాపకరమైన సర్పములు కరచినవారు ఏ విధముగా స్వస్థతనొందిరి? దీని నుండి మనము గ్రహించునట్టి ఆత్మీయ భావమేమి?

ఇశ్రాయేలీయులు హోరు కొండనుండి ప్రయాణము చేసిరి. ఎదోము రాజు తమ దేశములోబడి వారు దాటిపోవుటకు అనుమతించనందువలన, ఎదోము దేశము చుట్టి పోవలసివచ్చెను. మార్గాయసముచేత జనులు ప్రాణము సొమ్మసిల్లి సణిగిరి. దేవుడు తాపకరమైన సర్పములనువారి మధ్యలో పంపెను. అవి అనేకులను కరువగా వారు చనిపోయిరి. జనులు పశ్చాత్తాపపడి నందున మోషే వారికొరకు ప్రార్థన చేసెను. యెహోవాయొక్క ఆలోచన ప్రకారముగానే మోషే ఒక ఇత్తడి సర్పమును పైకెత్తగా జనులు దానిని నిదానించి చూచి స్వస్థతపొందిరి [సంఖ్యా 21:4-9].

అదే విధముగా, సిలువమీద ఎత్తబడిన యేసును నిదానించి చూచి, ఆయనను విశ్వసించు ప్రతి వాడును నశింపక నిత్య జీవము పొందును [యోహాను 3:14,15].

2. ఇశ్రాయేలీయులను బిలాము ఎందుకు శపించలేకపోయెను? కారణమేమి? ఇశ్రాయేలీయులు ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడుకొని, ఒంటరిగా నివసించు జనముగా కనబడునంత వరకు వారికున్న శ్రేష్టత ఏమి?

బిలాము, ఇశ్రాయేలీయులను శపించుటకు మోయాబు రాజైన బాలాకు చేత, కూలికి ఒడబడి పిలిపించబడినప్పటికిని, అతడు ఆ విధముగా చేయలేక పోయెను. ఎందుకనగా:-

i. ఇశ్రాయేలీయులు ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడుకొని, జనులలో లెక్కింపబడక, ఒంటరిగా నివసించు జనముగా కనబడిరి [సంఖ్యా 8:9].

ii. వారు ఏ దోషమును, ఏ వంకరితనములేని జనులుగా కనబడిరి [సంఖ్యా 23:21]. ఇశ్రాయేలీయులు ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడుకొనినందున :-

i. రాజుయొక్క జయధ్వని వారిలో ఉండెను.[సంఖ్యా :21].

ii. గురుపోతు వేగము [బలము] వంటి వేగము వారికి ఉండెను.[సంఖ్యా 23:22]

iii. వారికి విరోధముగా ఎటువంటి మంత్రముగాని, శకునముగాని ఉండజాలక పోయెను. [సంఖ్యా 23:23].

iv. వారు దేవునికి రమ్యమైన నివాసస్తలములుగా కనబడిరి. [సంఖ్యా24:5]

V. **<u>వివరించి వ్రాయుము</u>**:

1. మోయాబు మైదానములలో ఇశ్రాయేలీయుల ప్రయాణమందు జరిగిన సంభవములను, దానిని బట్టి మనము తెలిసికొను ఆత్మీయ అర్ధములను వివరించుము.

[a]. i. ఇశ్రాయేలీయులు మోయాబు మైదానములకు వచ్చినప్పుడు వారు ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడుకొని, జనములలో లెక్కింపబడక ఒంటరిగా నివసించు జనముగా కనబడునంతవరకు దేవుడు వారితో ఉండెను. [సంఖ్యా 23:9]

ii. వారు ఏ దోషమును, ఏ వంకరితనములేని జనులుగా కనబడిరి. [సంఖ్యా 23:21]

iii. రాజుయొక్క జయధ్వని వారిలో ఉండెను. [సంఖ్యా 23:21]

iv. గురుపోతు వేగము [బలము] వంటి వేగము వారికి ఉండెను. [సంఖ్యా 23:22]

v. వారికి విరోధముగా ఎట్టి మంత్రముగాని, శకునముగాని ఉండజాలకపోయెను. [సంఖ్యా 23:23]

ఈ విధముగా వారు దేవుని రమ్యమైన నివాస స్థానములుగా కనబడిరి. [సంఖ్యా 24:5,6].

[b] ఇశ్రాయేలీయులను శపించుటకు మోయాబు రాజైన బాలాకుచేత, కూలికి ఒడబడి బిలామును పిలిపించెను. అయినను అతడు ఆ విధముగా చేయలేక పోయెను. ఎందుకనగా, వారు ప్రత్యేకింపబడిన జీవితమును కాపాడు కొని, జనములలో లెక్కింపబడక, ఏ దోషము ఏ వంకరితనములేని జనులుగా కనబడిరి. అందుచేత బిలాము, విగ్రహములకు బలియిచ్చినవాటిని తిను నట్లును, జారత్వము చేయునట్లును, ఇశ్రాయేలీయులకు ఉరియొడ్డుమని బాలాకునకు నేర్పించెను [సంఖ్యా 25:1,2]. ఈ విషయములో వారు తమ్మును

కాపాడుకొననందువలన దేవుని శాపము తమ మీదికి తామే రప్పించుకొనిరి. దీనినిబట్టి, దేవుడు మన దేవుడుగాను, మనము ఆయన ప్రజలముగాను కనబడునట్లుగా, మనము ప్రత్యేకముగా ఉండి, అపవిత్రమైన దానినిముట్టకుండ యుండవలెనని హెచ్చరించబడుచున్నాము.[ II కొరింథీ 6:16-18]

[c] మోషే , అబారీము పర్వతమందున్న నెబో కొండవరకు వెళ్లెను. అయిన ప్పటికిని అతడు మెరీబా నీళ్లయొద్ద దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసి నందున, కానాను దేశములో ప్రవేశించుటకు అనుమతి ఇవ్వబడక, అచ్చట నుండి దేశమును చూచుటకు మాత్రమే మోషేకు అనుమతించబడెను [ద్వితి 32:48-50,52].

దేవునియొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మనకు సమృద్ధిగా అనుగ్ర హింపబడునట్లుగా, మన పిలుపును ఏర్పాటును మనము నిశ్చయము చేసుకొనవలెను. [II పేతు1:10,11]

VI. **నీతిబోధ** :-విశ్వాసముచేతను, ఓర్పుచేతను వాగ్దానములను స్వతంత్రించుకొనువారిని మనము వెంబడించువారముగాయుండి, భయముతోను వణుకుతోను మన సొంత రక్షణనను కాపాడుకొనుచు, తుదమట్టుకు అదే ఆసక్తిని కనుపరచవలెను.

\- - - - - -

Standard - 9 పాఠము - 7

## ఇశ్రాయేలీయుల ప్రయాణము [భాగము - VII]

### [ యోర్ధానును దాటుట ]

I. **కంఠత వాక్యము**:

**యిర్మీయా** 12:5:- నీవు పాదచారులతో పెరుగెత్తగా, వారు నిన్ను అలయగొట్టిరి గదా? నీవు రౌతులతో ఏలాగు పోరాడుదువు? నెమ్మదిగల స్థలమున నీవు క్షేమముగా ఉన్నావుగదా? యోర్ధాను ప్రవాహముగా వచ్చునప్పుడు నీవేమి చేయుదువు?

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. యోర్ధానును దాటుట దేనిని చూపుచున్నది?

   యోర్ధానును దాటుట అనునది, క్రీస్తు యొక్క మరణవిషయములో సమానానుభవముగలవారమై, ఆయన యొక్క శ్రమలలో పాలివారమగుట ఎట్టిదో యెరుగుటను చూపుచున్నది. [ఫిలిప్పీ 3:10,11]

2. నిబంధన మందసము మోయు యాజకులు ఎవరికి ఛాయగా ఉన్నారు?

   ప్రతిష్ఠగల దేవుని సేవకులకు ఛాయగా ఉన్నారు. [సిలబస్]

3. యోర్ధానులో నాటబడిన రాళ్లు ఎన్ని?

   పండ్రెండు [యెహోషువా 4:9].

4. గిల్గాలులో నాటబడిన రాళ్లు ఎన్ని?

   పండ్రెండు [యెహోషువా 4:20]

5. గిల్గాలులో నాటబడిన రాళ్లు ఎచ్చటనుండి తీయబడెను?

యోర్ధానులో యాజకుల కాళ్లు స్థిరముగా నిలిచిన చోటనుండి తీయబడెను.[యెహో 4:20]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబు వ్రాయుము**:

1. ఎర్ర సముద్రము నీళ్లు విభజింపబడుట, యోర్ధాను నీళ్లు విభజింపబడుటకు గల వ్యత్యాసమేమి?

   ఎర్ర సముద్రము రెండుగా విభజింపబడుట యనునది, యొర్ధానును విభజించుటనుండి భిన్నమైనది. ఎర్ర సముద్రము నీళ్లు వారి కుడి యెడమ ప్రక్కలను వారికి గోడవలె ఉండెను [నిర్గమ 14:22]. యోర్ధానునదాటునప్పుడు నిబంధన మందసము మోయు యాజకులు నీళ్లలో కాళ్లు పెట్టిన వెంటనే, పైనుండి పారు నీళ్లు ఏకరాసిగా నిలిచెను. మరియొకపైపు లవణ సముద్రము నకు పారు నీళ్లు బొత్తిగా ఆపబడెను, [యెహో 3:15,16]

2. యోర్ధాను యొక్క పైనుండి పారు నీళ్లు ఏకరాశిగా నిలిచెను. ఇది దేనిని బయలుపరచుచున్నది?

   మన జీవిత ప్రయాణాంతమున మనకు సంభవించబోవు శోధనలు ఏకరాశిగా నిలిచిన నీళ్లవలె కఠినమైనవిగాను గొప్పవిగాను కనబడునదిగా బయలుపరచుచున్నది. [సిలబస్]

3. యోర్ధానులో నాటబడిన రాళ్లు దేనిని చూపుచున్నది?

   యోర్ధానులో నాటబడిన రాళ్లు మనకు రాబోవు శోధనలు లేక శ్రమలు ఏవైనను సరే అపోస్తులుల ప్రతిష్టగల సేవకులయొక్క సహాయముతో సత్యముకొరకు స్థిరముగా నిలుచుటకై మన తీర్మానమును చూపుచున్నది. [యెహో 4:9]

4. గిల్గాలులో నాటబడిన రాళ్లు దేనిని ఛూపుచున్నది?

ఈ రాళ్లు మన ప్రాణములనుమనకెంత మాత్రమును ప్రియమైనవిగా యెంచుకొనక, మన శోధనలను సహించి, జయవీరులుగా బయల్పడుటను చూపుచున్నది. [యెహో 4:20]

5. ప్రతిష్టచేయబడిన దేవుని సేవకులయొక్క పరిచర్య ఎందుకు అవసరమై యున్నది?

క్రీస్తుయొక్క శ్రమలలో పాలుపొందుటకు పిలువబడిన సంఘము, అట్టి శ్రమలు, అగ్నివంటి శోధనలు మొదలైనవాటిద్వారా వెళ్లునప్పుడు, అది నాశనము కాకుండునట్లు సత్యమును ఎత్తిపట్టుకొని నిలిచియుండు ప్రతిష్టచేయ బడిన దేవుని సేవకులయొక్క పరిచర్య అవసరమైయున్నది. [సిలబస్]

IV. **క్లుప్తముగా జవాబు వ్రాయుము**:

1. నిబంధన మందసము మోయు యాజకులు ఎవరిని సూచించుచున్నారు? క్రొత్త నిబంధన సంఘములో వారి సేవ ఏమి?

నిబంధన మందసము మోయు యాజకులు తమకు ఒక్కసారే అప్ప గింపబడిన సత్యము నిమిత్తము పోరాడుచున్న ప్రతిష్టగల దేవుని సేవకులను సూచించుచున్నారు. మన జీవిత ప్రయాణాంతమున మనకు సంభవించబోవు శోధనలు ఏకరాసిగా నిలిచిన నీళ్లవలె కఠినమైనవిగాను, గొప్పవిగాను కనబడును. క్రీస్తుయొక్క శ్రమలలో పాలుపొందుటకు పిలువబడిన సంఘము, అట్టి శ్రమలు, అగ్నివంటి శోధనలు మొదలైనవాటిద్వారా వెళ్లునప్పుడు, అది నాశనము కాకుండునట్లు సత్యమును ఎత్తిపట్టుకొని నిలిచియుండు ప్రతిష్టచేయ బడిన దేవుని సేవకులుగా, క్రొత్తనిభందన సంఘములో వారు సేవచేయు చున్నారు. [సిలబస్]

V. **వివరించి వ్రాయుము**:

1. యొర్దానులో నాటబడిన పండ్రెండు రాళ్లు, యోర్దానునుండి తీయబడి గిల్గాలులో నాటబడిన పండ్రెండు రాళ్లు బయల్పరచు సత్యమేమి?

యాజకుల కాళ్లు యొర్ధాను నడుమ నిలిచిన చోట యెహోషువ మరి పండ్రెండు రాళ్లను నిలువబెట్టించెను [యెహో 4:9]. యాజకులు నదిలోనుండి ఒడ్డుకు వచ్చిన వెంటనే, నీళ్లువాటి వోటికి ఎప్పటివలెనే మరల ఆ రాళ్లమీదను పొర్లిపారుటకు ఆరంభించెను. ఈ రాళ్లు నేట వరకు ఉన్నట్లుగచెప్పబడుచున్నది. ఈ రాళ్లు పరిశోధనలు లేక శ్రమలు ఏవైనను సరె అపోస్తులుల ప్రతిష్టగల సేవకులయొక్క సహాయముతో సత్యముకొరకు స్థిరముగా నిలుచుటకై మన తీర్మానమును చూపుచున్నది. ఇశ్రాయేలీయులు యోర్దానును దాటిన తరు వాత, యోర్దానులో యాజకుల కాళ్లు స్థిరముగా నిలిచిన చోటినుండి పండ్రెండు రాళ్లను తీసి, వాటిని అద్దరికి తెచ్చి గిల్గాలులో నిలువ బెట్టుడని యెహోషువ ఆజ్ఞాపింపెను. [యెహో 4:20]. ఈ రాళ్లు, మన ప్రాణములను మనకెంత మాత్రమును ప్రియముగా ఎంచుకొనక, మనము శోధనలను సహించి, జయ వీరులముగా బయల్పడుటను చూపుచున్నది. ఈ రాళ్లు, ఇశ్రాయేలీయులకు దేవుడు యోర్ధాను నీళ్లయొద్ద చేసినదానికి జ్ఞాపకార్ధముగా నున్నవి. సమస్తమును జయించి, మన స్వాస్థ్యమును పొందుటకొరకు వెళ్లు చున్న మనము, శోధనల మధ్యలో ఏ విధముగా విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడబడుచున్నామనుటను జ్ఞాపకము చేసికొనవలెను [ I పేతురు 1:5].

VI. **నీతిబోధ** :- మనము ఎల్లప్పుడును, సత్యముకొరకు పోరాడుచున్న దేవుని సేవకులతో కలసి నిలువబడి, మన మార్గములో వచ్చు శోధనలను యెదుర్కొనుటకు సిద్ధముగా యుండీ, వాటిని జయించవలెను.

Standard - 9 పాఠము - 8.

## అపో. పౌలుయొక్క మూడవ సువార్త ప్రయాణము

[అపొ. 18:22; - 21:17]

I. **కంఠత వాక్యము:**

అపొస్తలుల కార్యములు 20:24:- అయితే దేవుని కృపాసువార్తనుగూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగును, నేను ప్రభుపైన యేసువలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నా కెంతమాత్రము ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు.

II. **ఒకటి రేండు మాటలతో జవాబులు వ్రాయుము:**

1. పరి. పౌలు ఎచ్చటనుండి ఎప్పుడు తన మూడవ సువార్త ప్రయాణమును ప్రారంభించెను?

క్రీ. శ. 54 లో అంతియొకయనుండి ప్రారంభించెను. [అపొ. 18:22]

2. పరి . పౌలు తన మూడవ సువార్త ప్రయాణమమందు ఎవరిని తనతో వెంటబెట్టుకొని వెళ్లెను?

తిమోతిని, తీతును వెంటబెట్టుకొని వెళ్లెను. [సిలబస్]

3. విద్వాంసుడును లేఖమునలయందు ప్రవీణుడుడైనవాడు ఎవడు? అతడు ఏ పట్టణస్థుడు?

అపొల్లో. అతడు అలెక్సంద్రివాడైన యూదుడు. [అపో 24]

3. ఆత్మ యందు తీవ్రతపడి, యేసును గూర్చిన సంగతులు వివరముగా చెప్పి బోధించుచున్నవాడు ఎవడు?

అపొల్లో అను యూదుడు, [అపొ, 18:25]

5. అపొల్లోను చేర్చుకొని, దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచినదెవరు?

ప్రిస్కిల్ల అకుల [అపొ 18:26]

6. అకయ దేశములో కృపచేత విస్వసించినవారికి చాల సహాయము చేసినదెవరు?

అపొల్లో [అపొ 18:27]

7. పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పినవారు ఎవరు?

ఎఫేసులోయున్న శిష్యులు [అపో 19:2].

8. పరి . పౌలు మూడవ సువార్త ప్రయాణములో ఎఫేసు పట్టణమందు ఎంతమంది బాప్తీస్మము పొందిరి?

పండ్రెండుమంది [అపొ 19:5,7].

9. పరి . పౌలు చేతులుంచినప్పుడు పరిశుద్ధాత్మ పొందినవారు ఎవరు?

ఎఫేసులోయున్న శిష్యులు [అపొ 19:6].

10. పరి. పౌలు తన మూడవ సువార్త ప్రయాణమందు ఎచ్చట ఎన్ని సంవత్సరములు ప్రభువు వాక్యము బోధించెను?

ఎఫేసులో తురన్ను అను పాఠశాలలో రెండేండ్లవరకు ప్రభువు వాక్యమును బోధించెను. [అపొ 19:9,10]

11. దయ్యములు పట్టినవారిమీద ప్రభువైన యేసు నామమును ఉచ్చరించుటకు పూనుకొనినదెవరు?

దేశసంచారులును మాంత్రికులునైన కొందరు యూదులు [అపొ 19:13].

12. దయ్యము పట్టినవానిపై యేసుని నామము ఉచ్చరించుటకు పూనుకొని దిగంబరులై గాయపడి పారిపోయినవారు ఎవరు?

యూదుడైన స్కెవయను, ఒక ప్రధానయాజకుని కుమారులు ఏడుగురు [అపొ.19:13-16]

13. ఎఫేసులో పరి. పౌలు శిష్యులకు విరోధముగా లేచి గలిబిలి కలుగజేసినవాడు ఎవరు ?

దేమేత్రియను ఒక కంసాలి [అపొ 19:23,24].

14. పరి. పౌలుకు నేల మార్గముగా సహాయమునకు వచ్చిన మాసిదోనియవారు ఎవరు?

గాయియును, అరిస్తర్కును [అపొ 19:29].

15. పౌలు, లూకా ఎచ్చట ఉండి పులియని రొట్టెల పండుగను ఆచరించిరి?

ఫిలిప్పీ పట్టణములో [సిలబస్].

16. ఏ పట్టణములోనుండగా పౌలు అర్ధరాత్రి వరకు ప్రసంగించెను?

త్రోయ [అపొ 20:6,7].

17. గాఢ నిద్రచేత మూడవ అంతస్తునుండి క్రిందపడిపోయిన వాడు ఎవడు?అతనిని ప్రాణముతో లేపినదెవరు?

ఐతుకు. అతనిని ప్రాణముతో లేపినది పౌలు [అపొ 20:9,10].

18. పరి. పౌలును యెరుషలేముకు వెళ్లవద్దని ఆత్మయొక్క ప్రేరేపనచేత ఎప్పినవారు ఎవరు?

తూరు పట్టణములోయున్న శిష్యులు [అపొ 21:3,4].

19. ఏ పట్టణమందు పౌలు, శిష్యులయొక్క భార్యతోను, పిల్లలతోను సముద్రతీరమున మోకాళ్లూని ప్రార్థించెను?

తూరు పట్టణములో [అపొ 21:5].

20. కైసరయ పట్టణమందు పౌలుతోనున్నవారు ఎవరి యింటిలోనుండిరి?

సువార్తికుడైన ఫిలిప్పు యింట ఉండిరి [అపొ 21:8].

21. ప్రవచించువారైన కన్యకలుగాయున్న నలుగురు కుమార్తెలు ఎవరికుండిరి?

సువార్తికుడైన ఫిలిప్పుకు [అపొ 21:9].

22. యెరుషలేములో పౌలు అనుభవించబోవు శ్రమలను గురించి కైసరయలో ప్రవచనము చెప్పినదెవరు?

అగబు అను ప్రవక్త [అపొ 21 : 10, 11]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. గలతీయ , ఫ్రుగియ అను దేశములలో అపొ. పౌలు చేసిన సేవ ఏమి?

పరి. పౌలు శిష్యులను స్థిరపరచెను. అతడు ప్రతి వారమున బీదవిశ్వాసుల కొరకు చందా పోగుచేయు పద్ధతిని నియమించెనని మనము I కొరింధీయులకు 16:1-3 నుండి తెలుసుకొనుచున్నాము. [అపొ 18:23], [సిలబస్]

2. అపొ . పౌలు ఎఫేసులోనున్న శిష్యులు పరిశుద్ధాత్మను పొందుటకు ఏమి చేసెను?

 అపొల్లో మూలముగా మారుమనస్సు విషయమైన యోహాను బాప్తీస్మ మును పొందిన కొందరు శిష్యులకు పౌలు మరల బాప్తీస్మము ఇచ్చెను. బాప్తీస్మము పొందినవారు పరిశుద్ధాత్మను పొందిరి. [అపొ 19:1-6].

3. ఎఫేసునందు పౌలు మూలముగా దేవుడు చేసిన విశేషమైన అద్బుతములు ఏవి?

 పౌలుయొక్క శరీరమునకు తగిలిన చేతిగుడ్డలైనను నడికట్లైనను రోగుల యొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను. దయ్యములు[దురాత్మలు] వారిని విడిచి పారిపోయెను [అపొ 19:11,12].

4. తన వృత్తియందు లక్ష్యము తప్పిపోవునంత అపాయము వచ్చినందున దేమేత్రియను కంసాలి పౌలుమీద మోపిన నేరమేమి?

 పౌలు అనువాడు, చేతులతో ఛేయబడినవి దేవతలు కావని , ఎఫేసులో మాత్రముకాదు దాదాపు ఆసియయందంతట బహు జనమును ఒప్పించి, త్రిప్పియున్న సంగతి మీరు చూచుయు వినియు యున్నారు అని పౌలు మీద నేరము మోపెను [అపొ 19:26].

5. పౌలు గ్రీసు దేశములో ఎన్ని నెలలు సంచరించెను? ఆయన ఎందుకు సిరియ వెళ్లవలెననియుండగా వెళ్లకపోయెను?

 పౌలు గ్రీసు దేశములో మూడు నెలలు సంచరించెను. యూదులు ఆయనకు విరోధముగా కుట్ర చేయుచున్నందున ఆయన సిరియకు వెళ్లలేక పోయెను. [అపో 20:2,3,6]

6. పరి. పౌలుయొక్క మూడవ సువార్త ప్రయాణములో గ్రీసు దేశమునుండి ఆసియా వరకు నేల మార్గముగా వచ్చినవారు ఎవరు?

సోపత్రును, అరిస్తర్కును, సెకుందును, గాయియును, తిమోతియును, తుకికును, త్రోఫీమును గ్రీసు దేశమునుండి ఆసియా వరకు నేల మార్గమున వచ్చిరి. [అపొ 20:4]

7. దేవుడు త్రోయ పట్టణములో చేసిన అద్భుతములు ఏమి?

ఆదివారమున శిష్యులు రొట్టె విరుచుటకు కూడినప్పుడు, పౌలు వారికి ప్రసంగించెను. ఐతుకు అను నొక యౌవనుడు గాడ నిద్రపోయి, మూడవ అంతస్తునుండి క్రిందపడి చనిపోయెను. పౌలు ప్రార్థించి అతనిని ప్రాణముతో లేపెను. [అపొ 20:7-12]

8. పరి . పౌలు తన మూడవ సువార్త ప్రయాణములో యెరుషలేములో నుండవలెనని ఎందుకు త్వరపెడెను?

పౌలు పెంతెకొస్తు పండుగ దినమున యెరుషలేములో నుండవలెనని త్వరపడెను.

9. కైసరయ పట్టణములోనున్న ప్రవక్త ఎవరు? ఆయన చెప్పిన ప్రవచనము ఏమి?

కైసరయ పట్టణములోనున్న ప్రవక్త అగబు. పౌలు నడికట్టు తీసుకొని, తన చేతులు కాళ్లను కట్టుకొని, యెరుషలేములోనున్న యూదులచేత పౌలు అనుభవింపబోవు శ్రమలను గూర్చి ప్రవచించెను. [అపొ 21:10,11]

10. అపోస్తలుడైన పౌలును యెరుషలేముకు వెళ్లవద్దని బతిమాలుకొనినవారు ఎవరు? వారికి పౌలు ఉచ్చిన ప్రత్యుత్తరమేమి?

లూకాయు ఇతర శిష్యులు బతిమాలుకొనిరి. పౌలు వారితో ‘మీరు

ఏడ్చి నా గుండె బద్దలు చేసెదరేల? నేనైతే ప్రభువైన యేసు నామము నిమి
త్తము యెరుషలేములో బంధింపబడుట మాత్రమేగాక చనిపోవుటకును
సిద్ధముగా యున్నానని చెప్పెను'. [అపొ 21:12,13]

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. అపొల్లోయను శిష్యుని గురించి వ్రాయుము.

అపొల్లో అను యూదుడు అలెక్సెంద్రియలో పుట్టెను. అతడు విద్వాంసుడును లేఖనములయందు ప్రవీణుడునై యుండెను. అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది తన ఆత్మయందు తీవ్రతపడి, యోహాను బాప్తిస్మము మాత్రమే తీసుకొనినవాడైనను,యేసును గూర్చిన సంగతులు వివరముగా చెప్పి బోధించుచు, సమాజమందిరములో ధైర్యముగా మాటలాడనారంబించెను. ప్రిస్కిల్ల అకులయు విని, అతని చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచిరి. తరువాత అతడు అకయకు పోదలసినప్పుడు అతనిని చేర్చుకొనవలెనని సహోదరులు ప్రోత్సాహపరచుచు అక్కడి శిష్యులకు వ్రాసిరి. అతడక్కడికి వచ్చి కృపచేత విశ్వసించినవారికి చాల సహాయము చేసెను. యేసే క్రీస్తుయని లేఖనముల ద్వారా అతడు దృష్టాంత పరచి, యూదుల వాదమును బహిరంగముగాను గట్టిగాను ఖండించుచు వచ్చెను. [అపొ 18:24-28]

2. పౌలు , ఎఫేసులో సేవచేయు దినములయందు, ప్రభువైన యేసు నామము ఏ విధముగా ఘనపరచబడెను?

ఎఫేసు పట్టణములో దేవుడు పౌలుచేత విశేషమైన అద్భుతములను చేయించెను. పౌలు శరీరమునకు తగిలిన చేతిగుడ్డలైనను నడికట్లైనను రోగుల యొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను. దయ్యములుకూడ వదలి పోయెను. అప్పుడు దేశసంచారులును మాంత్రికులునైన కొందరు యూదులు - పౌలు ప్రకటించు యేసుతోడు మిమ్మును ఉచ్చాటన [మంత్రించుట]

చేయుచున్నానను మాట చెప్పి, దయ్యములు పట్టినవారిమీద ప్రభువైన యేసు నామమును ఉచ్చరించుటకు పూనుకొనిరి. యూదుడైన స్కెవయను ఒక ప్రధాన యాజకుని కుమారులు ఏడుగురు ఆలాగు చేయుచుండిరి. అందున ఆ దయ్యము నేను యేసును గుర్తెరుగుదును. పౌలునుకూడా గుర్తెరుగుదును. గాని మీరెవరని అడుగగా, ఆ దయ్యము పట్టినవాడు ఎగిరి, వారిమీదపడి, వారిలో ఇద్దరిని లొంగదీసి గెలిసెను. అందుచేత వారు దిగంబరులై గాయము తగిలి ఆ యింటనుండి పారిపోయిరి.

ఈ సంగతి ఎఫేసులో కాపురమున్న సమస్తమైన యూదులకును గ్రీసు దేశస్థులకును తెలియవచ్చినప్పుడు వారికందరికి భయముకలిగెను. గనుక ప్రభువైన యేసు నామము ఘనపరచబడెను. [అపొ 19:11-17]

3. అపొ . పౌలు మరియు అతని సహచరులు బసచేసిన స్థలములను వరుస క్రమముగా వ్రాయుము.

| | | |
|---|---|---|
| 1. అంతియొకయ | 2. గలతీయ, ప్రుగియ | 3. ఎఫేసు |
| 4. మాసిదోనియ | 5. గ్రీసు | 6. ఫిలిప్పీ |
| 7. త్రోయ | 8. అస్సు | 9. మితులేనే |
| 10. త్రోగిల్లియం | 11. మిలేతు | 12. పతర |
| 13. తూరు | 14. తొలెమాయి | 15. కైసర |
| 16. యెరుషలేము | | |

## V. <u>వివరించి వ్రాయుము</u>:

1. పరి. పౌలు తన మూడవ సువార్త ప్రయాణమందు ఎటువంటి పరిస్థితులలోను, శ్రమలయందును, సంతోషముగా సహించి, దేవుని చిత్తము చేయుటకు తాను సిద్ధముగా నుండిన దానిని గురించి ఎఫేసు పెద్దలతో చెప్పినది ఏమి?

పరి. పౌలు ఎఫేసులోని పెద్దలతో - నేను ఆసియాలో కాలుపెట్టిన దినమునుండి, ఎల్లకాలము మీ మధ్య ఏలాగు నడచుకొంటినో మీరే ఎరుగుదురు. యూదుల కుట్ర వలన నాకు శోధనలు సంభవించినను, కన్నీళ్లు విడుచుచు పూర్ణమైన వినయభావముతో నేనేలాగు ప్రభువును సేవించుచుంటినో మీకే తెలియును.

మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు, బోధించుచు. దేవుని యెదుట మారుమనస్సు పొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచవలెనని, యూదులకును గ్రీసుదేశస్థులకును ఏలాగు సాక్ష్యమిచ్చుచుంటినో ఇదంతయు మీకు తెలియును. ఇదిగో నేనిప్పుడు ఆత్మయందు బంధింపబడినవాడనై యెరుషలేముకు వెళ్లుచున్నాను. అక్కడ నాకు ఏమేమి సంభవించునో నాకు తెలియదు గాని, బంధకములును శ్రమలును నాకొరకు కాచుకొనియున్నవని పరిశుద్ధాత్మ ప్రతి పట్టణములోను నాకు సాక్ష్యమిచ్చుచున్నాడని నాకు తెలియును.

అయితే దేవుని కృపాసువార్తనుగూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగును, నేను ప్రభువైన యేసు వలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నా కెంతమాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు. [అపొ 20:18-24]

2. పరి. పౌలు ఎఫేసులోని పెద్దలను పిలిపించి, వారికి చెప్పిన బుద్ధిమాటలు, హెచ్చరికలు ఏమి?

పరి. పౌలు ఎఫేసులోని సంఘుపు పెద్దలను పిలిపించి వారితో - దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొనిపోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోన బయలు దేరుదురు. కావున నేను మూడు సంవత్సరములు రాత్రింబగళ్లు కన్నీళ్లు విడుచుచు ప్రతి మనుష్యునికి మానక బుద్ధి చెప్పితినని మీరు జ్ఞాపకము చేసుకొని మెలుకువగా ఉండుడి.

ఇప్పుడు దేవునికిని ఆయన కృపావాక్యమునకును మిమ్ము్మను అప్పగించుకొను చున్నాను. ఆయన మీకు క్షేమాభివృద్ధి కలుగజేయుటకును, పరిశుద్ధపరచబడిన వారందరిలో స్వాస్థ్యమును గ్రహించుటకును శక్తిమంతుడు. ఎవని వెండినైనను, బంగారు నైనను, వస్త్రములనైనను నేను ఆశింపలేదు. నా అవసరముల నిమిత్తమును నాతో ఉన్నవారి నిమిత్తమును ఈ నా చేతులు కష్టపడినవని మీకే తెల్లియును. మీరుఈలాగు ప్రయాసపడి బలహీనులను సంరక్షింపవలెననియు, పుచ్చుకొనుటకంటే ఇచ్చుట ధన్యము. అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొనవలెననియు అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని చెప్పెను. [అపొ 20:28-35]

3. ఎఫేసు పట్టణములో పరి. పౌలు చేసిన సేవను గురించి వ్రాయుము. [లేక] ఎఫేసులో దేవుని వాక్యము ఏవిధముగా ప్రభావముతో ప్రభలమై వ్యాపించెనో వ్రాయుము.

   ఎఫేసు పట్టణములో అపొల్లో మూలముగా మారుమనస్సు విషయమైన యోహాను బాప్తీస్మము పొందిన కొందరు శిష్యులకు పౌలు మరల బాప్తీస్మము ఇచ్చెను. బాప్తీస్మము పొందినవారు పరిశుద్ధాత్మ పొందిరి. పౌలు సమాజమంది రములో ప్రవేశించి మూడు నెలలు ధైర్యముగా ప్రసంగించి,  తరువాత రెండేండ్ల వరకు తురన్న అను ఒకని పాఠశాలలో ప్రభువు వాక్యము బోధించెను [అపొ 19:1-10].

మరియు దేవుడు పౌలు చేత విశేషమైన అద్భుతములు చేయించెను. అతని శరీరమునకు తగిలిన చేతిగుడ్డలైనను నడికట్లయినను రోగులయొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను. దయ్యములుకూడ వదలిపోయెను. అప్పుడు దేశసంచారులును మాంత్రికులునైన కొందరు యూదులు, పౌలు ప్రకటించు యేసుతోడు మిమ్మును ఉచ్చాటన [మంత్రించుట] చేయు చున్నానను మాటచెప్పి, దయ్యములు పట్టినవారి మీద ప్రభువైన యేసు నామమున ఉచ్చరించుటకు పూనుకొనిరి.

యూదుడైన స్కెవయను ఒక ప్రధాన యాజకుని కుమారులు ఏడుగురు ఆలాగు చేయుచుండిరి. అందుకు ఆ దయ్యము నేను యేసునుగుర్తెరుగుదును, పౌలునుకూడా యెరుగుదును, గాని మీరెవరని అడుగగా, ఆ దయ్యము పట్టిన వాడు ఎగిరి వారిమీద పడి, వారిలో ఇద్దరిని లొంగదీసి గెలిచెను. అందుచేత వారు దిగంబరులై గాయము తగిలి ఆ ఇంటనుండి పారిపోయిరి.

ఈ సంగతి ఎఫేసులో కాపురమున్న సమస్తమైన యూదులకును గ్రీసుదేశస్తులకును తెలియవచ్చినప్పుడు వారందరికి భయముకలిగెను గనుక ప్రభువైన యేసు నామము ఘనపరచబడెను. విశ్వసించినవారు అనేకులు వచ్చి , తాము చేసినవాటిని తెలియజేసి ఒప్పుకొనిరి. మరియు మాంత్రిక విధ్య అభ్యసించినవారు అనేకులు తమ పుస్తకములను తెచ్చి, అందరి యెదుట వాటిని కాల్చివేసిరి. వారు లెక్కచూడగా వాటి వెల యాబదివేల వెండి రూకలాయెను. ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రభలమైవ్యాపించెను. [అపొ 19:11-20]

ఆకరిగా, అర్తెమిదేవియను అక్కడయున్న దేవతకు వెండి గుళ్లను చేయించు దేమేత్రియను కంసాలి వారికి విరోధముగా లేచి గలిబిలి

కలుగజేసెను. పట్టణపు కరణము సమూహమును సముదాయించి సమాధానము కలుగ జేసెను.[అపొ 19:23-41]

VI. **నీతిబోధ:-** ప్రభువుకు సేవచేయుటకు బయలుదేరు ఒక మనుష్యుడు, ప్రభువు కొరకు ఎటువంటి పరిస్థితినైనను యెదుర్కొనుటకు సిద్ధముగా యుండవలెను. కొన్ని సమయములలో పరిశుద్ధాత్మ చేత నడిపించబడివెళ్లు స్థలములలో కూడ శ్రమలు కలుగవచ్చును. ఆయినప్పటికిని అతడు సంతోషముగా సహించుటకు సిద్ధముగా యుండి, అన్ని పరిస్థితులలోను దేవుని చిత్తము చేయవలెను.

- - - - - - -

Standard - 9 పాఠము - 9

## క్రీస్తుయొక్క రెండవ రాకడ [భాగము - I]

I. **కంఠత వాక్యము**:

**I దెస్సలొనీకయులకు** 5:23,24:- సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచునుగాక. మీ ఆత్మయు జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడునుగాక.

మిమ్మును పిలిచినవాడు నమ్మకమైనవాడు గనుక ఆలాగుచేయును.

II. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. ప్రభువైన యేసు పునరుత్థానుడైన తరువాత ఎన్ని దినముల వరకు తన శిష్యులకు అగపడెను?

   నలువది దినములు కనబడెను. [అపొ 1:3]

2. ప్రభువైన యేసుయొక్క రహస్య రాకడయందు ఎవరిని చేర్చుకొనుటకు ఆయన వచ్చును?

   పెండ్లికుమార్తెను లేక సంపూర్ణపరచబడిన క్రొత్త నిబంధన పరిశుద్ధులను చేర్చుకొనుటకు వచ్చును. [I కొరింథీ 15:51,52; I దెస్స 4::14-18]

3. పరలోకమందు  ఎవరు అత్యధికమైన మహిమగల గుంపువారైయున్నారు?

యేసుక్రీస్తు రహస్య రాకడలో ఎత్తబడువారు పరలోకమందు అత్యధిక మైన మహిమగల గుంపువారై యున్నారు.[సిలబస్]

4. దేవుని యొద్దకును సింహాసనమునొద్దకు ఎత్తబడిన మగశిశువు ఎటువంటిదై యుండును?

సమస్త జనులను ఇనుప దండముతో ఏలనైయున్న యొక మగశిశువుగా యున్నది, [ప్రకటన 12:5]

III. **<u>క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము</u>:**

1. ప్రభువైన  యేసుక్రీస్తుయుక్క రెండవ రాకడ ఎన్ని భాగములు కలిగియున్నది? అవి ఏవి?

ప్రభువైన యేసుక్రీస్తుయొక్క రెండవ రాకడ మూడు విభాగములు కలిగి యున్నది. అదేవనగా:-

1. రహస్య రాకడ  2. కోత  3. బహిరంగ రాకడ [సిలబస్]

2. ప్రభువైన యేసుక్రీస్తు ఎవరికొరకు ప్రత్యక్షమగును?

యేసుక్త్రీస్తు కొరకు ఆకాంక్షతో కనిపెట్టుకొనియుండువారి కొరకు ఆయన ప్రత్యక్షమగును. [హెబ్రీ 9:28]

3. క్రీస్తు ఎట్టువంటి సంఘమునకు శిరస్సుగాయున్నాడు?

సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్తియైయున్న సంఘమునకు శిరస్సుగాయున్నాడు. [ఎఫే 1:23]

4. ప్రభువైన  యేసుక్రీస్తు యొక్క రహస్య రాకడయందు రెప్పపాటులో జరుగు రెండు సంభవములు ఏవి?

యేసు యొక్క రహస్య రాకడయందు, క్రీస్తునందుండి మరణించిన సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు మొదట జీవముతో లేతురు. ఆమీదట సజీవులై నిలిచియుండు సంపూర్ణపరచ బడిన పరిశుద్ధులు రూపాంతరము పొంది, ఈ రెండు గుంపులవారును ఆకాశమందు ఏకముగా సమకూడుదురు. ఈ రెండు సంభవములును ఒక రెప్పపాటులో జరుగును.[Iకొరింధీ15:51,52]

IV. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. రహస్య రాకడయందు ఎయ్యబడు వారికి ఇవ్వబడిన పలు విధములైన పేరులు ఏవి? వాక్యాధారముతో వ్రాయుము.

   1. క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తె [ప్రకటన 21:2]
   2. మహిమగల సంఘము [ఎఫేసీ 5:25-27]
   3. జయించిన మగశిశువు [ప్రకటన 12:5]
   4. పవిత్రురాలైన కన్యక [II కొరింధీ 11:2]
   5. క్రీస్తుయొక్క శరీరము [ఎఫేసీ 1:23]
   6. నూతన యెరుషలేము [హెబ్రీ 12:22; ప్రక 21:2]
   7. సీయోను [హెబ్రీ 12:22;  ప్రక 14:1-5]

V. **వివరించి జవాబులు వ్రాయుము**:

1. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క రహస్య రాకడను గురించి వాక్యాధారముతో వ్రాయుము.

   [1]. యేసు , పెండ్లికుమార్తెను లేక సంపూర్ణపరచబడిన క్రొత్తనిబంధన పరిశుద్ధులనుచేర్చుకొనుటకు వచ్చును [I కొరింధీ 15:51,52; I దెస్స 4:14-18]. I పరిశుద్ధులు భూమి మీద జీవించు దినములయందు ఆయన రాకడ కొరకు కనిపెట్టుకొనువారై యున్నారు. [హెబ్రీ 9:28]

[2]. ఆయన యొక్క రాకడ, జాగరూకులుగా ఉండని వారికి ఆయన రాకడ, ఒక దొంగవచ్చునట్లుగా అకస్మాత్తుగా ఎదురు చూడని సమయములో వచ్చును. [ప్రక 3:3]

[3]. యేసుయొక్క రహస్య రాకడయందు, క్రీస్తునందుండి మరణించిన సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు మొదట జీవముతో లేతురు.

[4]. ఆ మీదట సజీవులై నిలిచియుండు సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు రూపాంతరము పొంది, ఈ రెండు గుంపులవారును ఆకాశమందు ఏకముగా సమకూడుదురు.

[5]. ఈ రెండు సంభవములు ఒక రెప్పపాటున జరుగును. [Iకొరింథీ 15:51,52]

[6]. దేవుని వాక్యములో ఈ రెండు గుంపులవారికి పలువిధములైన పేరులు ఇవ్వబడెను:-

క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె [ప్రక 21:2].

మహిమగల సంఘము [ఎఫేసి 5:25-27].

జయించిన మగశిశువు [ప్రక 12:5].

పవిత్రురాలైన కన్యక [ I కొరింథీ 11:2].

క్రీస్తుయొక్క శరీరము [ఎఫే 1:23].

నూతన యెరుషలేము [హెబ్రీ 12:22; ప్రక 21:2].

సీయోను [హెబ్రీ 12:22; ప్రక 14:1-5]. వీరే అత్యధికమైన మహిమగల గుంపువారై యున్నారు.

7. యేసు ప్రభువుయొక్క ఈ రహస్య రాకడ మత్తయి 24:36-51 లో చెప్పబడియున్నది.

\- - - - - -

## క్రీస్తుయొక్క రెండవ రాకడ [భాగము II]

I. **కంఠత వాక్యము**:

**జెకర్యా** 12:10:- దావీదు సంతతివారిమీదను యెరుషలేము నివాసులమీదను కరుణ నొందించు ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నామీద దృష్టి యుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దు:ఖించునట్లు, తన జ్యేష్ఠపుత్రుని విషయమై దు:ఖించుచు ప్రలాపింతురు.

**మత్తయి** 24:42-44:- కావున ఏ దినమున మీప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలుకువగా ఉండుడి.

ఏ జామున దొంగవచ్చునో యింటి యజమానుకు తెలిసియున్నయెడల అతడు మెలుకువగా ఉండి తన యింటికి కన్నము వేయనీయడని మీరెరుగుదురు.

మీరనుకొనిన గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధముగా ఉండుడి.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. పరలోకమందు యుద్ధము ఎప్పుడు జరుగును?

   యేసుయొక్క రహస్య రాకడకు తరువాత, అనగా, మగశిశువు సింహాసనమునకు కొనిపోబడిన తరువాత పరలోకమందు ఒక యుద్ధము జరుగును. [ప్రక 12:5,7]

2. మిఖాయేలు అతని దూతలు ఎవరితో యుద్ధముచేసి వారిని ఓడించెదరు?

   మిఖాయేలు అతని దూతలు ఘటసర్పముతోను [సాతాను] వాని దూతలతోను యుద్ధముచేసి, వారిని ఓడించెదరు. [ప్రక 12:7-10]

3. భూమిమీద త్రోయబడిన  ఘటసర్పము తన బలమును, తన సింహాసనమును, గొప్ప అధికారమును ఎవరికిచ్చును?

భూమిమీద త్రోయబడిన ఘటసర్పము తన బలమును, తన సింహా సనమును, గొప్ప అధికారమును క్రూరమృగము అనగా క్రీస్తువిరోధి[అంత్యక్రీస్తు] కిచ్చును. [ప్రక 13:1-4]

4. క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] యొక్క పరిపాలన ఎన్ని సంవత్సరములు భూమిమీద చేయును?

   అంత్యక్రీస్తు పరిపాలన భూమిమీద ఏడు సంవత్సరములు జరుగును. [సిలబస్]

5. అంత్యక్రీస్తుయొక్క పరిపాలనలో మొదట మూడున్నర సంవత్సరములు ఎవరికి శ్రమ కలుగును?

   మొదటి మూడున్నర సంవత్సరములు, స్త్రీకి, అనగా విడిచిపెట్టబడిన సంఘమునకు శ్రమ కలుగును. [ప్రక 12:13-17]

6. క్రీస్తువిరోధి రెండవ మూడున్నర సంవత్సరముల పరిపాలనలో ఎవరికి మహా శ్రమ కలుగజేయును?

   క్రీస్తువిరోధి రెండవ మూడున్నర సంవత్సరముల పరిపాలన కాలములో యూదులకు మహా శ్రమ కలుగజేయును.

7. బహిరంగ రాకడయందు యేసు ఏ కొండమీదికి దిగి వచ్చును?

   బహిరంగ రాకడయందు యేసు అందరు చూచునట్లుగా ఒలీవ కొండమీదికి దిగివచ్చును [అపొ 1:9-12; జెకర్యా 12:10-14]

8. క్రీస్తువిరోధి, ప్రభువుతోను ఆయన పరిశుద్ధులతోను యుద్ధము చేయుటకు తన సేనలను ఎచ్చట పోగుచేయును?

   క్రీస్తువిరోధి హెర్ మెగిద్దోననుచోట తన సేనలను పోగుచేయును. [ప్రక 16:16]

9. హెర్ మెగిద్దోను యుద్ధమునకు తరువాత సాతానుకు ఏమి సంభవించును?

   సాతాను వెయ్యి సంవత్సరములు అగాధములో బధింపబడియుండును. [ప్రక 29:2]

10. హెర్  మెగిద్దోను యుద్ధమునకు తరువాత క్రీస్తువిరోధికి అబద్ధప్రవక్తకు ఏమి సంబవించును?

క్రీస్తువిరోధియు అబద్ధప్రవక్త పట్టబడి గంధకముతో మండు అగ్ని గుండములో వేయబడుదురు. [ప్రక 19:20]

11. క్రీస్తు  తన వెయ్యి సంవత్సర పరిపాలనను ఎచ్చట ఎవరితో కూడ ప్రారంభించును?

క్రీస్తు తన పరిశుద్ధులతోకూడ తన వెయ్యి సంవత్సరముల పరిపాలనను భూమిమీద ప్రారంభించును [ప్రక 20:1-4]

III. <u>**ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**</u>:

1. కోత అనగా ఏమి?

శ్రమ కాలపు హతసాక్షులను పోగుచేయుటకు యేసుక్రీస్తు మేఘరూఢుడై వచ్చును.[మత్తయి 24:30,31; ప్రక 7:9-17; 14::14-16] ఇది కోత అని పిలువబడుచున్నది.

2. క్రీస్తువిరోధి విడువబడిన సంఘమునకు ఎందుకు శ్రమ కలుగజేయును? వారు ఏవిధముగా మరణించెదరు?

విడువబడిన సంఘములో అనేకులు యేసుని ఎరుగమని చెప్పుటకును, మృగముయొక్క ముద్ర వేయించుకొనుటకును నిరాకరించి హతసాక్షులుగా మరణించెదరు. [ప్రక 13:7-17]

3. క్రీస్తువిరోధి  పరిపాలనలో మొదటి మూడున్నర సంవత్సరములయొక్క అంతమందు యేసు ఏ విధముగా మేఘముమీద ప్రత్యక్షమగును?

మొదటి మూడున్నర సంవత్సరముల అంతమందు, యేసు తన శిరస్సుమీద సువర్ణ కిరీటమును ధరించుకొనినవాడుగాను, చేతిలో వాడిగల కొడవలిని పట్టుకొనినవాడుగాను, మేఘముమీద ఆశీనుడైయున్నవాడుగాను

ప్రత్యక్షమగును. అప్పుడు, ఆ కాలములో హతసాక్షులుగా మరణించినవారిని సమకూర్చుటకొరకు ఆయన తన దూతలను పంపును
[ప్రక 14:14-16; మత్తయి 24:30,31].

4. 'యాకోబు సంతతివారికి ఆపద తెచ్చు దినము' అనునది ఏమి?

క్రీస్తువిరోధి పరిపాలనయొక్క రెండవ మూడున్నర సంవత్సరముల పరిపాలన కాలములో యూదులకు మహా శ్రమ కలుగును. ఇది యిర్మీయాలో, 'యాకోబు సంతతివారికి ఆపద తెచ్చు దినము' అని చెప్పబడియున్నది.

IV. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u>:

1. యేసుక్రీస్తుయొక్క బహిరంగ రాకడను గురించి వ్రాయుము.

**బహిరంగ రాకడ**:- క్రీస్తువిరోధి పరిపాలనయొక్క రెండవ మూడున్నర సంవత్సరముల పరిపాలన కాలములో యూదులకు మహా శ్రమ కలుగును. ఇది యిర్మీయా 30:7 లో, 'యాకోబు సంతతివారికి ఆపద తెచ్చు దినము' అని చెప్పబడియున్నది. క్రీస్తువిరోధియుక్క శ్రమ నిమిత్తముగా యూదులు తమ మెస్సీయాయొక్క [విమోచన యొక్క] రాకడ కొరకు ప్రలాపముతోను, కన్నీటితోను, ఆకాంక్షతోను కనిపెట్టెదరు. రెండవ మూడున్నర సంవత్సరముల శ్రమలాకాలముయొక్క అంతములో, దుష్టులకు ప్రతిదండనచేసి, భూమిమీద వెయ్యి సంవత్సరములు పరిపాలన చేయుటకు, యేసు తన పరిశుద్ధులతో కూడ, అందరును చూచునట్లుగా, తాను పరలోకమునకు ఆరోహణమైన అదే ఒలీవ కొండమీదికి దిగి వచ్చును
[అపొ 1:9-12; జెక 12:10-14; 14:3-5; II దెస్స. 1:7-10; ప్రక.19:17-21].

2. హెర్ మెగిద్దోను యుద్ధమును గురించి వ్రాయుము.

ఇశ్రాయేలు దేశములోనున్న హెర్ మెగిద్దోనను చోట క్రీస్తువిరోధి, ప్రభువు తోను ఆయన పరిశుద్ధులతోను యుద్ధము చేయుటకు తన సేనలను పోగు

చేయును. ప్రభువు తన నోటి ఊపిరిచేత వానినిసంహారించి, తన ఆగమన ప్రకాశముచేత నాశనము చేయును [ప్రక 16:12-16; II దెస్స. 2:8; జెక 14:4; ప్రక 19:14-21]. తరువాత, క్రీస్తువిరోధియు [మృగమును], అబద్ధప్రవక్తయు పట్టబడి గంధకముతో మండు అగ్ని గుండములో వేయబడుదురు [ప్రక19:20]. దాతాను వెయ్యి సంవత్సరములు అగాధములో బంధింపబడి యుండును. క్రీస్తు తన పరిశుద్ధులతో కూడ తన వెయ్యి సంవత్సరముల పరిపాలనను
భూమిమీద ప్రారంభించును [ప్రక 20:1-4].

V. <u>వివరించి జవాబు వ్రాయుము</u>:

1. యేసుక్రీస్తు రెండవ రాకడయొక్క ఒక భాగమైన 'కోత' ను గురించి వ్రాయుము.

యేసుక్రీస్తుయొక్క రెండవ రాకడ మూడు విభాగములు కలిగియున్నది. అవేవనగా:-

[i] రహస్య రాకడ. [ii] కోత. [iii] బహిరంగ రాకడ.

**కోత** :- శ్రమ కాలపు హతసాక్షులను పోగుచేయుటకు యేసుక్రీస్తు మేఘరూఢుడై వచ్చును [మత్త 24:30,31; ప్రక 7:9-17; 14:14-16;]. ఇది కోత అని పిలువబడుచున్నది. యేసుయొక్క రహస్య రాకడ తరువాత, అనగా, మగశిశువు సింహాసనముకు కొనిపోబడిన తరవాత, పరలోకమునందు ఒక యుద్ధము జరుగును. మిఖాయేలును, అతని దూతలును ఘటసర్పముతోను [సాతాను] వాని దూతలతోను యుద్ధము చేసి, వారిని ఓడించుదురు. వారిని భూమిమీద పడద్రోసెదరు [ప్రక 12:7-10]. అటుతరువాత ఆ ఘటసర్పము తన

బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును క్రూరమృగము, అనగా క్రీస్తువిరోధి [అంత్యక్రీసు] కిచ్చును [ప్రక 13:1-4]. క్రీస్తువిరోధి ఏడు సంవత్సరములు భూమిమీద పరిపాలన చేయును. మొదటి మూడున్నర సంవత్సరములు, స్త్రీకి, అనగా విడిచిపెట్టబడిన సంఘమునకు శ్రమ కలుగును [ప్రక. 12:13-17]. క్రీస్తువిరోధి వారిని శ్రమపరచును. ప్రభు వైన యేసును ఎరుగనని చెప్పుటకు, మృగముయొక్క ముద్రను వేయించుకొనుటకును నిరాకరించి అనేకులు హతసాక్షులుగా మరణించెదరు [ప్రక 13:7-17].

మొదటి మూడున్నర సంవత్సరము అంతమందు యేసు తన శిరస్సు మీద సువర్ణకిరీటము ధరించినవాడుగాను, చేతిలో వాడిగల కొడవలి పట్టుకొనినవాడుగాను, మేఘముముల మీద ఆసీనుడైనవాడుగాను ప్రత్యక్షమగును. అప్పుడు ఆ కాలములో హతసాక్షులుగా మరణించినవారిని సమకూర్చుటకొరకు ఆయన తన దూతలను పంపును [ప్రక 14:14-16; మత్త 24:30,31].

ఈ విధముగా మొదటి మూడున్నర సంవత్సరములో కోత జరుగును.

VI. **<u>నీతిబోధ</u>**:- మనము యేసుప్రభువు యొక్క రహస్య రాకడలో కొనిపోబడుటకే పిలువబడితిమి. మన ప్రభువు తన పెండ్లికుమార్తెను చేర్చుకొొటక ఏ గడియలోవచ్చునో మనమెరుగము. కాబట్టి, మనము మెలుకవగా ఉండి, ఆయనను ఎదుర్కొనుటకు సిద్ధముగా కనబడవలెను.

- - - - -

Standard - 9. పాఠము - 11.

## ప్రకటన గ్రంథమునకొక ఉపోద్ఘాతము

I. **<u>కంఠత వాక్యము</u>**:

**ప్రకటన గ్రంథము.** 1:3 :- సమయము సమీపించియున్నది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువాడును ధన్యుడు.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. ప్రకటన గ్రంథములోని మొదటి అధ్యాయము ఎవరిని గూర్చిన దర్శనమైయున్నది?

   యోహాను చూచిన మహిమపరచబడిన క్రీస్తుని గూర్చిన దర్శనమైయున్నది. [సిలబస్]

2. ఏడు సంఘములకు ఇవ్వబడిన వర్తమానములన్నియు ఏ హెచ్చరిక మాటలతో సమాప్తమగుచున్నవి?

   'సంఘములతో ఆత్మ చెపుచున్న మాట చెవిగలవాడు వినునుగాక' అను హెచ్చరిక మాటలతో సమాప్తమగుచున్నది. [సిలబస్]

3. ప్రకటన గ్రంథము ఒకే దర్శనమును ఏ రెండు కోణములలోనుండి విభజించు చున్నది?

   యూదులయొక్క కోణములోనుండియు, అన్య జనులయొక్క [లేక సంఘముయొక్క] కోణములోనుండియు వివరించుచున్నది [సిలబస్].

4. ప్రకటన గ్రంథములోని 6-11 వరకున్న అధ్యాయములు దేనిని గురించి వివరించుచున్నది?

   యూదులయొక్క కోణములో ఏడు సంవత్సరముల శ్రమ కాలమును గురించి వివరించుచున్నది. [సిలబస్]

5. ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడినవారు ఎంతమంది?

   ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడినవారు 'లక్ష నలువది నాలుగువేలమంది' [ప్రక 7:4-8].

6, సంఘముయొక్క కోణములో శ్రమ కాలముయొక్క మొదటి అర్ధభాగము, రెండవ అర్ధభాగము ప్రకటన గ్రంథములో ఏ అద్యాయములలో వివరించబడెను?

సంఘముయొక్క కోణమునుండి, శ్రమల కాలపు మొదటి అర్ధభాగము 12-14 అధ్యాయములలోను, రెండవ అర్ధభాగము 15,16 అద్యాయములలోను వివరించబదియున్నది [సిలబస్].

7. సూర్యుని ధరించుకొనిన స్త్రీ దేనిని చూపుచున్నది?

పరిశుద్దాత్మ భాప్తీస్మము పొందిన సంఘమును చూపుచున్నది.[సిలబస్]

8. సీయోను పర్వతముమీద గొర్రెపిల్లతోకూడ నిలువబడియున్నవారు ఎంతమంది?

సీయోను పర్వతముమీద గొర్రెపిల్లతోకూడ 'లక్ష నలువది నాలుగువేలమంది' నిలువబడియుందురు. [సిలబస్]

9. ఏడు సంవత్సరముల శ్రమ కాలములో జరుగు సంభవములు ఏ అధ్యాయములందు వివరించబడియున్నది?

ప్రకటన గ్రంధము 17-19 వరకున్న అధ్యాయములలో వివరించబడి యున్నది.

10. వేశ్యలకును , భూమిలోని ఏహ్యామైనవాటికిని తల్లి ఎవరు? ఆత్మీయ కోణమందు బబులోను దేనిని చూపుచున్నది?

మహా బబులోను. పడిపోయిన సంఘమును చూపుచున్నది. [సిలబస్]

11. ప్రకటన గ్రంధముయొక్క గ్రంధకర్త ఎవరు? దానిని గురించి ఎప్పుడు చెప్పబడియున్నది?

ప్రకటన గ్రంధముయొక్క గ్రంధకర్త దేవుడే. దానిసే ఈ గ్రంధములో మొదటి వాక్యముగా చెప్పబడియున్నది [ప్రకటన 1:1] [సిలబస్].

12. యోహాను ఏ ద్వీపమునకు బహిష్కరింపబడెను? అచ్చటనుండి విడుదల చేయబడి ఎచ్చటికి వెళ్లుటకు అనుమతించబడెను?

యోహాను పద్మాసు ద్వీపమునకు బహిష్కరింపబడెను. విడుదల చేయబడి ఎఫేసునకు వెళ్లుటకు అనుమతించబడెను.[సిలబస్]

13. ప్రకటన గ్రంథము మొదటి అధ్యాయమందును, ఆఖరి అధ్యాయమందును ఎవరు ధన్యులని వ్రాయబడియున్నది?

ఈ గ్రంథములో వ్రాయబడిన ప్రవచన వాక్యములను గైకొనువారు ధన్యులని వ్రాయబడియున్నది.[ప్రక 1:3; 22:7]

14. ప్రకటన గ్రంథముయొక్క మొదటి అధ్యాయములోను ఆఖరి అధ్యాయములోను ఇవ్వబడిన హెచ్చరిక మాట ఏమి?

'కాలము సమాప్తమైయున్నది' [ప్రక 1:3;22:10]

III. <u>**ఒకటి రెండు వాక్యములతో జవాబు వ్రాయుము**</u>:

1. ప్రకటన గ్రంథము దేనిని గూర్చిన సంగతులు కలిగి యున్నది?

ప్రకటన గ్రంథమనునది, అపో. యోహాను 'చూచిన వాటిని' 'ఉన్నవాటిని' 'వీటివెంట కలుగబోవువాటిని' గూర్చిన సంగతులు కలిగి యున్నది. [ప్రక 1:19,20]

2. నిత్యపరలోక నివాసస్థలములు ఏవి?

క్రొత్తభూమి, క్రొత్త ఆకాశము, సీయోనుతోపాటు నూతన యెరుషలేము మొదలైనవి నిత్య పరలోక నివాసస్థలముము.[సిలబస్]

3. ప్రకటన గ్రంథములోని 20 నుండి 22 వరకున్న అధ్యాయములు వేటిని వివరించుచున్నవి?

వెయ్యి సంవత్సరముల పరిపాలన, గోగు మాగోగు యుద్ధము, దవళమైన సింహాసన తీర్పు, నిత్య రాజ్యము మొదలైన వాటిని గురించి వివరించుచున్నది.

4. మహిమాయుక్తమైన నిత్యస్వాస్థ్యము కొరకు మనలను మనము సిద్ధపరచుకొనుటకు మనము ఏమి చేయవలెను?

మనము ఈ గ్రంధమును చదివి, మన కొరకు నిత్యములో సిద్ధపరచబడియున్న దాని గురించి ఇంకను తేటయైన ప్రకాశవంతమైన దర్శనమును పొందవలెను. [నీతిబోధ]

5. ప్రకటన 1:4 లో 'ఇక్కడికి ఎక్కిరమ్ము' అని ఎవరికి, దేనికొరకు చెప్పబడియున్నది?

'ఇకమీదట జరుగవలసినవాటిని' కనపరచుటకు 'ఇక్కడికి రమ్ము' అని అపొ. యోహానుకు చెప్పబడెను.[ప్రక 4:1]

6. ప్రకటన గ్రంధములోని 4,5 అధ్యాయములలో చెప్పబడినవి ఏవి?

క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తెగాయున్న పరిశుద్ధులు తప్ప, పరలోకములో ఇతర పరిశుద్ధులయొక్క పలు విధములైన స్థానములను చూపుచున్నది.[సిలబస్]

7. ప్రకటన గ్రంధములోని 15,16 అధ్యాయములలో చెప్పబడినవి ఏవి?

ఏడు తెగుళ్లు లేక దేవుని కోపముతో నిండిన ఏడు పాత్రలను ఛేతపట్టుకొనియున్న ఏడుగురు దూతలను గూర్చి వివరించుచున్నది. [సిలబస్]

8. ప్రకటన గ్రంధములోని 19 వ. అధ్యాయము ఏ దర్శనమును వివరించుచున్నది?

మొదటి పునరుత్థానములో పాలుపొందు పలు విధములైన గుంపులవారు, వారియొక్క ఒప్పుకోలులు, గొర్రెపిల్ల వివాహము, పెండ్లివిందు, హెర్ మెగిద్దోను యుద్ధము మొదలైన వాటిని గూర్చి చెప్పబడిన దర్శనమును వివరించుచున్నది.[సిలబస్]

9. దేవుడు ప్రకటన గ్రంధమందున్న దర్శనములను [ప్రత్యక్షతలను] ఎవరి మూలముగా ఎవరి ద్వారా అనుగ్రహించెను?

దేవుడు ఈ దర్శనములను [ప్రత్యక్షతలను] క్రీస్తు మూలముగా, ఒక దూతద్వారా యోహానుకు అనుగ్రహించబడెను [ప్రక 1:1].

10. యోహాను ఈ ప్రత్యక్షతను [దర్శనమును] ఎప్పుడు పొందెను? ఎప్పుడు ప్రకటన గ్రంథమును వ్రాసెను?

పద్మాసు ద్వీపమున పరవాసిగా యున్నప్పుడు ఈ ప్రత్యక్షతను [దర్శనమును పొందెను. విడుదల చేయబడిన తరువాతనే గ్రంథమును వ్రాసెను.[సిలబస్]

11. ప్రకటన గ్రంథమందు దేవుని స్తుతించు భాగములుగా చెప్పబడిన వాక్యములు ఏవి?

ప్రక 4:10-11; 5:12,13; 7:10-12; 15:3,4; 19:1-7 మొదలైనవి దేవుని స్తుతించు వాక్యములుగా చెప్పబడుచున్నవి. [సిలబస్]

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. యోహాను చూచిన దర్శనమందు 'వీటి వెంట కలుగబోవు వాటిలో' ఇమిడియున్న సంభవములు ఏవి?

1. సంపూర్ణపరచబడిన సంఘము కొనిపోబడుట.
2. క్రీస్తు విరోధియొక్క పరిపాలన.
3. అవిధేయత చూపిన రాజ్యములమీద తీర్చబడు ఏడంతల న్యాయతీర్పు.
4. ఏడు సంవత్సరముల శ్రమలకాలము
5. క్రీస్తుకును ఆయన పరిశుద్ధులకును చెందిన వెయ్యి సంవత్సరముల పరిపాలన.
6. నిత్య పరలోక నివాస స్థలములన్నియు వీటివెంట కలుగబోవువాటిలో ఇమిడియున్న సంభవములైయున్నవి. [సిలబస్]

2. ప్రకటన గ్రంథములో 2,3 అధ్యాయములలో 'ఉన్నవాటిని' ఇమిడియున్న కార్యములు ఏవి?

అధ్యాయములు 2,3 లో 'ఉన్నవాటిని' అనగా ఆ దినములలోయున్న సంఘములయొక్క పరిస్థితిని, వాటికి ఇవ్వబడిన వర్తమానములను గురించి చెప్పుచున్నవి. ప్రతి సంఘము తమకు అనుగ్రహింపబడిన ప్రకటన యొక్క వెలుగులో తమ తప్పిదములను చూచి, వాటికొరకు పశ్చాత్తాపపడి,తమ్మును సరిదిద్దుకొనుటకు మొదటిగా ప్రతి సంఘమునకు ప్రభువు తనను గురించిన ప్రకటనలు అనుగ్రహించుచున్నాడు. తరువాత సంఘములయొక్క పరిస్థితిని గురించియు, జయించినవారియొక్క ప్రతిఫలమును గురించియు ఆయన మాటలాడుచున్నాడు. వర్తమానములన్నియు 'సంఘములతో ఆత్మ చెప్పు చున్న మాట చెవిగలవాడు వినునుగాక' అను హెచ్చరిక మాటలతో సమాప్తమగుచున్నది. [సిలబస్]

3. ప్రకటన గ్రంథము 6 వ. అద్యాయమునుండి 11 వ. అద్యాయము వరకు వివరించబడిన దర్శనములు ఏవి?

ప్రకటన గ్రంథము 6 వ. అద్యాయమునుండి 11 వ. అద్యాయము వరకున్న అద్యాయములు యూదులయొక్క కాలములో ఏడు సంవత్స రముల శ్రమకాలము వివరించబడెను. ఇది, ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడిన 'లక్ష నలువది నాలుగువేలమంది' [ప్రక 7:4-8], బూరలు [ప్రక 8:2], సువర్ణ బలిపీఠము, సువర్ణ ధూపార్తి, ధూపద్రవ్యములు [ప్రక 8:3],

దేవుని ఆలయము [ప్రక 11:1], రెండు ఒలీవ చెట్లు, రెండు దీప స్థంభములు [ప్రక11:4], నిబంధన మందసము [ప్రక 11:19] మొదలైనవాటితో తేటగా చిత్రీకరించబడెను.

మొదటి అర్ధ భాగము 6 వ. అద్యాయములోను [ఏడు ముద్రలు విప్పబడుటతోను], రెండవ అర్ధభాగము 8-11 అద్యాయములలోను [ఏడు బూరల దర్శనము] వివరించబడెను.

V. **వివరించి జవాబు వ్రాయుము**:

1. ప్రకటన గ్రంధము అనునది 'ఇకమీదట జరుగవలసిన వాటిని' కనుపరచు ఒక గ్రంధమని ఏ విధముగా నిరూపించవచ్చును?

    1. ప్రకటన గ్రంధము నాలుగవ అద్యాయమునుండి 'వీటివెంట కలుగబోవు వాటిని' గురించి వివరించబడెను. 'ఇకమీదట జరుగవలసిన వాటిని' కనుపరచుటకు 'ఇక్కడికి ఎక్కిరమ్ము' అని అపొ. యోహానుకు చెప్పబడెను [ప్రక 4:1].
    2. 4,5 అద్యాయములు క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెగాయున్న పరిశుద్ధులు తప్ప, పరలోకములో ఇతర పరిశుద్ధులయొక్క పలువిధములైన స్థానములను చూపుచున్నవి.
    3. అద్యా. 6-11: యూదులయొక్క కోణములో ఏడు సంవత్సరముల శ్రమల కాలము వివరించబడెను. ఇది, ఇశ్రాయేలీయుల గోత్రముల న్నిటిలో ముద్రింపబడిన లక్ష నలువది నాలుగువేల మంది [ప్రక. 7:4-8], బూరలు [ప్రక 8:2], సువర్ణ బలిపీఠము, సునర్ణ ధూపార్తి, ధూప ద్రవ్యములు [ప్రక 8:3], దేవుని ఆలయము [ప్రక11:1], రెండఒలీవచెట్లు [ప్రక11:4], నిబంధన మందసము [ప్రక 11:19] మొదలైన వాటితో తేటగా చిత్రీక రించబడెను.
    4. శ్రమల కాలముయొక్క మొదటి అర్ధభాగము 6 వ. అధ్యాయములోను ఏడు ముద్రలు విప్పబడుటతోను, రెండవ అర్ధభాగము8-11 అధ్యాయ ములలోనుఏడు బూరలు దర్శనము వివరించబడెను.
    5. యూదులయొక్క కోణములోనుండి దర్శనమును చూచిన తరువాత, సమస్త దేశములకు చెందిన అన్యజనులకు మరల ప్రవచింప నగత్య మని యోహానుకు చెప్పబడెను [ప్రక 10:8-11]. గనుక ఆ దర్శనము

మరల అన్యజనులయొక్క కోణములోనుండి లేక సంఘముయొక్క కోణములోనుండి వివరించబడెను. 12-14 అధ్యాయములలో ఏడు సంవత్సరముల శ్రమల కాలముయొక్క మొదటి అర్ధభాగమును, 15,16 అధ్యాయములలో ఏడు సంవత్సరముల శ్రమల కాలముయొక్క రెండవ అర్ధభాగమును వివరించబడెను.

6. అధ్యా . 12-14 లో పరలోకములో చూచనగా కనబడిన సూర్యుని ధరించుకొనిన స్త్రీని గురించిన దర్శనము [పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన సంఘము], సింహాసనము నొద్దకు కొనిపోబడిన మగ శిశువు, [అన్యజనులయొక్క లేక సంఘముయొక్క కోణములోనుండి] శ్రమల కాలముయొక్క మొదటి అర్ధభాగము, గొర్రెపిల్లతోకూడ సీయోను పర్వతముమీద నిలువబడియున్న 1,44,000 మంది మొదలైనవాటి గురించి వివరింపబడెను.

7. అధ్యా. 15,16 లో ఏడు తెగుళ్లు లేక దేవుని కోపముతో నిండిన యేడు పాత్రలను చేతపట్టుకొనియున్న యేడుగురు దూతలను గూర్చి వివరించుచున్నవి. ఇది, [సంఘముయొక్క కోణములోనుండి] శ్రమల కాలముయొక్క రెండవ అర్ధభాగమును గూర్చిన దర్శనము.

8. అధ్యా . 17-19 లో యేడు సంవత్సరముల శ్రమల కాలమునకుతరువాత జరుగబోవు సంభవములను వివరించుచున్నవి. 17,18 అధ్యాయములలో,

'వేశ్యలకును, భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను' అను 'మహావేశ్య' మీదికి వచ్చిన తీర్పును గూర్చి మనము చదువుచున్నాము. ఇది, పడిపోయిన సంఘమైన మతసంబంధమైన బబులోను. 19 వ. అధ్యాయము, మొదటి పునరుత్థానములో పాలుపొందు పలు విధము

లైన గుంపులవారు, వారియొక్క ఒప్పుకోలులు, గొర్రెపిల్ల వివాహము, పెండ్లి విందు, హార్ మెగిద్దోను యుద్ధము మొదలైనవాటిని గూర్చి చెప్పబడిన దర్శనమును వివరించుచున్నది.

9. అధ్యా . 20-22 లో వెయ్యి సంవత్సరముల పరిపాలన, గోగు మాగోగు యుద్ధము, ధవళమైన సింహాసన తీర్పు, నిత్య రాజ్యము మొదలైనవాటిని గురించి వివరించుచున్నవి. పైన చెప్పబడిన సంభవములనుండి ప్రకటన గ్రంథమైనది ఇకమీదట జరుగవలసిన వాటిని కనుపరుచు ఒక గ్రంథమని నిరూపించవచ్చును.

VI. **నీతిబోధ:-** మనకొరకు నిత్యములో సిద్ధపరచబడియున్నదాని గురించి ఇంకను తేటయైన ప్రకాశవంతమైన దర్శనమును పొంది, మహిమాయుక్తమైన నిత్యస్వాస్థ్యముకొరకు మనలను మనము సిద్ధపరచుకొనుటకు ఈ గ్రంథమును మనము చదువుట ఎంతో ఆవశ్యకమైయున్నది.

- - - - - - -

Standard - 9 పాఠము - 12

## పునరుత్థానముయొక్క ఏడు వరుసలు [భాగము I]

[I కొరింథీయులకు అధ్యా. 15]

I. **కంఠత వాక్యము**:

1. **I పేతురు 1:3-5:-** మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక. మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లుగా, ఆయన అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యముమనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింపజేసెను.

కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగానున్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసము ద్వారా దేవుని శక్తిచేత కాపాడబడు మీకొరకు, ఆ స్వాస్థ్యము పరలోకమందు బద్రపరచబడియున్నది.

2. **I దెస్సలోనీకయులకు** 4:16,17:-

ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్ధముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును. క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు.

ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతోకూడ ఉందుము.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. యేసు వేటిని జయించి యుగయుగములు సజీవుడైయున్నాడు?

   యేసు, అపవాదిని, మరణము, పాతాళము మొదలైన వాటిని జయించి యుగయుగములు సజీవుడైయున్నాడు.[ప్రక 1:18]

2. పునరుత్థానములో మొత్తము ఎన్ని వరుసలు కనబడుచున్నవి?

   పునరుత్థానములో మొత్తము ఏడు వరుసలు కనబడుచున్నవి.[సిలబస్]

3. పునరుత్థానములో మొదటి ఐదు వరుసలు ఏమని పిలువబడుచున్నవి?

   ‘ మొదటి పునరుత్థానము ’ అని పిలువబడుచున్నది. [ప్రక 20:5,6; హెబ్రీ 11:35]

4. పునరుత్థానము మొదటి వరుసలో సజీవుడుగా లేచినవాడు ఎవరు?

   ప్రభువైన యేసుక్రీస్తు. [I కొరింధీ 15:20]

5. పునరుత్థానములో మొదటి ఐదు వరుసలు ఎప్పుడు సంభవించును?

   మొదటి వరుస ఇంతకుమునుపే సంభవించెను. మిగిలినవి వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ముందు సంభవించును. [సిలబస్]

6. పురుత్థానముయొక్క  ఆఖరి రెండు వరుసలు ఏమని పిలువబడుచున్నవి?

రెండవ పునరుత్థానము లేక సాధారణమైన పునరుత్థానము అని పిలువబడుచున్నవి. [ప్రక. 20:12,13]

7. పునరుత్థానముయొక్క ఆఖరి రెండు వరుసలు ఎప్పుడు సంభవించును?

వెయ్యి సంవత్సరముల పరిపాలనకు తరువాత సంభవించును, [ప్రక. 20:12,13]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. యేసుక్రీస్తు  మరణించి తిరిగి లేచుట వలన యథార్థమైన క్రైస్తవులు యొద్దకనబడు జీవముతో కూడిన నిరీక్షణ ఏమి?

యేసుక్రీస్తు మరణించి తిరిగి లేచుటవలన యథార్థమైన క్రైస్తవులు ఒక మహిమగల పునరుత్థానమును గురించియు, పరలోకములో సిద్ధపరచబడి యున్న నిత్యస్వాస్థ్యమును గురించియు ఒక జీవముతో కూడిన నిరీక్షణగల వారముగా యున్నాము [I పేతురు 1:3,4]

2. మనము ఎప్పుడు మనుష్యులందరికంటే దౌర్భాగ్యులమై యుందుము?

ఈ జీవిత కాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించువారమైన యెడల మనుష్యులందరికంటే దౌర్భాగ్యులమైయుందుము [I  కొరింథీ 15:19].

3. యేసు  మరణించి తిరిగి లేచుట వలన నిరర్థకము చేయబడినది ఏది? వెలుగులోనికి తేబడినది ఏది?

యేసు మరణించి తిరిగి లేచుట వలన, మరణమును నిరర్థకము చేసి, జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను. [II తిమోతి 1:9,10]

IV. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. క్రైస్తవులమైన మనము ఒక జయకరమైన క్రైస్తవ జీవితము జీవించి,

మనకు ముందుగా ఉంచబడిన నిరీక్షణవైపునకు ముందుకు సాగిపోవుటకు కారణమేమి?

1. యేసు మరణించి తిరిగి లేచుట వలన, మరణమును నిరర్థకము చేసి, జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను.[II తిమోతి 1:9,10]

2. యేసు , అపవాది, మరణము, పాతాళము మొదలైన వాటిని జయించి యుగయుగములు సజీవుడైయున్నాడు. [ప్రక. 1:18]

3. ఆయన పరలోకమందును భూమిమీదను సర్వాధికారముగలవాడై, తండ్రియొక్క సింహాసమునకు హెచ్చింపబడినవాడుగా యున్నాడు [మత్తయి 28:18]

4. ఆయన మనకొరకు ఒక స్థలము సిద్ధపరచుచున్నాడు.[యోహాను 14:3]

5. మన పక్షమున విజ్ఞాపన చేయుటకు ఆయన నిరంతరము జీవించుచున్నాడు[హెబ్రీ7:25]

అందువలన మనము ఒక జయకరమైన క్రైస్తవ జీవితము జీవించి, మనకు ముందుగా ఉంచబడిన నిరీక్షన వైపునకు ముందుకు సాగిపోవుచున్నాము.

V. **<u>నీతిబోధ</u>**:- క్రీస్తుయొక్క రహస్య రాకడలో రూపాంతరము పొందుట లేక అప్పుడు జరుగు పునరుత్థానములో పాలుపొందుటయే మన యొక్క గురిగా యుండవలెను.

- - - - - -

Standard - 9 పాఠము - 13

## పునరుత్థానముయొక్క ఏడు వరుసలు [భాగము II]

I. **<u>కంఠత వాక్యము</u>:**

**<u>ప్రకటన 20:4-6</u>**:- అంతట సింహాసనములను చూచితిని. వాటిమీద ఆసీనులైయుండు వారికి విమర్శచేయుటకు అధికారము ఇవ్వబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారము చేయక, తమ నొసళ్లయందుగాని చేతులయందు

గాని దాని ముద్రవేయించుకొనని వారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును, దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని. వారు బ్రతికినవారై, వెయ్యి సంవత్సరములు క్రీస్తుతోకూడ రాజ్యము చేసిరి.

ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రతుకలేదు. ఇదియే మొదటి పునరుత్థానము.

ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు. వీరు దేవునుకిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

II. **<u>ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము</u>**:

1. మొదటి పునరుత్థానమందు మొదటి వరుసలో జీవముగా లేపబడినవాడు ఎవరు?

   ప్రభువైన యేసుక్రీస్తు. [I కొరింధీ 15:20]

2. ప్రభువైన యేసుక్రీస్తుయొక్క రహస్య రాకడయందు మొదట జీవముతో లేచువారు ఎవరు?

   ఆత్మ, జీవము, శరీరములందు సంపూర్ణముగా పరిశుద్ధపరచబడిన వారు.[I దెస్స 5:23]

3. మొదటి పునరుత్థానమందు మూడవ వరుసలో జీవముతో లేపబడువారు ఎవరు?

   శ్రమల కాలముయొక్క హతసాక్షులు. [ప్రక. 7:9-14; 14:14-16]

4. శ్రమల కాలముయొక్క హతసాక్షులు మత్తయి 25 వ. అధ్యాయములో ఏ విధముగా సూచింపబడుచున్నారు?

యేసు తన పెండ్లికుమార్తెతో వచ్చునప్పుడు, ఆయనను ఎదుర్కొనుటకు వెళ్లిన 'బుద్ధిగల కన్యకలు' అని వీరు సూచింపబడు చున్నారు. [మత్తయి 25:1-10]

5. శ్రమల కాలముయొక్క హతసాక్షులు ఎప్పుడు పునరుత్థానులగుదురు?

   మొదటి మూడున్నర సంవత్సరముల శ్రమల కాలముయొక్క అంతమందు పునరుత్థానులగుదురు. [సిలబస్]

6. శ్రమల కాలపు హతసాక్షులను చేర్చుటకు యేసు ఎచ్చట ప్రత్యక్షమగును?

   యేసు మేఘములో ప్రత్యక్షమగును. [ప్రక. 14:14]

7. మరణమును రుచి చూడకుండ కొనిపోబడిన ఇద్దరు సాక్షులు ఎవరు?

   హానోకు, ఏలియా [సిలబస్]

8. హానోకు , ఏలియా పునరుత్థానము ఎప్పుడు సంభవించును?

   రెండవ మూడున్నర సంవత్సరముల శ్రమల కాలమందు సంభవించును. [ప్రక. 11:3-12]

9. పాత నిబంధనయొక్క ప్రధమ ఫలములు ఎవరు?

   హానోకు, ఏలియా [సిలబస్]

10. మొదటి పునరుత్థానమందు ఐదవ వరుసలో ఎవరు జీవముతో లేపబడుదురు?

   పాతనిబంధన పరిశుద్ధులందరును, సాదారణమైన హతసాక్షులును. [ప్రక 11:18,19; 6:9-11]

III. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. ప్రభువు యొక్క రహస్య రాకడయందు జీవముతో లేచువారు ఎవరు? కొనిపోబడువారు ఎవరు?

   క్రీస్తునందు నిద్రించివారు మొదట లేతురు. ఆ మీదట సజీవులై నిలిచియుండువారు రూపాంతరముపొంది, కొనిపోబడుదురు[I దెస్స 4:16,17]

2. యేసుయొక్క రహస్య రాకడలో కొనిపోబడక, విడిచిపెట్టబడినవారికి ఏమి సంభవించును?

అంత్యక్రీస్తు [క్రీస్తువిరోధి] చేత శ్రమ పెట్టబడి హతసాక్షులుగా మరణించుదురు [సిలబస్].

3. మరణమును రుచి చూడకుండ కొనిపోబడిన హానోకు ఏలియా ఎప్పుడు? ఎందుకు భూమికి తిరిగి వచ్చెదరు?

రెండవ మూడున్నర సంవత్సరముల శ్రమల కాలమందు ప్రసంగించుటకు భూమికి దిగి వచ్చెదరు.[ప్రక 11:3-6]

4. భూమికి తిరిగి వచ్చిన హానోకు ఏలియా, ఎవరి చేత చంపబడి, ఎన్ని దినములు తరువాత లేపబడుదురు?

హానోకు, ఏలియా క్రీస్తు విరోధిచేత చంపబడి, మూడుదినములున్నర యైన పిమ్మట లేపబడెదరు. [ప్రక 11:7,11]

5. పాతనిబంధన పరిశుద్ధులందరును, సాదారణమైన హతసాక్షులును ఎప్పుడు పునరుత్థానులగుదురు?

ఏడు సంవత్సరముల శ్రమల కాలముయొక్క అంతమందు, యేసు తన పరిశుద్ధులతో ఈ భూమిమీద వెయ్యి సంవత్సరములు పరిపాలన చేయుటకు దిగివచ్చునప్పుడు వీరు పునరుత్థానులగుదురు. [ప్రక. 11:18,19]

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. మొదటి పునరుత్థానమందు మొదటి వరుసలో సజీవముగా లేపబడిన ప్రభువైన యేసుక్రీస్తు యొద్ద కనబడు గుణములు ఏవి?

1. యేసు పాపమెరుగనివాడు. [I కొరింధీ 5:21]

2. ఆయన పాపముచేయలేదు. [I పేతురు 2:22]

3. ఆయనయందు పాపమేమియులేదు.[I యోహాను 3:5]

4. ఆయన పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడునై యొుండెను.[హెబ్రీ 7:26]

5. ఆయన పరీక్షింపబడి, శోదింపబడి యధార్ధవంతుడుగా కనబడెను. [హెబ్రీ 4:15]

2. మొదటి పునరుత్థానమందు రెండవవరుసలో జీవముతో ఎత్తబడు సంఘముయొక్క పలువిధములైన పేరులు ఏవి?

1. మహిమగల సంఘము [I కొరింధీ 15:23; ఎఫేసీ 25-27].

2. సంపూర్ణముగా పరిశుద్ధపరచబడిన పరిశుద్ధులు. [ఎఫేసీ 4:11,12]

3. జయము పొందిన మగశిశువు. [ప్రక 12:5]

4. క్రీస్తునందు సంపూర్ణులు [కొలస్స 1:28]

5. ఆత్మ, జీవము, శరీరమలందు సంపూర్ణముగా పరిశుద్ధపరచబడినవారు[Iదెస్స5:23].

V. **<u>వివరముగా జవాబులు వ్రాయుము</u>**:

1. మొదటి పునరుత్థానమందు కనబడు ఐదు వరుసలను గురించి వ్రాయుము.

1. **<u>మొదటి వరుస</u>**: <u>ప్రభువైన యేసుక్రీస్తు</u>. [I కొరింధీ 15:20] ఆయన పాపమెరుగనివాడు II కొరింధీ 5:21]. ఆయన పాపము చేయలేదు[I పేతు 2:22]. ఆయనయందు పాపమేమియులేదు [I యోహాను 3:5]. ఆయన పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడునై యుండెను [హెబ్రీ7:26]. ఆయన పరీక్షింపబడి, శోధింపబడి యధార్ధవంతుడుగా కన బడెను [హెబ్రీ 4:15].

2. **<u>రెండవ వరుస</u>**: <u>మహిమగల సంఘము</u> [Iకొరింధీ15:23;ఎఫేసీ 5:25-27]. వీరు క్రీస్తునందు సంపూర్ణులు [కొలొస్స1:28]. వారు తమ ఆత్మ,

జీవము, శరీరములందు సంపూర్ణముగా పరిశుద్ధపరచబడినవారు[I దెస్స 5:23]. మన ప్రభువుయొక్క రహస్య రాకడయందు, వీరిలో  నిద్రించినవారు మొదట జీవముతో లేతురు.ఆ మీదట సజీవులై వారు రూపాంతరము పొంది, ఆకాశ మండలమునకు ప్రభువును ఎదుర్కొందురు.

3. **<u>మూడవ వరుస</u>**: <u>శ్రమల కాలముయొక్క హతసాక్షులు</u> [ప్రక 7:9-14; 14:14-16]:-

వీరు యేసుయొక్క రహస్య రాకడలో కొనిపోబడక,విడిచిపెట్టబడినవారు. వీరు క్రీస్తువిరోధిచేత శ్రమపెట్టబడి, హతసాక్షులుగా మరణించుదురు. యేసు తన పెండ్లికుమార్తెతో వచ్చునప్పుడు ఆయనను ఎదుర్కొనుటకువెళ్లిన 'బుద్ధిగల కన్యకలు'నని వీరు సూచింపబడుచున్నారు [మత్తయి 25:1-10]. వీరు మొదటి మూడున్నర సంవత్సరముల శ్రమల కాలముయొక్క అంతమందు పునరుత్థా నులగుదురు. ఈ హతసాక్షులను చేర్చుకొనుటకు యేసు మేఘములో ప్రత్యక్షమగును.

4. **<u>నాలుగవ వరుస</u>**: <u>ఇద్దరు హతసాక్షులు</u> [హనోకు, ఏలియా] [ప్రక.11:3-12]:-

వీరియొక్క పునరుత్థానము రెండవ మూడున్నర సంవత్సరముల శ్రమల కాలమందు సంభవించును. మరణము రుచి చూడకుండ కొనిపోబడిన హనోకును, ఏలియాయు ఈ దినములలో ప్రసంగించుటకు  భూమికి తిరిగి వచ్చి, క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] చేతచంపబడి, మూడుదినములన్నరయైన పిమ్మట లేపబడెదదరు. వీరే పాతనిబంధన యొక్క ప్రధమఫలములగుదురు.

5. **<u>అయిదవ వరుస</u> :-** <u>పాతనిబంధన పరిశుద్ధులందరు, సాదారణమైన హతసాక్షులును</u>

[ప్రక 11:18,19; 6:9,10] :-  ఏడు సంవత్సరముల శ్రమల కాలము యొక్క అంతమందు, యేసు తన పరిశుద్ధులతో ఈ భూమిమీద వెయ్యి

సంవత్సరములు పరిపాలన చేయుటకు దిగివచ్చునప్పుడు వీరు పునరుత్థాను లగుదురు. ప్రతి నేత్రము ఆయనను చూచును.

IV. **నీతిబోధ**:- మొదటి పునరుత్థానముయొక్క రెండవ వరుసలో మనము పాలు పొందుటకై మన ఆత్మయు, జీవమును, శరీరమును సంపూర్ణముగాపరిశుద్ధపరచబడి, నిందారహితముగా ఉండునట్లు కాపాడబడుటకొరకు, మనలను మనము సమాదానకర్తయగు దేవునికి సంపూర్ణముగా సమర్పించుకొనవలెను.

\- - - - - - -

Standard - 9 పాఠము - 14

## పునరుత్థానముయొక్క ఏడు వరుసలు [భాగము III]

[మత్త 25:31-36; [ప్రక 20:11-15]

### రెండవ పునరుత్థానము లేక సాదారణమైన పునరుత్థానము

I. **కంఠత వాక్యము**:

**ఫిలిప్పీయులకు 1:9-11**:- మీరు శ్రేష్టమైన కార్యములను వివేచింపగలవారగుటకు, మీ ప్రేమ తెలివితోను, సకలవిధములైన అనుభవజ్ఞానముతోను కూడినదై అంతకంతకు అభివృద్ధిపొందవలెననియు, ఇందువలన దేవునికి మహిమయు స్తోత్రము కలుగునట్లు, మీరు యేసుక్రీస్తువలననైన నీతి ఫలములతో నిండికొనినవారై క్రీస్తు దినమునకు నిష్కపటులును నిర్దోషులును కావలెననియు ప్రార్థించుచున్నాను.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. రెండవ పునరుత్థానము లేక సాదారణమైన పునరుత్థానము ఎప్పుడు సంభవించును?

   వెయ్యి సంవత్సరముల పరిపాలనకు తరువాత , దవళమైన సింహాసనము తీర్పునందు సంభవించును. [సిలబస్]

2. దవళమైన సింహాసన తీర్పునందు దేవుని సముఖమునుండి ఏవి పారిపోవును?

భూమ్యాకాశములు పారిపోవును. [ప్రక 20:11]

3. దవళ సింహాసన తీర్పునందు దేవుని యెదుట నిలువబడియుండువారు ఎవరు?

గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆయన యెదుట నిలువబడుదురు. [ప్రక 20:712]

4. పునరుత్థానముయొక్క ఆరవ వరుసలో జీవముతో లేపబడువారు ఏ నివాస స్థలమును స్వతంత్రించుకొందురు?

క్రొత్త భూమిని స్వతంత్రించుకొందురు. [మత్త 25:34]

5. పునరుత్థానముయొక్క ఏడు వరుసలలో జీవముతో లేపబడువారు ఎవరు?

జీవ గ్రంధమందు పేరు వ్రాయబడని దుష్టులు జీవముతో లేపబడుదురు. [ప్రక 20:15]

6. జీవ గ్రంధమందు పేరు వ్రాయబడని దుష్టులు ఎచ్చట త్రోసిపేయబడుదురు?

అగ్ని గుండములో త్రోసిపేయబడుదురు. [ప్రక 20:15]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. రెండవ పునరుత్థానము లేక సాదారణమైన పునరుత్థానము అని పిలువబడునది ఏది?

పునరుత్థానము వరుసలలో, ఆరవ ఏడవ వరుసలు, రెండవ పునరుత్థానము లేక సాదారణమైన పునరుత్థానము అని పిలువబడుచున్నది. [సిలబస్]

2. పునరుత్థానముయొక్క ఆరవ వరుసలో ఎవరు జీవముతో లేపబడుదురు?

రక్షింపబడి, జీవగ్రంధమందు పేరు వ్రాయబడినవారు ఆరవ వరుసలో జీవముతో లేపబడుదురు. వీరు మొదటి పునరుత్థానములో పాలు పొందనివారు. [ప్రక 20:13-15; మత్తయి 25:31-40]

IV. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. దవళమైన సింహాసనమును గురించి వ్రాయుము.

ఒక దవళమైన సింహాసనము పరలోకమందు ఉంచబడి, యేసు దానియందు ఆసీనుడైయుండెను. భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పార పోయెను. గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆయన యెదుట నిలువబడియుండిరి. గ్రంధములు విప్పబడెను. జీవ గ్రంధముకూడ విప్పబడెను ఆ గ్రంధములయందు వ్రాయబడియున్నవాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి [ప్రక 20:11,12; మత్త. 25:31,46].

2. పునరుత్థానముయొక్క ఆరవ, ఏడవ వరుసలను గురించి వ్రాయుము. [లేక] పునరుత్థానముయొక్క ఆరవ, ఏడవ వరుసలలో ఎవరు జీవముతో లేపబడుదురు? వారు దేనిని స్వతంత్రించుకొందురు?

**ఆరవ వరుస**:- రక్షింపబడి, జీవ గ్రంధమందు పేరు వ్రాయబడినవారు. మొదటి పునర్ధానములో పాలు పొందనివారైన వీరు రెండవ పునరుత్థానములో, ఆరవ వరుసలో జీవముతోలేపబడి, నిత్య జీవమును స్వతంత్రించుకొందురు [క్రొత్త భూమి] [ప్రక 20:13-15; మత్త. 25:31-40].

**ఏడవ వరుస**:- జీవ గ్రంధమందు పేరు వ్రాయబడని దుష్టులు, వీరు రెండవ పునరుత్థానముయొక్క ఏడవ వరుసలో లేపబడి నిత్య శిక్షను పొందుటకు పోవుదురు [అగ్ని గుండము]. [ప్రక. 29:13-15; మత్త. 25:41,46].

V. **నీతిబోధ**:- దేవుడు మనలను రక్షించి, పరిశుద్ధాత్మతో అభిషేకించి, పరిశుద్ధుల సహవాసములో ఉంచిన ఉద్దేశము, మనము స్ధారణమైన పునరుత్థానములో పాలు పొందుటకుకాదు; గాని క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెకు చెందిన పునరుత్థానముయొక్క వరుసలో కనబడుటకైయున్నది.

\- - - - - -

Standard - 9 పాఠము - 15

## రక్తముచేత పరిశుద్ధపరచబడుట

I. **కంఠత వాక్యము**:

**హెబ్రీయులకు**. 13:12-14:- కావున యేసుకూడ తన స్వరక్తముచేత ప్రజలను పరిశుద్ధపరచుటకై గవిని వెలుపట శ్రమ పొందెను.కాబట్టి మనమాయన నిందను భరించుచు శిబిరము వెలుపలికి ఆయన యొద్దకు వెళ్లుదము. నిలువరమైన పట్టణము మనకిక్కడలేదు గాని , ఉండబోవుచున్నదాని కోసము ఎదురుచూచుచున్నాము.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. 'పరిశుద్ధపరచబడుట' అను పదమునకు అర్థమేమి?

   దేవుని కొరకు ప్రత్యేకింపబడుట' అని అర్థము. [సిలబస్]

2. రక్తముచేత పరిశుద్ధపరచబడుట అనగా ఏమి?

   పాపములనుండియు పాపులలోనుండియు వేరైయుండుట. [సిలబస్]

3. మనము దేనికొరకు శిబిరము వెలుపలికి యేసు యొద్దకు వెళ్లవలెను?

   మనము పరిశుద్ధపరచబడుటకై శిబిరము వెలుపలికి యేసు యొద్దకు వెళ్లవలెను

   [హెబ్రీ 13:12,13]

4. శిబిరము ఎవరిని చూపుచున్నది?

   శిబిరము అనునది రక్షింపబడిన జనులను చూపుచున్నది. [సిలబస్]

5. శిబిరము వెలుపల యేసుతోకూడ ఉన్న మనము ఏమి చేయుటకు సిద్ధముగా ఉండవలెను?

   నిందను భరించుటకును, ప్రభువుతో శ్రమ పొందుటకును సిద్ధముగా ఉండవలెను[సిలబస్]

6. యెర్రని పెయ్య దేనికి మాదిరిగా చూచుచున్నాము?

   రక్తముచేత కలుగు పరిశుద్ధపరచబడుటకు మాదిరిగా చూచుచున్నాము. [సిలబస్]

7. పెయ్యయొక్క గుణములు కలంకములేనిది అనునది దేనిని చూపుచున్నది?

ఏ దోషములేని గుణమును చూపుచున్నది. [సిలబస్]

8. మనలో మచ్చ ఎప్పుడు కలుగుచున్నది?

   మనము ఎరిగిన సత్యమును అనుసరించి జీవించనియెడల మనలో మచ్చ కలుగుచున్నది.

9. పాపపరిహార జలము ప్రోక్షింపబడుట అనునది దేనిని చూపుచున్నది?

   ఒప్పుకోలును చేయుట చూపుచున్నది. [సిలబస్]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. ప్రతిష్ట చేయబడినవారుగా జీవించుచున్న పరిశుద్ధులు దేనిలోనుండి వేరై జీవించవలెను?

   పాపమునుండియు, పాపులలోనుండియు, లోకములోనుండియు, లోకసంబంధమైన వస్తువులనుండియు, అహమునుండియు వేరై జీవించవలెను. [సిలబస్]

2. మనము పరిశుద్ధపరచబడు మూడు విధములు ఏవి?

   1. ప్రభువైన యేసు రక్తముచేత. [హెబ్రీ 13 : 12,13]
   2. దేవుని వాక్యమువలన. [యోహాను 17:17]
   3. పరిశుద్ధాత్మ వలన. [రోమా 15:15,16]

3. గవిని వెలుపట శ్రమపొందినవారు ఎవరు? ఎందుకొరకు?

   తన సొంత రక్తముచేత ప్రజలను పరిశుద్ధపరచుటకై ప్రభువైన యేసు గవిని వెలుపట శ్రమపొందెను.[హెబ్రీ 13:12,13]

4. మనము ఎవరెవరిని విడిచి వేరై జీవించవలెను?

   1. మూర్ఖులగు ఈ తరమువారు. [అపొ 2:40]

2, బోధకు [ఉపదేశము] వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయువారు. [రోమా 16:17]

3. అపొస్తలుల మార్గమందు నడువక విభజనలు అభ్యంతరములు కలుగజేయువారు.[ఫిలి. 3:16-18]

4. వాక్యమునకు లోబడనివారు [II దెస్స 3:14]. వీరుని విడచి వేరై జీవించవలెను.

5. 'శిబిరము' అనునది దేనిని చూపుచున్నది? శిబిరము వెలుపలికి వెళ్లుట దేనిని సూచించుచున్నది?

'శిబిరము' అనునది రక్షింపబడిన జనులను చూపుచున్నది. వీరిమధ్యలో కనబడు వెనుకబడినవారు, అబద్ధబోధకులు మొదలైనవారినుండి మనలను మనమే ప్రత్యేకించుకొనుట, శిబిరమునకు వెలుపటికిపోవుట సూచించు చున్నది. [సిలబస్]

6. ఇశ్రాయేలీయులందరి పాపపరిహార్ధముకొరకు యాజకునియొద్ద అప్పగించినది ఏది? అది ఎటువంటిదిగాయుండెను?

ఇశ్రాయేలీయులందరికొరకు యెర్రని పెయ్యను యాజకునియొద్ద అప్పగింపబడెను. అది కళంకములేనిదియు, మచ్చలేనిదియు ఎప్పుడును కాడి మోయనిదియునైన యెర్రని పెయ్యగా యుండెను [సంఖ్యా 19:2].

7. పెయ్యయొక్క గుణములలో 'మచ్చలేని' గుణము అనునది దేనిని చూపుచున్నది?

'మచ్చలేని' గుణము అనునది , ప్రభువైన యేసుక్రీస్తుయొక్క జీవితము వలే మనుష్యుల యెదుటకూడ ఒక నిర్దోషమైనదియు, నిరపరాధమైనదియు నైన జీవితమును చూపుచున్నది [కొలొస్స 1:22]

8. పెయ్యయొక్క గుణములలో 'కాడిమోయనిది' అనునది దేనిని చూపుచున్నది?

మనము పాపము, శరీరము, లోకము మొదలగు వాటియొక్క దాస్యమను కాడిక్రింద చిక్కుకొనని ఒక జీవితమును ఇది చూపుచున్నది. [గలతి 5:1]

9. పెయ్య వధింపబడి, దాని రక్తము ప్రత్యక్షపు గుడారము యెదుట ఎన్ని మారులు ప్రోక్షింపబడవలెను? ఇది దేనిని చూపుచున్నది?

ఏడు మారులు ప్రోక్షింపబడవలెను. సంఘము ప్రత్యేకముగా ఉండు జీవితమును కాపాడుకొనుటను ఇది చూపుచున్నది. [సిలబస్]

10. క్రింద ఇవ్వబడిన వాటియొక్క ఆత్మీయ అర్ధములు వ్రాయుము.

**1. దేవదారు కర్ర 2. హిస్సోపు 3. రక్తవర్ణపు నూలు**

1. దేవదారు కర్ర - శరీరమును చూపుచున్నది
2. హిస్సోపు - జీవమును చూపుచున్నది.
3. రక్తవర్ణపు నూలు - ఆత్మను చూపుచున్నది

11. యెఱ్ఱని పెయ్య వేటితోచేర్చి దహింపబడవలెను?

యెఱ్ఱని పెయ్య దేవదారు కర్ర, హిస్సోపు, రక్తవర్ణపు నూలుతో చేర్చి దహింపబడ వలెను. [సిలబస్]

IV. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u>:

1. యెఱ్ఱని పెయ్యలో దహింపబడవలసిన భాగములు ఏవి? వాటియొక్క ఆత్మీయ అర్ధమేమి?

యెఱ్ఱని పెయ్యయొక్క దహింపబడవలసిన భాగములు [సంఖ్యా. 19:4] పెయ్యయొక్క చర్మము, మాంసము, రక్తము, పేడ మొదలగునవి దహింపబడ వలెను.

చర్మము - కులము, భాషవంటి భేదములు

మాంసము - ఆత్మ, జీవము, శరీరములో బయల్పడు శారీరికస్వభావములు

రక్తము - ప్రాణమును రక్షించుకొనగోరుట

పేడ - క్షయమైన ఆహారముకొరకు ప్రయాసపడుట. [యోహా 6:27]

2. యెర్రని పెయ్య ఎటువంటి గుణములు గలదిగాయుండవలెను? దాని ఆత్మీయ అర్థమేమి?

యెర్రని పెయ్యయొక్క గుణములు [సంఖ్యా : 19:2] :-

**ఏ దోషము లేనిది** :- ఏ దోషము లేని గుణము. యేసు పాపము లేనివాడుగా యుండెను. [I యోహా,3:5]. ఆయన నిత్యుడగు ఆత్మద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషిగా అర్పించుకొనెనని హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 9:14 లో చదువుచున్నాము. మనముకూడా మన జీవితమును దేవుని యెదుట నిర్ధోషముగా ఉంచుకొనవలెను.

**మచ్చలేనిది**: - మనము ఎరిగిన సత్యమును అనుసరించి జీవించనియెడల, మనలో మచ్చ కలుగుచున్నది. కనుక, 'మచ్చలేని గుణము' అనునది, ప్రభువైన యేసుక్రీస్తుయొక్క జీవితమువలె మనుష్యుని యెదుటకూడ ఒక నిర్ధోషమైనదియు నిరపరాధమైనదియునైన జీవితమును చూపుచున్నది. [కొలొస్స. 1:22]

**కాడి మోయనిది** :- యేసు ఎన్నడును పాపమునకు బానిసకాలేదు. మనము పాపము, శరీరము లోకము మొదలగు వాటియొక్క దాస్యమను కాడి క్రింద చిక్కుకొనని ఒక జీవితమును ఇది చూపుచున్నది. [గలతీ 5:1]

3. పాపపరిహార జలము ఏ విధముగా చేయబడుచున్నది? అది ఎవరి కొరకు భద్రము చేయబడవలెను? ఎవరి మీద ప్రోక్షింపబడవలెను? దాని ఆత్మీయ అర్థమేమి?

యెర్రనిపెయ్యతోపాటు దేవదారు కర్ర, హిస్సోపు, రక్తవర్ణపునూలు మొదలైనవి అగ్నిలో వేయబడి దహింపబడుచున్నవి. దేవదారు కర్ర శరీరమును, హిస్సోపు జీవమును, రక్తవర్ణపునూలు ఆత్మను చూపుచున్నవి. దాని యొక్క భస్మములోనిది కొంచెము తీసి, ఒక పాత్రలో వేసి, దానిమీద పారు నీళ్లుపోసి,

పాపపరిహార జలము చేయబడుచున్నది [సంఖ్యా.19:1-9;17,18]. పాప పరిహార జలము ఇశ్రాయేలీయుల సమాజము కొరకును భద్రము చేయబడ వలెను. అది పాపమును పరిహరించును [సంఖ్యా. 19:9]. ఈ పాపపరిహార జలము అపవిత్రుడైన ఒకని శుద్ధీకరించుటకు వానిమీద ప్రోక్షింపబడెను. అతానిమీద ఈ పాపపరహార జలము ప్రోక్షింపబడునప్పుడు వాడు పవిత్రుడగును. ఇది ఒప్పుకోలును చేయుటను చూపుచున్నది. ఈ విధముగా ఒకడు తనను పాపశుద్ధి చేసుకొనినయెడల అట్టి మనుష్యుడు సమాజములో నుండి కొట్టివేయబడును [సంఖ్యా. 19:20]

V. **వివరముగా జవాబులు వ్రాయుము**:

1. యెర్రని పెయ్య ఎటువంటి గుణములు గలదైయుండవలెను? దానిని ఎందుకు వధించవెలెను? యెర్రని పెయ్యలో దహించబడవలసిన భాగములు ఏవి? దాని ఆత్మీయ అర్ధమేమి?

రక్తముచేత కలుగు పరిశుద్ధపరచబడుటకు ఇచ్చుట ఒక మాదిరిని చూచుచున్నాము. యెర్రని పెయ్య అనునది మన రక్షణ కొరకు మాత్రమేగాక, మనము పరిశుద్ధపరచబడుటకుకూడ అప్పగింపబడిన యేసుక్రీస్తుకు సాదృశ్య ముగా యున్నది.

ఇశ్రాయేలీయుల సమాజమంతటికొరకు, కళంకములేనిదియు, మచ్చలే నిదియు. ఎప్పుడును కాడి మోయనిదియునైన ఒక యెర్రని పెయ్య తీసికొని రాబడి, యాజకునికి అప్పగింపబడెను. అతడు దానిని పాళెము వెలుపలికి తీసుకొనిపోయి, దానిని వధించి, దాని రక్తములోనిది కొంచెము తీసుకొని, ప్రత్యక్షపు గుడారము యెదుట ఏడు మారులు ప్రోక్షించెను. అటుతరువాత, ఆ పెయ్య అంతయు దహింపబడెను.

**యెర్రని పెయ్యయొక్క గుణములు** [సంఖ్యా 19:2]:

**కళంకములేనిది**:- ఏ దోషములేని గుణము. యేసు పాపములేని వాడుగా యుండెను [I యోహాను 3:5]. ఆయన నిత్యుడగు ఆత్మ ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనెనని హెబ్రీయులకు 9:14లో మనము చదువుచున్నాము. మనముకూడ మన జీవితమును దేవుని యెదుట నిర్దోషముగా ఉంచుకొనవలెను.

**మచ్చలేనిది**:- మనము ఎరిగిన సత్యమును అనుసరించి జీవించని యెడల, మనలో మచ్చ కలుగుచున్నది. గనుక, 'మచ్చలేని గుణము' అనునది, ప్రభుపైన యేసుక్రీస్తుయొక్క జీవితమువలె మనుష్యుని యెదుట కూడ ఒక నిర్దోషమైనయు నిరపరాధమైనదియునైన జీవితమును చూపు చున్నది [కొలొస్స 1:22].

**కాడి మోయనిది**:- యేసు ఎన్నడును పాపమునకు బానిసకాలేదు. మనము పాపము, శరీరము, లోకము మొదలగు వాటియొక్క దాస్యమను కాడి క్రింద చిక్కుకొనని ఒక జీవితమును ఇది చూపుచున్నది. [గలతీ 5:1]

**దాని రక్తమును ప్రోక్షించుట** [సంఖ్యా 19:4]:- పెయ్య వధింపబడి, దాని రక్తము ప్రత్యక్షపు గుడారము యెదుట ఏడు మారులు ప్రోక్షింపబడెను. సంఘము ప్రత్యేకముగా ఉండు జీవితమును కాపాడుకొనుటను ఇది చూపు చున్నది.

**<u>దానిలో దహింపబడవలసిన భాగములు</u>** [సంఖ్యా 19:4]:- పెయ్యయొక్క చర్మము, మాంసము, రక్తము, పేడ మొదలగునవి దహింపబడ వలెను. యేసుయొక్క బలియాగముద్వారా పడిపోయిన మానవునిలోకనబడు ఈ క్రింది పేర్కొనిన స్వభావములు పరిహరింపబడవలెను.

**చర్మము** : కులము, భాషవంటి భేదములు

**మాంసము** : ఆత్మ, జీవము, శరీరములో బయల్పడు శారీరిక స్వభావములు

**రక్తము** : ప్రాణము రక్షించుకొనగోరుట

**పేడ** : క్షయమైన ఆహారము కొరకు ప్రయాసపడుట [యోహాను 6:27]

**పాపపరిహార జలము**:- యెర్రనిపెయ్యతోపాటు దేవదారు కర్ర, హిస్సోపు, రక్తవర్ణపునూలు మొదలైనవి అగ్నిలో వేయబడి దహింపబడుచున్నవి. దేవదారు కర్ర శరీరమును, హిస్సోపు జీవమును, రక్తవర్ణపునూలు ఆత్మను చూపుచున్నది. దానియొక్క భస్మము పవిత్రస్థలమందు ఉంచబడెను. భస్మములోనిది కొంచెము తీసి, ఒక పాత్రలో వేసి. దానిమీద పారు నీళ్లుపోసి, పాపపరిహార జలము చేయబడుచున్నది [సంఖ్యా. 19:1-9,17,18]. పాపపరిహార జలము ఇశ్రాయేలీయుల సమాజము కొరకును భద్రము చేయబడ వలెను. అది పాపమును పరిహరించును [సంఖ్యా 19:9]. ఈ పాపపహార జలము అపవిత్రుడైన ఒకని శుద్ధీకరించుటకు వానిమీద ప్రోక్షింపబడెను. అతాఅనిమీద ఈ పాపపరిహార జలము ప్రోక్షింబడినప్పుడు వాడు పవిత్రుడగును. ఇది ఒప్పుకోలు చేయుటను చూపుచున్నది. ఈ విధముగా ఒకడు తనను పాప శుద్ధి చేసికొనని యెడల అట్టి మనుష్యుడు సమాజములోనుండి కొట్టివేయబడును.[సంఖ్యా 19:20]

VI. <u>**నీతిబోధ**</u>:- మన క్రైస్తవ జీవితముయొక్క ప్రారంభములో యేసుక్రీస్తుయొక్క రక్తముచేత పాపములనుండి కడుగబడిన మనము, సంపూర్ణముగా పరిశుద్ధ పరచబడుటకు, పాపములనుండియు పాపులలోనుండియు మనలను మనమే ప్రత్యేకించుకొనవలెను. లేనియెడల, మనము అపవిత్రులమగుదుము. మనలను పరిశుద్ధపరచుటకు ప్రభువైన యేసుయొక్క రక్తము మనకొరకు చిందింపబడెను. ఆయనయొక్క అమూల్యమైన రక్తముచేత మనము సంపూర్ణముగా పరిశుద్ధ పరచబడుటకు ముందుకు సాగిపోవలెను.

- - - -

పాఠము - 16

## త్రిత్వదేవుడు [భాగము I]

I. **<u>కంఠత వాక్యము</u>:**

**<u>I యోహాను 5:7</u>**:- సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్లను, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించియున్నారు.

**<u>యోహాను 17:20.21</u>**:- మరియు నీవు నను పంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమైయుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమైయుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను.

II. **<u>ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము</u>:**

1. త్రిత్వదేవుని యొక్క వ్యక్తిత్వములు వ్రాయుము.
   **తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మయైనదేవుడు.** [సిలబస్]
2. సంఘము యొక్క వెన్నెముక ఏది?
   త్రిత్వదేవునుయందుగల విశ్వాసము. [సిలబస్]
3. హెబ్రీభాషలో దేవుని సూచించుటకొరకు ఉపయోగింపబడిన బహువచన పదము ఏమి?
   'ఎలోహిమ్' [ELOHIM].
4. యేసు బాప్తీస్మముపొంది ఒడ్డునకు వచ్చిన వెంటనే, ఆకాశమునుండి వచ్చిన శబ్ధమేమి?
   ' నీవు నా ప్రియ కుమారుడవు.' [లూకా 3:21,22]
5. పరలోకములో సాక్ష్యమిచ్చువారు ఎవరు?
   తండ్రి , వాక్యము, పరిశుద్ధాత్మ [I యోహాను 5:7]

III. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. త్రిత్వదేవునియొక్క మూడు వ్యక్తిత్వముల గుణములు ఏవి?

   వారు ఒకరికి ఒకరు సమానమైనవారు. నిత్యముగా నిలచియుండువారు. త్రిత్వదేవునియందుగల విశ్వాసమే సంఘముయొక్క వెన్నెముక. [సిలబస్]

2. దేవుడు త్రిత్వము అనుటకు తేటగా స్పష్టమగు పదములు ఏవి?

   'మన స్వరూపము' [ఆది 1:26], 'మనలో ఒకనివంటివాడాయెను'[ఆది 3:22],
   'మనము దిగిపోయి' [ఆది 11:7].

3. పరిశుద్ధ గ్రంథము మనుష్యుని ఎన్ని భాగములుగా బయలుపరచి చూపు చున్నది? వాటిని వ్రాయుము.

   ఆత్మ, జీవము, శరీరము ఈ మూడు భాగములును ఒకదానినుండి మరియొకటి వేరై, తనంతట తానే క్రియచేయుటకు వీలుకాదు.

4. సృష్టిలో త్రిత్వమును గూర్చి వ్రాయుము.

   'ఆదియందు వాక్యముండెను,.............. ఆయన ఆదియందుదేవునుయొద్ద ఉండెను. సమస్తము ఆయన మూలముగా కలిగెను'[యోహాను1:1-3] 'దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను' [ఆది 1:2]. ఇక్కడ తండ్రియైన దేవుడు, వాక్యమైన కుమారుడు, పరిశుద్ధాత్మ అను మూడు వ్యక్తిత్వములను మనము ఏకముగా చూచుచున్నాము.

5. త్రిత్వదేవునికి , త్రిత్వమనుష్యునికి గల భేదమేమి?

   **త్రిత్వదేవుడు** - తండ్రి, కుమారుడు,పరిశుద్ధాత్ముడు, వెవ్వేరుగా క్రియచేయు వారుగా యున్నారు.

   **త్రిత్వమనుష్యుడు** - ఆత్మ, జీవము, శరీరము. ఈ మూడు భాగములు వేరై వ్యక్తిగతముగా క్రియచేయలేవు.[సిలబస్]

6. ‘పాత నిబంధనలో త్రిత్వము’ను గురించి వ్రాయుము.

"ఆదినుండి నేను రహస్యముగా మాటలాడినవాడను కాను. అది పుట్టిన కాలము మొదలుకొని నేను అక్కడ ఉన్నవాడను. ఇప్పుడు ప్రభువగు యెహో వాయు ఆయన ఆత్మయు నన్ను పంపెను"[యెషయా 48:16]. ఈవాక్యములో త్రిత్వదేవుని మూడు వ్యక్తిత్వములను మనము చూచుచున్నాము.

IV. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. ‘ఎలోహిమ్’ గురించి వ్రాయుము.

ఆదిమ హెబ్రీ భాషలో దేవునిని సూచించుట కొరకు ఉపయోగింపబడిన ‘ఎలోహిమ్’ అను పదము, బహువచనమై యున్నది. ఇది, దేవుడు త్రిత్వము అని బయలుపరచుచున్నది. ‘మనస్వరూపము’, మనలో ఒకనివంటి వాడాయెను’. ‘మనము దిగిపోయి’ అని ఉపయోగింపబడిన పదములనుండి ఇది స్పష్టమగుచున్నది [ఆది 1:26; 3:22; 11:7].

V. **వివరించి జవాబులు వ్రాయుము:**

1. క్రొత్త నిబంధనలో త్రిత్వమును గురించి వాక్యాధారముతో వ్రాయుము:
   1. యేసు భాప్తీస్మము పొంది ఒడ్డునకు వచ్చిన వెంటనే, పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురమువలె ఆయనమీదికి దిగివచ్చెను. "నీవు నా ప్రియకుమారుడవు" అను శబ్దము ఆకాశమునుండి వచ్చెను [లూకా 3:21,22].
   2. తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యుక్కయు నామములోనికి బాప్తీస్మము ఇవ్వవలెనని ప్రభువైన యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించెను [మత్త 28:19].

3. ‘ఆయన [కుమారుడు] ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు [పరిశుద్ధాత్మ] తండ్రి సన్నిధికి చేరగలిగి యున్నాము’. [ఎఫెసి 2:18].

4. పరలోకములో ‘సాక్షమిచ్చువారు ముగ్గురు’, తండ్రి, వాక్యము, పరిశుద్ధాత్మ [తమిళ్ లో, ఆంగ్లములో] అనువారు [I యోహాను 5:7]

5. ‘ క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయై ఉండగా ..... ఆయనలో మీరుకూడ ఆత్మమూలముగా [పరిశుద్ధాత్మ] దేవునికి [తండ్రి] నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు’ [ఎఫే 2:20-22]

6. ‘ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండునుగాక’ [II కొరింధీ 13:14].

7. ‘మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే .... సాక్ష్యముచ్చుచున్నాడు. మనము.... దేవుని వారసులము....క్రీస్తితోడి వారసులము’, [రోమా 8:16,17]

8. తండ్రియైన దేవుని భవిష్యత్ జ్ఞానమునుబట్టి, ఆత్మ వలన పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తము వలన ప్రోక్షింప బడుటకును ఏర్పరచబడిన వారికి..... వ్రాయునది’ [I పేతురు 1:1,2].

9. ‘మీరు ... పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుచు,... మన ప్రభువగు యేసుక్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొనియుండుడి’ [యూదా 20,21].

- - - - - -

Standard - 9 పాఠము - 17

## త్రిత్వదేవుడు [భాగము - II]

I. **కంఠత వాక్యము:**

II **కొరింథీయులకు** 13:14:- ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండునుగాక.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము:**

1. ఏ పాపము ఈ యుగమందైనను రాబోవుయుగమందైనను క్షమాపణ లేదు అని యేసు చెప్పెను?

   పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి [మత్తయి 12:32].

2. సర్వ సత్యములోనికి మిమ్మును నడిపించువారు ఎవరు?

   సత్యస్వరూపియగు ఆత్మ [యోహాను 16:13].

3. త్రిత్వదేవునియందు ఆదరణ కర్త ఎవరు?

   సత్యస్వరూపియగు ఆత్మ [పరిశుద్ధాత్మ] [యోహాను 14:16,17]

4. ఎవరియొక్క వాగ్దానమునుబట్టి పరిశుద్ధాత్మ కుమ్మరించబడెను?

   తండ్రి వాగ్ధానమునుబట్టి [అపొ:2:33]

5 ప్రభువైన యేసుక్రీస్తు వచ్చునప్పుడు, మనుష్యుడు నిందారహితుడుగా కాపాడ బడుటకు ఏమిచేయవలెను?

   మనుష్యుడు తన ఆత్మ, జీవము, శరీరములో సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి యుండవలెను.[సిలబస్]

6. సమస్త మేలులకు ఊటయైయున్నవారు ఎవరు?

   తండ్రి. [యాకోబు 1:17]

7. సర్వసృష్టికి ఆది సంభూతుడు ఎవరు?

   కుమారుడు [కొలొస్స 1:15]

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. మనుష్యునిబట్టి, ప్రేమలో సంపూర్ణుడైన దేవుని సంకల్పమేమి?

   మనుష్యుడు ప్రేమలో పరిశుద్ధుడుగాను నిర్దోషిగాను యుండవలెననునది ప్రేమలో

సంపూర్ణుడైన దేవుని సంకల్పమైయున్నది. [ఎఫేసి 1:4-6]

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము:</u>**

1. తండ్రియైన దేవుడును కుమారుడును ఒకే వ్యక్తిత్వము కాదు అని ఋజువుపరచుము.

   [i] నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది'[యోహా4:24]. ఇందులో 'నాకు' అనునది ఒకే వ్యక్తిత్వము 'నన్ను పంపినవాని' అనునదియు ఒకే వ్యక్తిత్వముగా యుండుటకు వీలులేదు.

   [ii] యేసే తండ్రిగాయున్నయెడల "జగత్తుపునాది వేయబడకమునుపే నీవు నన్ను ప్రేమించితివి" [యోహాను 17:24] అని యేసు చెప్పినమాట అర్ధరహితమగును.

   [iii] యేసు మరియు తండ్రి ఇద్దరు రెండు వ్యక్తిత్వములుగా యుండని యెడల, నాదేవా, నాదేవా నన్నెందుకు చెయ్యివిడిచితివని [మత్తయి 27:46] యేసు కేకలు వేసినది అర్ధరహితమగును.

2. కుమారుడు పరిశుద్ధాత్మయు ఒకే వ్యక్తిత్వము కాదు అని ఋజువుపరచుము.

   [i] 'నేను [యేసు] వెళ్లనియెడల ఆదరణకర్త [పరిశుద్ధాత్మ] మీ యొద్దకు రాడు.' [యోహా 16:7]

   [ii] పరిశుద్ధాత్మ పావురమువలె ఆయన మీదికి దిగివచ్చెను. [మత్త 3:16]

   [iii] 'మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడువానికి పాపక్షమాపణ కలదు గాని పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి ఈ యుగమందైనను రాబోవుయుగమందైనను పాపక్షమాపణ లేదు. [మత్త 12:32]

   [iv] సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును అని యేసు చెప్పెను [యోహాను 16:13].

3. తండ్రియు పరిశుద్ధాత్మయు ఒకే వ్యక్తిత్వము కాదు అని ఋజువుపరచుము.

[i] ‘ఆయన [తండ్రి] వేరొక ఆధరణ కర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును’ [యోహాను 14:16,17]

[ii] ‘ప్రభువగు యెహోవా [తండ్రి] ఆయన ఆత్మయు నన్ను పంపెను.’[యెష 48:16}

[iii] ‘పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది,....కుమ్మరించి యున్నాడు’ [అపొ 2:33].

4. దేవుడు త్రిత్వముగా ఉండుటకుగల కారణమేమి?

మనుష్యుడు ప్రేమలో పరిశుద్ధుడుగాను నిర్దోషిగాను యుండవలెననునది ప్రేమలో సంపూర్ణుడైన దేవుని సంకల్పమై యున్నది [ఎఫేసీ 1:4-6]. ఈ సంకల్పమును నెరవేర్చు టకు, దేవుడు త్రిత్వముద్వారా - ప్రేమాస్వరూపియైన తండ్రిగా, ప్రేమాస్వరూపియైన కుమారుడుగా, ప్రేమాస్వరూపియైనపరిశుద్ధాత్మగా ఉండి, తన ప్రేమను బయలుపరచెను.

**తండ్రి** - దేవుడు మనుష్యుని సృష్టించుటకు ముందే అతనికి అవసరమైన సమస్తమును కలుగజేసెను. ఆయన సమస్త మేలులకు ఊటయైయున్నాడు [యాకోబు 1:17].

**కుమారుడు** - తండ్రితో సమానముగా ఉండినను, ఆయన మనుష్యుని నిమిత్తము తన ప్రేమను బయల్పరచ చిత్తముగలిగి సర్వ సృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు [కొలొ1:15]; తన్నుతానే అప్పగించుకొని విధేయుడాయెను.

**పరిశుద్ధాత్మ** - మనయెడలనున్న తన ప్రేమనుబట్టి, ఆయన ఒక యాజకునివలెయుండి, దేవునికి ప్రీతికరమైన అర్పణగా మనలను మార్చుచున్నాడు. [రోమా 15:15,16].

V. <u>**వివరించి వ్రాయుము**</u>:

1. తండ్రి , కుమారుడు, పరిశుద్ధాత్మ - వీరు ఒకే వ్యక్తిత్వము కాదు అని వాక్యాధారముతో ఋజువు పరచుము.

**1. తండ్రియైన దేవుడును కుమారుడును ఒకే వ్యక్తిత్వము కాదు:**

[i] "నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదము ట్టించుటయు నాకు ఆహారమైయున్నది" [యోహాను 4:34]. ఇందులో, 'నాకు' అను పదము 'నన్ను పంపినవాని' అనునదియు ఒకే వ్యక్తిత్వముగా యుండుటకు వేలులేదు.

[ii] యేసే తండ్రిగా యున్నయెడల , "జగత్తు పునాది వేయబడక మునుపే నీవు నన్ను ప్రేమించితివి" [యోహాను 17:24] అని యేసు చెప్పినమాట అర్థరహితమగును.

[iii] యేసు మరియు తండ్రి ఇద్దరు రెండు వ్యక్తిత్వములుగా యుండని యెడల, "నాదేవా నాదేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని" [మత్త. 27:46] యేసు కేకలువేసినది అర్థరహితమగును.

2. **కుమారుడును, పరిశుద్ధాత్మయు ఒకే వ్యక్తిత్వము కాదు**:

[i] "నేను [యేసు] వెళ్లనియెడల ఆదరణకర్త [పరిశుద్ధాత్మ] మీయుద్దకు రాడు"

[యోహాను 16:7]

[ii] పరిశుద్ధాత్మ పావురమువలె ఆయన మీదికి దిగివచ్చెను [మత్త. 3:16].

[iii] మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడువానికి పాపక్షమాపణ కలదుగాని పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను క్షమాపణ లేదు [మత్తయి 12:32].

[iv] సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును అని యేసు చెప్పెను [యోహాను 16:13]

3. **తండ్రియు పరిశుద్ధాత్మయు ఒకే వ్యక్తిత్వము కాదు**:

[i] ఆయన [తండ్రి] వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును [యోహాను 14:16,17].

[ii] ప్రభువగు యెహోవాయు [తండ్రి] ఆయన ఆత్మయు నన్ను పంపెను

[యెషయా 48:16]

[iii] పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది, .....
కుమ్మరించి

యున్నాడు [అపొ 2:33].

దేవుడు త్రిత్వము అని ఋజువు పరచుటకు ఇంకను ఇటువంటి అనేక వాక్యములను ఆధారముగా చెప్పవచ్చును.

VI. **నీతిబోధ** :- మనుష్యుడు తనయెదుట ప్రేమలో పరిశుద్ధుడుగాను నిర్దోషిగాను యుండ వలెనని దేవుడు జగత్తు పునాది వేయబడకమునుపే క్రీస్తుయేసులో అతనిని ఏర్పర చుకొనెను. కావున, మనుష్యుడు తన ఆత్మ జీవము శరీరములో సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి, ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితుడుగా ఉండునట్లు కాపాడబడియుండవలెను.

\- - - - - -

Standard - 9 పాఠము - 18

## క్రీస్తు మరియు ఆయన సంఘమును గూర్చిన మర్మము

I. **<u>కంఠత వాక్యము</u>**:

**<u>ఎఫేసీయులకు</u>** <u>5:25-27</u>:- పురుషులారా, మీరును మీభార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైననులేక పరిశుద్ధమైనదిగాను, నిర్దోషయైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను.

II. **<u>ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము:</u>**

1. మర్మములు అనగా ఏమి?

దేవునియొక్క మరుగైన సత్యములే మర్మములైయున్నవి.[సిలబస్]

2. పరిశుద్ధ గ్రంథములో ఎన్ని మర్మములున్నవి?

పరిశుద్ధ గ్రంథములో 13 మర్మములున్నవి. [సిలబస్]

3. దేవుని మర్మములను బయలుపరచువారు ఎవరు?

పరిశుద్ధాత్మ [ఎఫేసీ 3:6].

4. గొప్ప మర్మము ఏది?

క్రీస్తును, సంఘమును గూర్చిన మర్మము [ఎఫేసీ 5:31,32]

5. దేని మూలముగా సంఘము బహుగా ఫలించును?

క్రీస్తునందు నిలిచియుండు జీవితము మూలముగా [యోహాను 15:15].

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. క్రీస్తు ఆయన సంఘమును గూర్చిన మర్మములు ఎన్ని?

క్రీస్తు మరియు ఆయన సంఘమును గూర్చిన మర్మమునకు మూడు అంశములు కలవు.

1. పురుషుడు తన తండ్రిని తల్లిని విడుచుట.
2. పురుషుడు తన భార్యను హత్తుకొనుట.
3. వారిద్దరు ఏక శరీరమగుట [ఎఫేసీ 5:31,32].

2. క్రీస్తును సంఘమును ఒకరితోనొకరు దేనిమూలముగా చేర్చబడియున్నారు?

ప్రేమ, విధేయతల మూలముగా ఒక పురుషుడును అతని భార్యయు ఒకరితోనొకరు చేర్చబడియున్న విధముగా, క్రీస్తును సంఘమునుఒకరితోనొకరు చేర్చబడియున్నారు [సిలబస్].

3. యేసు సంఘమును ప్రేమించి, ఏమిచేసెను?

తన తండ్రి రొమ్మును, సింహాసనమును, పరలోకమందుగల సమస్త మహిమను, ఘనతను విడిచి మనుష్యుని పోలికగా భువికి వచ్చెను. [సిలబస్]

4. యేసు తన్నుతాను దేనికొరకు అప్పగించుకొనెను?

కళంకమైనను, ముడతయైనను, అట్టి మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని తన్నుతాను అప్పగించుకొనెను. [ఎఫేసీ 5:25-27]

5. ఆదాము, హవ్వను 'నారి' అని ఎందుకు చెప్పెను?

ఆదాము హవ్వను చూచి, "నా యెముకలో ఒక యెముక నా మాంసములో మాంసము. ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అనబడును" అని చెప్పెను [ఆది 2:23].

6. మనము సమస్త సుఖభోగములను ఎందుకు త్యాగము చేయవలెను?

క్రీస్తు పరలోకముయొక్క సమస్త మహిమను విడిచి తన్నుతాను సంఘముకొరకు అప్పగించుకొనిన విధముగా, మనముకూడ ఆయనను ప్రేమించుటకును, ఆయనయొక్క గొప్ప ప్రేమకు అర్హులముగా కనబడుటకును మన సమస్త సుఖభోగములను త్యాగము చేయవలెను [నీతిబోధ].

7. క్రీస్తునకును ఆయన సంఘమునకును మధ్య కనబడుచున్న సహవాసము ఎటువంటిది?

ఒక మనుష్యుడు తన భార్యను ప్రేమించి ఆమెను పోషించి సంరక్షించుచున్నాడు [ఎఫే 5:25-27, 29,30]. అతడు తన భార్యకు శిరస్సై యున్నాడు. భార్య తన భర్తకు ప్రతి విషయములోను లోబడి యుండవలెను [ఎఫేసీ 5:23,24]. కాబట్టి, వారు ఏక శరీరమై యున్నారు. అట్టి సహవాసము క్రీస్తునకును ఆయన సంఘమునకును మధ్య కనబడుచున్నది.

IV. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u>:

1. పరిశుద్ధ  గ్రంథములోని మర్మములు ఎవరికి బయలుపరచబడుచున్నవి? వాక్యాధారము ఇమ్ము?

దేవునియొక్క మర్మములు పరిశుద్ధులకును, అపొస్తలులకును, ప్రవక్తలకును బయలుపరచబడుచున్నవి [ఎఫేసీ 3:5]. తమకు కలిగిన దంతయు విడిచిపెట్టి, తనను వెంబడించిన శిష్యులతో 'పరలోకరాజ్య మర్మ ములు ఎరుగుట మీకు అనుగ్రహింపబడియున్నది' అని యేసు చెప్పిరి. [మత్తయి 13:11]. దేవుని మర్మములు నమ్మకమైన ప్రతిష్టగల దైవ సేవకు లకు బయలు పరచబడుచున్నవి [మత్తయి16:17-19].

2. 'పురుషుడు తన తండ్రిని తల్లిని విడుచుట' దీనినిబట్టి క్రీస్తుకును ఆయనయొక్క సంఘమునకును ఉన్న సంభందమును పోల్చి వివరించుము.

ఒక మనుష్యుడు తన భార్యను ప్రేమించి, తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనునట్లు [ఆది2:24], యేసుకూడ సంఘమును ప్రేమించి నందువలన, తన తండ్రి రొమ్మును, సింహాసమును, పరలోకమందుగల సమస్త మహిమను, ఘనతను విడిచి మనుష్యుని పోలికగా భువికి వచ్చెను. అటు తరువాత, "కళంకమైనను, ముడతయైనను, అట్టిది మరి ఏదైనను  లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్ధోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని.... దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను" [ఎఫేసీ 5:25-27]

3. 'పురుషుడు తన భార్యను హత్తుకొనుట' దీనినిబట్టి క్రీస్తుకును ఆయనయొక్క సంఘమునకును ఉన్న సంబంధమును పోల్చి వివరించుము.

ప్రేమ, విధేయతల మూలముగా ఒక పురుషుడు అతని భార్యయు ఒకరితోనొకరు చేర్చబడియున్న విధముగా, క్రీస్తును సంఘమును ఒకరితో నొకరు చేర్చబడియున్నారు. క్రీస్తునందు నిలిచియుండు ఈ జీవితము మూల

ముగా, ద్రాక్షావల్లిలో నిలిచియుండు తీగెవలె, సంఘము బహుగా ఫలించునదై యున్నది[యోహాను 15:5]. ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యుండి [I కొరింధీ 6:17], దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు ఆయనతో

వివాహము చేయబడియున్నాడు [రోమా 7:4].

4. 'వారిద్దరును ఏకశరీరమగుట' దీనినిబట్టి క్రీస్తుకును ఆయనయొక్క సంఘమునకును ఉన్నసంబంధమును పోల్చి వ్రాయుము.

ఆదాము హవ్వను చూచి, "నాయెముకలో ఒక యెముక నా మాంస ములో మాంసము. ఇది నరునులోనుండి తీయబడెను గనుక నారిఅనబడును" [ఆది 2:23] అని చెప్పెను. ఒక మనుష్యుడు తన భార్యను ప్రేమించి ఆమెను పోషించి సంరక్షించుచున్నాడు [ఎఫే 5:25-27, 29,30]. అతడు తన భార్యకు శిరస్సై యున్నాడు. అట్టి సహవాసము క్రిస్తునకును ఆయన సంఘమునకును మధ్య కనబడుచున్నది.

V. **వివరించి జవాబులు వ్రాయుము**:

1. క్రీస్తు మరియు ఆయన సంఘమును గూర్చిన మర్మములోని మూడు అంశములను వివరించుము.

క్రీస్తు మరియు ఆయన సంఘమును గూర్చిన మర్మములో మూడు అంశములు కలవ :-

1. పురుషుడు తన తండ్రిని తల్లిని విడుచుట
2. పురుషుడు తన భార్యను హత్తుకొనుట
3. వారిద్దరు ఏకశరీరమగుట

1. **పురుషుడు తన తండ్రిని తల్లిని విడుచుట**:

ఒక మనుష్యుడు తన భార్యను ప్రేమించి, తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనునట్లు[ఆది 2:24], యేసుకూడ సంఘమును ప్రేమించి

నందువలన, తన తండ్రి రొమ్మును, సింహాసమును, పరలోకమందుగల సమస్త మహిమను, ఘనతను విడిచి మనుష్యుని పోలికగా భువికి వచ్చెను. అటుతరువాత, "కళంకమైనను, ముడతయైనను, అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని.... దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను".[ఎఫేసీ 5:25-27]

2. **పురుషుడు తన భార్యను హత్తుకొనుట:**

ప్రేమ, విధేయతల మూలముగా ఒక పురుషుడును అతని భార్యయు ఒకరితోనొకరు చేర్చబడియున్న విధముగా, క్రీస్తును సంఘమునుఒకరితోనొకరు చేర్చబడియున్నారు. క్రీస్తునందు నిలిచియుండు ఈ జీవితము మూలముగా, ద్రాక్షావల్లిలో నిలిచియుండు తీగవలె, సంఘము బహుగా ఫలించునదైయున్నది [యోహాను 15:5]. ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయైయుండి [I కొరింథీ 6:17], దేవునికొరకు ఫలమును ఫలించునట్లు ఆయనతో వివాహము చేయబడియున్నాడు [రోమా 7:4].

3. **వారిద్దరు ఏకశరీరమగుట:**

ఆదాము, హవ్వను చూచి, "నా యెముకలో ఒక యెముక నా మాంస ములో మాంసము. ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అనబడును"

[ఆది 2:23] అని చెప్పెను. ఒక మనుష్యుడు తన భార్యను ప్రేముంచి ఆమెను పోషించి సంరక్షించుచున్నాడు [ఎఫేసీ 5:25-27, 29,30]. అతడు తన భార్యకు శిరస్సై యున్నాడు. భార్య తన భర్తకు ప్రతివిషయములోను లోబడియుండవలెను [ఎఫేసీ 5:23,24]. కాబట్టీ, వారు ఏకశరీరమై యున్నారు. అట్టీ సహవాసము క్రీస్తు నకును ఆయన సంఘమునకును మధ్య కనబడుచున్నది.

VI. **నీతిబోధ**: క్రీస్తు లోకముయొక్క సమస్త మహిమను విడిచి తన్నుతానుసంఘము కొరకు అప్పగించకొనిన విధముగా, మనముకూడ ఆయనను ప్రేమించుటకును,ఆయన యొక్క గొప్ప ప్రేమకు అర్హులముగా కనబడుటకును మన సమస్త సుఖభోగములను త్యాగము చేయవలెను.

- - - - -

Standard - 9 పాఠము - 19

## దేవుని నివాసస్థలములు [భాగము - I]

I. **కంఠత వాక్యము:**

**యెషయా** 57:15:- మహా ఘనుడును, మహోన్నతుడును, పరిశుద్ధుడును, నిత్య స్థలములో నివసించువాడును ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించువాడను. అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయము గలవారి యొద్దను దీనమనస్సుగలవార యొద్దను నివసించుచున్నాను.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. దేవుడు తనకు నివాసస్థలముగా ఏర్పరచుకొనిన స్థలము ఏది?

   సీయోను [సిలబస్].

2. పరలోకములో ఉన్నతమైనది, అతి పరిశుద్ధమైనది, మిక్కిలి శ్రేష్టమైన నివాసశలము ఏది?

   సీయోను [సిలబస్].

3. దేవుని నివాసస్థలము ఎవరితో ఉన్నది?

   మనుష్యులతోకూడ ఉన్నది. [ప్రక 21:3]

4. దేవుడు ఎల్లప్పుడు దేనిని వాంచించుచున్నాడు?

   దేవుడు ఎల్లప్పుడు మనుష్యులతో నివాసము చేయుటకు వాంచించు చున్నాడు. [సిలబస్]

5. దేవుడు ఏదేను తోటలో ఎంతవరకు సంచరించుచుండెను?

ఆదాము , హవ్వయు పాపములో పడువరకు [ఆది 3:8]

6. నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలము నిర్మింపవలెనని దేవుడు ఎవరితో చెప్పెను?

మోషేతో [నిర్గమ 25:8].

7. ప్రత్యక్షపు గుడారము దేనికి ఛాయగా ఉన్నది?

పరలోకమునకు [సిలబస్].

8. ప్రత్యక్షపు గుడారములో దేవుడు ఎచ్చట నివాసము చేయుచున్నాడు?

అతి పరిశుద్ధస్థలములో [సిలబస్].

9. ఇశ్రాయేలీయులు కానానులోనికి ప్రవేశించునప్పుడు ప్రత్యక్షపు గుడారము ఎవరిద్వారా,ఎచ్చట వేయబడెను

యెహోషువ ద్వారా షిలోహులో వేయబడెను. [యెహో 18:1]

10. సొలొమోనుయొక్క దేవాలయము ఎచ్చట కట్టబడెను?

మోరియా పర్వతమందు [II దిన 3:1].

11. సొలొమోనుయొక్క దేవాలయము ఎప్పుడు? ఎవరిచేత నాశనము చేయబడెను?

క్రీ. పూ. 588 - లో బబులోను రాజుచేత నాశనము చేయబడెను. [సిలబస్]

12. జెరుబ్బాబెలుయొక్క దేవాలయము ఏ రాజు కాలములో ఏ సంవత్సరమున కట్టి, సమాప్తి చేయబడెను?

కోరెషు రాజు కాలములో, క్రీ. పూ. 515 - లో కట్టి, సమాప్తి చేయబడెను, [సిలబస్]

13. శిథిలమైపోయిన జెరుబ్బాబెలుయుక్క దేవాలయము మరల ఎవరిచేత కట్టబడెను? దానిని కట్టి ముగించుటకు ఎన్ని సంవత్సరములు పట్టెను?

హేరోదుచేత కట్టబడెను. కట్టుటకు 46 సంవత్సరములు పట్టెను[యోహా 2:20].

14. యేసు  ఈ భూమిమీదయున్న దినములలో ఉండిన ఆలయము ఏది?

హేరోదుయొక్క  దేవాలయము [సిలబస్].

15. హేరోదుయొక్క  దేవాలయము ఎప్పుడు? ఎవరి దినములయందు, ఎవరిద్వారా నేల మట్టమునకు పడద్రోయబడెను?

క్రీ. శ. 70 -లో తీతు కైసరుయొక్క దినములలో, రోమీయులచేత నేల మట్టమునకు పడద్రోయబడెను [మత్త 24:2] [సిలబస్].

III. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము:</u>**

1. 'దేవుడు ఎల్లప్పుడు మనుష్యులతో నివాసము చేయుటకు వాంచించు చున్నాడు' అనుటను వాక్యాధారముతో వ్రాయుము.

యెహోవా పరలోకములో ఉన్నతమైనదియు, అతి పరిశుద్ధమైనదియు, మిక్కిలి శ్రేష్టమైనదియునైన స్థలమగు సీయోనును తనకు నివాస స్థలముగా ఏర్పరచుకొని, అక్కడ నివసించుచున్నాడని కీర్తనలు 132:13,14 -లో మనము చదువుచున్నాము. "ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయనప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును" అని మనము ప్రకటన గ్రంథము 21:3 - లో చదువుచున్నాము. దేవుడు ఎల్లప్పుడును మనుష్యులతో నివాసము చేయుటకు వాంచించుచున్నాడని ఈ వాక్యములు చూపుచున్నవి.

2. పాత  నిబంధన కాలములో దేవునియొక్క నివాసస్థలము - 'ఏదెను తోట' - వివరించుము.

ఆదాము, హవ్వయుపాపములో పడువరకు, దేవుడు వారితో ఏదెను తోటలో సంచరించుచుండెను [ఆది 3:8]. మనుష్యుడు మంచి చెడ్డల తెలివి నిచ్చు వృక్షములను తినగలిగినవాడై, దేవునివలె యుండు స్థితిని పొందు

వరకును, అతడు జీవ వృక్షములను తిని, దేవునితోగల సహవాసముతోను, సమీప అన్యోన్య సంబంధముతోను జీవములో ఎదుగవలెనని దేవుడు కోరెను. అయితే, మనుష్యుడు దేవునియొక్క ఆజ్ఞకు విధేయపడక, నిర్ణయించిన సమయమునకు ముందుగా మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తిని తనను గురించి దేవుడు కలిగియున్న అందమైన పధకమును పాడుచేసెను. అయినప్పటికిని, దేవుడు తన అపరిమితమైన ప్రేమతోను, కనికరముతోను తన సంకల్పములో మారనివాడుగా మనుష్యునితో నివాసము చేయుటకు అతనిని వెదకి వచ్చుచున్నాడు.

3. పాత నిబంధనలో దేవుని నివాసస్థలమైన 'అరణ్యములోనున్న ప్రత్యక్షపు గుడారము' గురించి వివరించుము.

ఇశ్రాయేలీయులు ఐగుప్తుయొక్క దాసత్వములోనుండి విడుదల చేయబడిన తరువాత, ఎర్ర సముద్రము దాటి, అరణ్యమునకు వచ్చిరి. దేవుడు మోషేతో "నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధస్థలము నియమింపవలెను" అని చెప్పెను. [నిర్గమ 25:8].

దేవుడు సీనాయి కొండమీద తనకు కనుపరచిన మాదిరిచొప్పున, మోషే, ప్రత్యక్షపు గుడారమును దాని ఉపకరణములన్నిటిని, జనులు ఇచ్చిన మన:పూర్వకమైన అర్పణములతో నిర్మించెను. ఈ ప్రత్యక్షపు గుడారము పరలోకమునకు ఛాయగా యుండెను. ప్రత్యక్షపు గుడారములోని అతి పరిశుద్ధస్థలములో దేవుడు నివాసము చేసెను. ఇశ్రాయేలీయుల పాళెము బయలుదేరి వెళ్లునప్పుడెల్ల, వారు ప్రత్యక్షపు గుడారమును విప్పి దానిని తమతో మోసికొని వెళ్లెదరు. ఇశ్రాయేలీయులు కానానులోనికి ప్రవేశించినప్పుడు ఇది షిలోహులో వేయబడెను [యెహో 18:1].

4. పాతనిబంధనలో దేవుని నివాసస్థలమైన 'జెరుబ్బాబెలుయొక్క దేవాలయము' గురించి వ్రాయుము.

బబులోను సామ్రాజ్యము పారసీక రాజుల వశమాయెను. సొలొమోను మందిరము నాశనము చేయబడి ఇంచుమించు ఏబది రెండుసంవత్సరములకు తరువాత కోరెషు రాజు కాలములో అనేకమంది యూదులు ఏకముగాచేరి జెరుబ్బాబెలు నాయకత్వము క్రింద యెరుషలేమునకు వచ్చి, రాజుయొక్క ఆజ్ఞ ప్రకారముగా దేవాలయమును మరల కట్టిరి. అనేక ఎదిరింపుల మధ్యలో జెరుబ్బాబెలుయొక్క దేవాలయము క్రీ. పూ. 515 - లో, అనగా యూదులు చెరపట్టబడిన డెబ్బది మూడు సంవత్సరములకు తరువాత కట్టి సమాప్తి చేయబడెను [ఎజ్రా 6:15].

5. సొలొమోనుయొక్క దేవాలయమును గూర్చియు హేరోదుయొక్క దేవాలయము గూర్చియు వివరించుము.

**సొలొమోనుయొక్క దేవాలయము**:- ఇది, ప్రత్యక్షపు గుడారపు కంటెను అనేక రెట్లు పెద్దదిగా మోరీయా పర్వతమందు కట్టబడెను [II దిన 3:1]. ఈ పర్వతము మీదనే ఇస్సాకును అబ్రాహాము బలిగా అర్పించెను. అనేక సంవత్సరములకు తరువాత క్రీ. పూ. 588 - లో, ఈ ఆలయము బబులోను రాజుచేత నాశనము చేయబడెను; యూదులు చెరగా కొనిపోబడిరి.

**హేరోదుయొక్క దేవాలయము**:- కాలము గడువగా గడువగా శిథిలమైపోయిన జెరుబ్బాబెలుయొక్క దేవాలయము హేరోదుచేత మరల కట్టబడెను. అతడు యేసు జన్మించుటకు నలువది సంవత్సరముల క్రితమే ఆ పనినిప్రారంభించెను. దానిని కట్టి ముగించుటకు మొత్తము నలువదియారు సంవత్సరములు పట్టెను [యోహాను 2:20]. యేసు ఈ భూమిమీదయున్న దినములలో ఉండిన ఆలయము ఇదే. అయితే క్రీ.శ. 70 - లో, తీతు కైసరుయొక్క దినములలో, ఇది రోమీయులచేత నేలమట్టమునకు పడద్రోయబడెను [మత్త 24:2].

V. **<u>వివరించి వ్రాయుము</u>**:

1. పాతనిబంధనలో దేవుని నివాసస్థలములను గురించి వాక్యాధారముతో వివరించి వ్రాయుము. [ఏపైన మూడు]

1. **ఏదెను తోట**:-ఆదామును, హవ్వయు పాపములో పడువరకు, దేవుడు వారితో ఏదెను తోటలో సంచరించుచుండెను [ఆది 3:8]. మనుష్యుడు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినగలిగినవాడై, దేవునివలె ఉండు స్థితిని పొందువరకును, అతడు జీవవృక్షమును తిని, దేవునితోగల సహవాస ముతోను, సమీప అన్యోన్య సంబంధముతోను జీవములో ఎదుగవలెనని దేవుడు కోరెను. అతితే, మనుష్యుడు దేవునుయొక్క ఆజ్ఞకు విధేయపడక, నిర్ణయించబడిన సమయమునకు ముందుగా మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తిని, తనను గురించి దేవుడు కలిగియున్న అందమైన పధక మును పాడుచేసెను. అయినప్పటికిని, దేవుడు తన అపరిమితమైన ప్రేమ తోను, కనికరముతోను తన సంకల్పములో మారనివాడుగా మనుష్యునితో నివాసము చేయుటకు ఆయన వెదకి వచ్చుచున్నాడు.

2. <u>**అరణ్యములోనున్న ప్రత్యక్షపు గుడారము**</u>:- ఇశ్రాయేలీయులు ఐగుప్తుయొక్క దాసత్వములోనుండి విడుదల చేయబడిన తరువాత, ఎర్ర సముద్రమును దాటి, అరణ్యమునకు వచ్చిరి. దేవుడు మోషెతో "నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధస్థలము నియమింపవలెను" అని చెప్పెను [నిర్గమ 25:8]. దేవుడు సీనాయి కొండమీద తనకు కనుపరచినమాదిరిచొప్పున, మోషే, ప్రత్యక్షపు గుడారమును దాని ఉపకరణములన్నిటిని, జనులు ఇచ్చిన మన:పూర్ణమైన అర్పణములతో నిర్మించెను. ఈ ప్రత్యక్షపు గుడారము పరలోకమునకు ఛాయగా యుండెను. ప్రత్యక్షపు గుడారములోని అతి పరిశుద్ధ స్థలములో దేవుడు నివాసము చేసెను. ఇశ్రాయేలీయుల పళెము బయలుదేరి వెళ్లునప్పుడెల్ల, వారు ప్రత్యక్షపు గుడారమును విప్పి దానిని తమతో మోసికొని వెళ్లెదరు. ఇశ్రాయేలీయులు

కానానులోనికి ప్రవేశించినప్పుడు ఇది షిలోహులో వేయబడెను. [యెహో 18:1].

3. **సొలొమోనుయొక్క దేవాలయము**:- ఇది, ప్రత్యక్షపు గుడారము కంటే అనేక రెట్లు పెద్దదిగా మోరీయా పర్వతమునందు కట్టబడెను [II దిన 3:1]. ఈ పర్వతము మీదనే ఇస్సాకును అబ్రాహాము బలిగా అర్పించెను. అనేక సంవత్సరములకు తరువాత క్రీ. పూ. 588 -లో ఈ ఆలయము బబులోను రాజుచేత నాశనము చేయబడెను. యూదులు చెరగాకొనిపోబడిరి.
4. **జెరుబ్బాబెలుయొక్క దేవాలయము**:- తరువాత బబులోను సామ్రాజ్యము పారశీక రాజుల వశమాయెను, సొలొమోను మందిరము నాశనము చేయబడి ఇంచుమించు యేబది రెండు సంవత్సరములకు తరువాత కోరేషు రాజు కాలములో అనేక మంది యూదులు ఏకముగా చేరి జెరుబ్బాబెలుయొక్క నాయకత్వము క్రింద యెరుషలేమునకు వచ్చి, రాజుయొక్క ఆజ్ఞ ప్రకారముగా దేవాలయమును మరల కట్టిరి. అనేక ఎదిరింపుల మధ్యలో జెరుబ్బాబెలు యొక్క దేవాలయము క్రీ. పూ. 515 -లో, అనగా యూదులు చెరపట్టబడిన డెబ్బదిమూడు సంవత్సరములకు తరువాత కట్టి సమాప్తి చేయబడెను [ఎజ్రా 6:15].
5. **హేరోదుయొక్క దేవాలయము**:- కాలము గడువగా గడువగా శిధిలమైపోయిన జెరుబ్బాబెలు దేవాలయము హేరోదుచేత మరల కట్టబడెను. అతడు యేసు జన్మించుటకు నలువది సంవత్సరముల క్రితమే ఆ పనిని ప్రారంభించెను. దానిని కట్టి ముగించుటకు మొత్తము నలువదియారు సంవత్సరములు పట్టెను [యోహాను 2:20].

   యేసు ఈ భూమిమీదయున్న దినములలో ఉండిన ఆలయము ఇదే. అయితే, క్రీ. శ. 70 -లో, తీతు కైసరు యొక్క దినములలో, ఇది రోమీయులచేత నేలమట్టమునకు పడద్రోయబడెను [మత్తయి 24:2].

\- - - - -

Srandard - 9 పాఠము - 20

## దేవుని నివాసస్థలము [భాగము II]

I. **కంఠత వాక్యము**:

**ఎఫేసీయులకు** 2:19-22:-కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునైయుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని ఇంటివారునై యున్నారు.

క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు.

ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధ దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది.

ఆయనలో మీరుకూడ ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కనబడుచున్నారు.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**:

1. క్రొత్తనిబంధన నివాసస్థలమైన ఆత్మీయ నివాసస్థలమును ఎవరు కట్టుచున్నారు?

   క్రీస్తును , పరిశుద్ధాత్మయు [సిలబస్].

2. క్రొత్తనిబంధనలో కనిపించు దేవుని నివాసస్థలములు ఏవి?

   [i]. పరిశుద్ధాత్మ యొక్క భాప్తీస్మము పొందిన విశ్వాసి.

   [ii]. సంఘము. [సిలబస్]

3. మనము ఎప్పుడు దేవునియొక్క ఆలయమగుచున్నాము?

   మనము పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందునప్పుడు దేవుని ఆలయమగుచున్నాము [I కొరింథీ 6:19].

4. క్రొత్తనిబంధన సంఘము ఏ పునాదిపై కట్టబడుచున్నది? దానికి మూలరాయి ఎవరు?

పునాది - అపొస్తలులు, ప్రవక్తలు

మూల రాయి - క్రీస్తుయేసు [ఎఫెసీ 2:20,21].

5. సంఘము కొనిపోబడిన తరువాత భూమిమీద అక్షరానుసారమైన దేవాలయములు ఏవి?

[i] శ్రమల కాలములో దేవలయము

[ii] వెయ్యి సంవత్సరముల పాలన కాలములో దేవాలయము [సిలబస్].

6. శ్రమల కాలములో దేవాలయము ఎప్పుడు? ఎవరి ద్వారా కట్టబడును? ఎప్పుడు నాశనము చేయబడును?

మొదటి మూడున్నర సంవత్సరముల శ్రమల కాలములో యూదుల చేత కట్టబడును. ఏడు సంవత్సరముల శ్రమల కాలముయొక్క అంతమందు ఈ ఆలయము నాశనము చేయబడును. [సిలబస్]

7. ఎప్పుడు ఈ భూమియు ఆకాశమును గతించిపోవును? [లేక] నిత్యము ఎప్పుడు ప్రారంభమగును?

వెయ్యి సంవత్సరముల పరిపాలన తరువాత ఈ భూమియు ఆకాశమును గతించిపోవును. తదుపరి నిత్యము ప్రారంభమగును [సిలబస్].

8. నిత్యములో కనిపించు దేవుని నివాసస్థలములు ఏవి?

నూతన యెరుషలేము, సీయోను [సిలబస్].

9. రాబోవు నిత్యములో నూతన యెరుషలేముగాను, సీయోనుగాను ఉండువారు ఎవరు?

క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెయగుచున్న సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు [సిలబస్].

III. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. పరిశుద్ధాత్మయొక్క భాప్తీస్మము పొందిన విశ్వాసి దేవుని ఆలయమై యున్నాడు. వివరించుము.

క్రొత్తనిబంధనలో, దేవుడు హస్తకృతములైన ఆలయములో నివసింపడు [అపొ 7:48]. మన దేహమే దేవుని [పరిశుద్ధాత్మకు] ఆలయమైయున్నాడు [I కొరింధీ 3:16,17; 6:19].

మనము పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందునప్పుడు దేవుని ఆలయమగుచున్నాము. ఆత్మ స్వరూపియైన దేవుడు మనలోనికి వచ్చి నివాసము చేయుచున్నాడు.

2. యూదులు ఎప్పుడు తమ తప్పిదములను గ్రహించి, యేసు యొద్దకు తిరిగెదరు?

శ్రమ కాలములో యూదులు క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు]తో నిబంధన చేసెదరు. మొదటి మూడున్నర సంవత్సరముల అంతమందు క్రీస్తువిరోధి దేవుని ఆలయములో ప్రవేశించి, దానిని అపవిత్రపరచును[I దెస్స 2:4]. అప్పుడే యూదులు తమ తప్పిదములను గ్రహించి, యేసు యొద్దకు తిరుగుదురు.[సిలబస్]

3. వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములోని దేవాలయమును గురించి వ్రాయుము.

వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములో మరియొక దేవాలయము కట్టబడును [యెష 2:2,3; జెక. 14:16-21; యెహె. 37:22-28]. వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములో జీవించువారందరు, సైన్యములకు అధిపతియగు యెహోవాయను రాజునకు మ్రొక్కుటకు ఏటేట ఆ స్థలమునకు వెళ్లెదరు. [జెక 14:16]

4. నిత్యములో దేవుని నివాసస్థలమును గురించి వ్రాయుము.

క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెయగుచున్న సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు రాబోవు నిత్యములో దేవుని నివాసస్థలమైన నూతన యెరుషలేముగాను, సీయోనుగాను ఉందురు [ప్రక. 21:2,3; కీర్తన 132:13,14].

IV. **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. క్రొత్తనిబంధనలో దేవుని నివాసస్థలములను గురించి వివరించుము:

[1]. **పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన విశ్వాసి - దేవుని ఆలయము**:

క్రొత్తనిబంధనలో, దేవుడు హస్తకృతములైన ఆలయములో నివసింపడు [అపొ 7:48]. మన దేహమే దేవునికి [పరిశుద్ధాత్మకు] ఆలయమైయున్నది [I కొరిం 3:16,17; 6:19]. మనము పరిశుద్ధాత్మ అభిషేకము పొందునప్పుడు దేవుని ఆలయమగుచున్నాము. ఆత్మ స్వరూపియైన దేవుడు మనలోనికి వచ్చి నివాసము చేయుచున్నాడు.

[2]. **సంఘము - దేవుని నివాసస్థలము** :- పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందిన విశ్వాసులు చేరియున్న క్రొత్తనిబంధన సంఘములో దేవుడు నివాసము చేయుచున్నాడు [ఎఫెసీ  2:22]. మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తీస్మము పొందితిమి [I కొరింథీ 12:13]. అపొస్తలులు ప్రవక్తలు అనువారు సంఘమునకు పునాదియై యున్నారు. దానికి క్రీస్తుయేసే మూల రాయియై యున్నాడు. "ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది" [ఎఫెసీ 2:20,21]. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన జనులు ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు.

2. సంఘము కొనిపోబడిన తరువాత భూమిమీద అక్షరానుసారమైన దేవాలయమును గురించి వివరించుము.

[1]. **శ్రమల కాలములో దేవాలయము**:- ఇది మొదటి మూడున్నర సంవత్స రముల శ్రమల కాలములో యూదులచేత కట్టబడు దేవాలయము. అప్పుడు యూదులు, క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] తో నిబంధన చేసెదరు. మొదటి మూడు న్నర సంవత్సరముల అంతమందు క్రీస్తువిరోధి దేవుని ఆలయములో ప్రవేశించి, దానిని అపవిత్రపరచును [II దెస్స 2:4]. అప్పుడే యూదులు తమ

తప్పిదములను గ్రహించి, యేసు యొద్దకు తిరిగెదరు. ఏడు సంవత్సరముల శ్రమల కాలముయొక్క  అంతమందు ఈ ఆలయము నాశనము చేయబడును.

[2]. **వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములో దేవాలయము**:-

వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములో మరియొక దేవాలయము కట్టబడును [యెషయా 2:2,3; జెక. 14:16-21; యెహె. 37 :22-28]. వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములో జీవించువారందరు, సైన్యములకు అధిపతియగు యెహోవాయను రాజునకు మ్రొక్కుటకు ఏటేట ఆ స్థలమునకు వెళ్లెదరు [జెక 14:16]. వెయ్యి సంవత్సరముల పరిపాలన తరువాత, ఈ భూమియు ఆకాశమును గతించిపోవును. నిత్యము ప్రారంభమగును.

- - - - -